# మిత్రుల మిషనరీ సమాచారం

Volume 15 | Issue 1 | జనవరి 2025

**యేసు– యోహాను కుమారుడవైన సీమోనూ, వీరికంటె నీవు నన్ను ఎక్కువగా ప్రేమించుచున్నావా?**
**యోహాను 21:15**

## Loving God Even More




**Friends Missionary Prayer Band wishes you a**

**HAPPY NEW YEAR 2025**

# ప్రథమ పంక్తి



## కూడలి వద్ద

క్రైస్తవ బోధక శిక్షణార్థులు ( బెనెడిక్టైన్ మాంక్ లు) ప్రతిరోజూ వీధుల కూడలి వద్ద నిలబడతారు. సన్యాసాశ్రమానికి వచ్చే క్రొత్త శిష్యుని వద్ద నుండి వారి సాధారణ వస్త్రాలు తీసుకుని ఆశ్రమ బీరువాలో పెడతారు. శిక్షణార్థుల పాత దుస్తులను సన్యాశాశ్రమ బీరువాలో తగిలించిన తర్వాత వారికి సర్వసాధారణ ఆశ్రమ అంగీలను ఇస్తారు. ఆ సన్యాసాశ్రమంలో ఎంతో కాలం నుండి ఉంటున్న క్రైస్తవ సన్యాసికి ఏ సమయంలోనైనా ఆ బీరువా వద్దకు వెళ్లి తమ పాత దుస్తులు ధరించుకుని పాత జీవితంలోనికి వెళ్లే అవకాశం ఉందని వారి మనసుకు నిరంతరం తెలిసే ఉంటుంది. ప్రతిరోజూ అతను ఆధ్యాత్మిక పధంలో నిలిచి ఉండాలనే నిర్ణయాన్ని తాజాగా తీసుకోవాల్సి వస్తుంది. అతను క్రీస్తును ప్రేమిస్తూ ఉండాలనే నిర్ణయించుకోవడం లేక తాను గతంలో వదిలి వచ్చిన జీవితం వైపుకు తిరిగి వెళ్లే అవకాశం వైపుకు తిరిగి వెళ్ళడం అనే నిర్ణయాన్ని అతను ప్రతిరోజూ తాజాగా తీసుకోవాల్సి ఉంటుంది.

యోహాను సువార్త 21వ అధ్యాయంలో, తీవ్రమైన సంకట స్థితిని అనుభవించిన తర్వాత పేతురు కొంతమంది శిష్యులతో కలసి చేపల వేటకు తిరిగి వెళ్లడం జరిగింది. ఆ క్రితం రాత్రి పేతురుకు భౌతిక అవసరాలు (ఆహారం, డబ్బు,అలసట) మానసిక కృంగుదల (నిరుత్సాహం, భయం) సాంఘిక ఒంటరితనం (నిరాశ, భవిష్యత్తు గురించిన భయాందోళన) ఆధ్యాత్మిక లేమి (ఉద్దేశ్యాలను కోల్పోవడం) వంటివి ఎదురయ్యాయి. వాటినుండి తప్పించుకోవడం కోసం అతడు తన గత కాలపు వృత్తి యైన చేపల వేటకు తిరిగి వెళ్ళాడు (9,12 వ).

ఆ పరిస్థితిలో ఉన్న అతని జీవితంలో ఒక గొప్ప మలుపు ఎదురయ్యింది. తెల్లవారుజామున యేసు వారి కోసం ఆహారంతో సిద్ధంగా ఎదురుచూస్తూ ఉన్నారు. వారిని ప్రేమతో ఆహ్వానించారు. ఆయన పేతురుని మూడుసార్లు, "వీరందరి కంటే నీవు నన్ను ఎక్కువగా ప్రేమించుచున్నావా? అని ప్రశ్నించారు" (15వ). అందుకు పేతురు స్పందిస్తూ, "అవును ప్రభువా నేను నిన్ను ప్రేమించుచున్నానని నీవు ఎరగదువు" అని బదులిచ్చాడు. అప్పుడు యేసు, "నా గొర్రె పిల్లలను మేపుమని అతనితో చెప్పెను". ఈ లోకంలో, యేసుకంటే, నేను ఎవ్వరినో దేనినో మనం ఎక్కువగా ప్రేమిస్తున్నామని ఎలా చెప్పగలం? మనం ఎవరికోసమైతే, దేనికోసమైతే మన సమయాన్ని, మన తలాంతులను, మన సంపదలను వెచ్చిస్తున్నామో వారిపై మనకు అధిక ప్రేమ ఉందని ఈ మూడు విషయాల వినియోగం ద్వారా బయట పడుతుంది. ఇక్కడ, సమయాన్ని ప్రేమకు సమానార్థంగా వాడవచ్చు. ఎవరినైతే మనం ఎక్కువగా ప్రేమిస్తామో, మనం వారితో ఎక్కువ సమయాన్ని పంచుకోవడానికి, వారి గురించి ఎక్కువగా ఆలోచించడానికి వినియోగిస్తాం. ఒకవేళ మనం ఆయనను ఎక్కువగా ప్రేమిస్తూ మన సమయాన్ని,మన తలాంతులను ఆయన కొరకు వినియోగిస్తాం , తద్వారా ఆయన్ను మెప్పించగలుగుతాం ఆయన్ను సేవించినవారం అవుతాం. ఎలాగైతే మనం మన ధనాన్ని ప్రేమను మనం ప్రేమించే వారి కోసం వినియోగిస్తూ ఉంటామో, అలాగే దేవుని పరిచర్య కొరకై మన సంపదను కూడా సంతోషంగా వెచ్చించగలగాలి.

యేసు కొరకు ఈ ప్రేమ పొంగిపొర్లినప్పుడు, అది ఆయన మందయైన మిషను పరిచర్యా గొర్రెలను మేపడానికి ఉపయోగపడుతుంది. యేసు తన పరిచర్యని పేతురుకు అప్పగించాడు. అంతకుముందు మత్తయి 4:19 లో, మనుష్యులను పట్టు జాలరులుగా నేను మిమ్మల్ని చేస్తాను, అని యేసు అన్నారు కూడా. ప్రస్తుత సందర్భంలో పేతురు తన పాత జీవితమైన చేపలు పట్టడం పైనా, తమ వలలపైనా, సముద్రం పైనా దృష్టిని నిలిపి ఉన్నాడు. అయితే, యేసు ఇచ్చిన గొప్ప ఆజ్ఞ యొక్క నెరవేర్పుకై ఈ మార్గం పేతురుకు ఉపయోగపడదు. ఏ వ్యక్తీ ఇద్దరు యజమానులకు సేవ చేయలేడు అన్న విషయాన్ని యేసు తన శిష్యులకు అప్పటికే బోధించి ఉన్నారు ( లూకా 16:13 ) యేసు, పేతురుని పునరాజ్ఞాపించక ముందు, అతడు తన పాత జీవితంలోకి మరలా తిరిగి వెళ్ళక ఉండగల పేతురు నిశ్చయతను చూడాలనుకున్నాడు. అంతేకాదు, యేసు పేతురు అవసరాలన్నిటినీ తీర్చారు. మూడు-సార్లు ప్రశ్నించి అతనికి తనపై ఉన్న ప్రేమను ధ్రువీకరించుకున్నారు. ఆ తరువాత అతనిలో అతని జీవిత నిజ ఉద్దేశ్య లక్ష్యాలను పునః స్థాపించారు. ఇక ఇప్పుడు పేతురు సంపూర్ణంగా తనని తాను తిరిగి సమర్పించుకున్నాడు, సంపూర్ణ విశ్వాసంతో తన పరిచర్యను హత్తుకున్నాడు, దాన్ని ముందుకు కొనసాగింప జేశాడు. 1 పేతురు 5:1-3. ప్రియ సహోదరీ, సహోదరులారా! మీ నిర్ణయం ఏమిటి? ఈ ప్రపంచంలో ఉన్న వాటి అన్నిటికంటే మిన్నగా యేసుని ఎంచుకోవడానికి మీరు సిద్ధంగా ఉన్నారా?

- **మెర్సీ సెల్విన్,** సమాచార విభాగం

నీ దేవుడైన ప్రభువును నీ పూర్ణహృదయముతోను, నీ పూర్ణమనస్సుతోను, నీ పూర్ణ శక్తితోను, నీ పూర్ణవివేకముతోను ప్రేమింపవలె ననియు, నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెను".. లూకా 10:27

ఒక వ్యక్తి లేక ఒక అంశం కన్నా మిన్నగా క్రీస్తును ప్రేమించడమే శిష్యరికపు ప్రాథమిక పునాది. ఒకవేళ నీవు క్రైస్తవునిగా పరిపూర్ణ జీవితం జీవించాలి అంటే నీవు ఎవరికన్ననూ, దేనికన్ననూ ఎక్కువగా యేసును ప్రేమించగలగాలి.

- గ్రెగ్ ల్యారీ

ఈ లోకమునైనను లోకములో ఉన్నవాటినైనను ప్రేమింపకుడి. ఎవడైనను లోకమును ప్రేమించినయెడల తండ్రి ప్రేమ వానిలో నుండదు. 1 యోహాను 2:15

దేనికైనా ఎవరికైనా నీవు దేవుని కంటే ఎక్కువ విలువనిస్తూ లేదా ఎక్కువ భయపడుతూ లేక ఎక్కువగా సేవిస్తూ ఉంటే, అదే నీ విగ్రహం.

-ఆడ్రియన్ రోజర్స్

## FRIENDS FOCUS

### Our Vision:

స్నేహితుల సార్వత్రిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.

### Our Mission:

దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది. ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

For remarks, recommendations and requests
feedbackfmpb@fmpb.org

FRIENDS FOCUS

*A monthly blossom of FMPB*

*Publisher & Editor*
**S. John Berlin**

| SUBSCRIPTION | INDIA | FOREIGN |
|---|---|---|
| Annual | Rs.100 | Rs.600 |
| Life | Rs.1500 | Rs.5,000 |

H.Q: 29, High School Road, Ambattur,
Chennai - 600 053
Tel: +91-44-2657 0404 Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in

**Layout and Preparation:**
Communication Dept., fmpb




# ప్రధాన కార్యదర్శి కలం నుండి...

సువార్త చేరని వారికి సువార్త అందించే మిషనులో నాతో భాగస్వామ్యులైన మీ అందరికీ యేసుక్రీస్తు నామమున శుభాలు తెలియజేస్తున్నాను.

ఎఫ్ఎంపిబి ప్రధాన కార్యదర్శిగా ఎఫ్ఎంపిబి పరిచర్యా కుటుంబం అంతటి పక్షంగా, 2025 వ సంవత్సరం మీకు మీ కుటుంబాలకు క్రీస్తు కేంద్రితంగానూ, ఆయన మెండైన ఆశీర్వాదాలతో నిండి ఉండాలని ప్రార్థిస్తూ మీ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. సర్వశక్తివంతుడైన దేవుడు మన సంస్థ, మన మిషనరీలు మన సంస్థ సభ్యులు శ్రేయోభిలాషులకు అనుగ్రహించిన ఆత్మీయ, భౌతిక ఆశీర్వాదాల ను బట్టి ఆయనకే మహిమ ఘనత ప్రభావాలు చెల్లిస్తున్నాను. 2024వ సంవత్సరం వైపుకు ఒకసారి తిరిగి చూసుకున్నట్లయితే, మనం నేడు జీవించి ఉండటానికై దేవుడు చూపిన మహా కృప మనకు తప్పక కనబడుతుంది. దేవుడు 2024వ సంవత్సరంలో మన ప్రతీ అవసరాన్నీ తీరుస్తూ, మనల్ని భద్రపరుస్తూ కనిపెట్టుకుని ఉన్నారు. అందుకై దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తూ, ఆయనకు వందనస్తులమై ఉంటూ, అదే ధైర్యంతో భవిష్యత్తు వైపుకు పయనం చేద్దాం.

దేవుడు 2025 వ సంవత్సరానికి గాను, యోహాను 21:15లో యేసు పేతురుతో పలికిన- "యోహాను కుమారుడవైన సీమోనూ, వీరి కంటే నీవు నన్ను ఎక్కువగా ప్రేమించుచున్నావా?" అన్న వాక్యం లో నుండి "వీరికంటే ఎక్కువగా" అన్న పదబంధాన్ని ఈ సంవత్సర ప్రధానాంశంగా తీసుకోవడం జరిగింది. "వీరికంటే, వీటికంటే నీవు యేసును ఎక్కువగా ప్రేమిస్తున్నావా? అనే ఈ 2025వ సంవత్సర ఎఫ్ఎంపిబి ప్రధానాంశం, క్రీస్తుకు మన పట్ల ఉన్న ఆకాంక్షల దిశగా మనల్ని తీసుకువెళ్లగలదని ఆశిస్తున్నాం. "అన్నిటికంటే, అందరికంటే మిన్నగా యేసుని ప్రేమించినప్పుడు" మాత్రమే మనం మన భారతదేశంలో సువార్త అందని ప్రతీ ఒక్కరికీ సువార్త అందించగలం. క్రీస్తును ప్రేమించే వారు, తన తోటి భారతీయులకు సువార్త అందించకుండా, సువార్త అందించే పరిచర్యలో భాగస్వాములు కాకుండా ఉండలేరు. అలాంటి మనస్సును కలిగి ఉంటూ, క్రీస్తు కృపా సింహాసనం వైపుకు మన హృదయాలను ఎత్తి, మన తోటి దేశవాసులు రక్షణార్థం ప్రార్థిద్దామా!

**విశ్రాంత మిషనరీ మహిమా ప్రవేశం:** మన బహుకాల విశ్రాంత మిషనరీ శ్రీమతి వెళ్ళియమ్మాళ్ పకియాముత్తు గారు ప్రభువు మహిమలో ప్రవేశించారు. ఆమె ఎఫ్ఎంపిబి మాజీ మిషనరీ మాత్రమే కాక మన హెచ్ఆర్డి కార్యదర్శి రెవ వి.పి జెబరాజ్ శామ్యూల్ గారికి మరియు తిరుచ్చి మొబలైజేషన్ మిషనరీ శ్రీమతి సెల్వి మణి మారన్ గార్ల కు తల్లి గారు కూడా. శ్రీమతి వెళ్ళియమ్మాళ్ గారు 2024 డిసెంబర్ 5వ తారీఖున, 84 సంవత్సరాల నిండు వృద్ధాప్యంలో ప్రభువు మహిమలోనికి ప్రవేశించారు. ఆమె విడిచి వెళ్లిన ఆమె భర్త గారైన శ్రీ.వి.పి పకియా ముత్తు గారికి ఆమె ఇతర కుటుంబ సభ్యులకు మా హృదయపూర్వక హార్దిక సంతాపాన్ని ప్రకటిస్తూ, వారందరి ఆదరణ కొరకై దేవుని ప్రార్థిస్తున్నాం.

**పరిచర్యా కార్యనిర్వాహక సభ:** నవంబర్ 20-22 తారీఖున లో చెన్నైలో పరిచర్యా సమావేశం నిర్వహించబడింది. దీనికి అన్ని ప్రాదేశికల కార్యదర్శులు, ఆ పై స్థాయి ఎఫ్ఎంపిబి సిబ్బంది హాజరవ్వడం జరిగింది. ఈ సదస్సు నందు ఎఫ్ఎంపిబి దర్శన ఆధారిత పరిచర్య, మున్ముందు జరగబోయే కార్యక్రమాలు, ఇప్పటివరకు జరిగిన పరిచర్యలోని దర్శన వాస్తవికత వంటి విషయాలను, సమీకరించిన వాస్తవ సమాచారాన్ని బట్టి పేపర్ ప్రజెంటేషన్ చేయడం జరిగింది. ఫోరం వారు, తమకు అందిన అనేక సిఫారసులను, ఆయా విభాగాలకు చెందిన సిబ్బంది సూచనలు అభిప్రాయాలను, వాటిని అమలుపరిచగలిగే క్రియా ప్రణాళికలను వాటిని అమలులోకి తీసుకురాగలిగే విధి విధానాల నూ చర్చించడం జరిగింది.

**ప్రాదేశిక కార్యదర్శుల సమావేశం:** 2024 నవంబర్ 23, 24 తారీఖులలో ప్రాదేశిక కార్యదర్శుల సమావేశం చెన్నైలో నిర్వహించబడింది. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిచర్యని ప్రాంతాల వారీగా విశ్లేషించి, వివిధ అంశాలను సరిదిద్దుతూ, అవసరమైన ప్రణాళికా చర్యలను తీసుకోవడం జరిగింది.

**యుసిపిఐ సలహా సంప్రదింపుల ఫోరం:** నవంబరు 27, 28 తారీకులలో యునైటెడ్ క్రిస్టియన్ ప్రేయర్ ఫర్ ఇండియా (యుసిపిఐ) వారి సలహా సంప్రదింపుల ఫోరం వారిని కలిసి, సువార్తీకరణ ప్రయాసలో వారితో సంబంధబాంధవ్యాలను

బలపరుచుకోగల విధి విధానాల గురించి చర్చించడం జరిగింది.

**వడి లో క్యారల్స్:** 28వ తారీఖున పడి ప్రాంతంలో జరిగిన ఎఫ్ఎంపిబి క్యారల్స్ గృహ సందర్శనలో నేనూ పాల్గొన్నాను. మన మిషనరీల కోసం క్రిస్మస్ బహుమతుల ను సేకరించేందుకు, ఆ ప్రాంత నాయకులు ఇతర సభ్యులు క్యారల్స్‌తో ప్రతీ ఇంటినీ సందర్శించి మన మిషనరీల కోసం క్రిస్మస్ బహుమతులు సేకరించిన విధానం, అందుకు వారు ఓర్చిన శ్రమ ఎంతో అభినందనీయం. ఈ క్యారల్స్ బృందంలో చిన్నపిల్లల నుండి బహువృద్ధులు వరకూ ఎంతో మంది పాల్గొన్నారు. దైవమహిమార్థమైన మన దర్శనాన్ని చిన్నవారి మనసుల్లోకి చేర్చేందుకు ప్రయత్నించిన వారి వారి తల్లిదండ్రుల ను బట్టి దేవుని ఎంతగానో స్తుతిస్తున్నాను. ప్రతీ సంవత్సరం, ప్రార్థనా బృంద నాయకులు, ఇతర సభ్యులూ వర్షాకాలంలో సైతం అత్యాసక్తితో గృహ సందర్శనాలు చేస్తూ ఉంటారు, వారి ని బట్టి కూడా దేవుని స్తుతిస్తున్నాను.

**విభాగ కార్యదర్శుల ప్రార్థనా సదస్సు:** డిసెంబర్ 1-4వ తారీఖు వరకు పెరియామలైలో ఆయా విభాగ కార్యదర్శుల ప్రార్థనా సదస్సు నిర్వహించబడింది. అక్కడి 2 రోజుల ప్రార్థనా కూడిక, 2 రోజుల ప్రణాళిక కూడికలో మాకు దేవుడు ఎంతో ఆశీర్వాదకర సమయాన్ని, తన ఉనికిని అనుగ్రహించారు.

**తమిళనాడు చర్చ్ కౌన్సిల్ వారితో భేటీ:** తమిళనాడు చర్చ్ కౌన్సిల్ (సమితి) కి సంబంధించిన కొంతమంది నాయకులు నన్ను పెరియామలైలో కలవడం జరిగింది. ఆ సమితి వారి కూడిక మూడు రోజులు నిర్వహించబడిందని తెలుసుకుని నేను ఎంతో ఆశ్చర్య ఆనందాలకు లోనయ్యాను. చిన్న బృందానికి చెందిన ఈ యవ్వన విశ్వాసులు, ఆయా సంఘాల నుండే సహకారం తీసుకుని ఈ యవ్వనస్థుల ప్రార్థనా కూడికలను నిర్వహించారు.

**జార్ఖండ్ సందర్శన:** 8-15 తారీకుల మధ్య నేను మాల్టో, ఓరవాన్, దాస్ సంతాళ్ సమూహాల మధ్య పరిచర్య చేస్తున్న మిషనరీ కుటుంబాలను సందర్శించాను. అక్కడ, ఒకరితో ఒకరం అద్భుతమైన సమయాన్ని, సహవాసాన్ని, ఆత్మీయ అంశాలను పంచుకోవడం జరిగింది.

**ప్రతిష్ఠాపనా కూడిక:** నార్తర్న్ ఇవాంజెలికల్ చర్చి వారి సహకారంతో ఎఫ్ఎంపిబి పరిచర్యకు చెందిన మిషనరీలకు జరుగుతున్న సహాయ సహకారాలు బట్టి దేవుని ఎంతగానో స్తుతిస్తున్నాను. డిసెంబర్ 11వ తారీఖున ఎన్ఈఎల్సి మోడరేటర్ గారు, ఎన్ఈఎల్సి దుమ్కా డయోసిస్ బిషప్ గారి ద్వారా 44 మంది మన మిషనరీలు, సువార్తికులుగా దైవ మహిమార్థం ప్రతిష్టించబడటం జరిగింది. ఈ ప్రతిష్టాపనా కార్యక్రమం మన మిషనరీలు సువార్తికులు మరిన్ని కొత్త సంఘాలకు, ప్రజా సమూహాలకు ఎఫ్ఎంపిబి పరిచర్యను పరిచయం చేస్తూ, వారితో సన్నిహిత సంబంధ బంధవ్యాల్ని పెంపొందించుకోవడానికి ఎంతో సహాయ పడగలదు.

**జనవరి నెలలో నిర్వహించబోయే వివిధ కార్యక్రమాల కోసం దయతో ప్రార్థించగలరు:** జనవరి 2-4 తారీఖుల మధ్య కన్యాకుమారిలోని ఈరేనిపురం చర్చి ప్రార్థనా కూడికలలోలో నేను దైవ వర్తమానాన్ని అందించబోతున్నాను. ఆ తర్వాత అక్కడ జరిగే ఆదివారం ఆరాధనలో కూడా వర్తమానాన్ని ఇవ్వవలసి ఉంది.

జనవరి 5-6 తారీకులలో ట్యుటికోరిన్ జిల్లాలో నిర్వహించనున్న వివిధ కూడికలలో వర్తమానాలు ఇవ్వవలసి ఉంది.

జనవరి 9-14 తారీకుల మధ్య ఆంధ్రప్రదేశ్ లోని చిత్తూరు, అనంతపూర్ మిషను క్షేత్రాల సందర్శనకు వెళ్లబోతున్నాను.

జనవరి 18-19 తారీకులలో కార్యనిర్వాహక కమిటీ వారి భేటీ ఉండబోతోంది.

జనవరి 21-23 తారీకులలో నాగపూర్ లో నిర్వహించబోతున్న నూతన క్షేత్రస్థాయి కార్యదర్శుల దిశా నిర్దేశ కార్యక్రమానికి వెళ్ళబోతున్నాను.

దేవుని చిత్తమైతే జనవరి 25-26 తారీకుల్లో, వెళ్ళామ్-చంగల్పట్టు లలో నిర్వహించబోయే కూడికలలో సందేశాల్ని ఇవ్వవలసి ఉంది

జనవరి 31 వ తారీకున కేంద్ర జోను వారు, మిషనరీలు కొరకు నిర్వహించబోతున్న మిశ్రమ సంస్కృతుల పరిచర్యా సంబంధిత శిక్షణా శిబిరం ఉండబోతోంది.

2024 సంవత్సరం అంతటిలో మీరు ఎంతో త్యాగభరితంగా చేసిన ప్రార్థనలు ఇతోధిక సహాయ సహకారాలు, మీ భాగస్వామ్యంతో చేసిన వివిధ కార్యక్రమాలను బట్టి ఎఫ్ఎంపిబి మీకు ఎంతో ధన్యవాదాలు తెలియజేస్తోంది. 2025 వ సంవత్సరం అంతటా మీతో దేవుని సన్నిధి, భద్రత నిలిచి ఉండాలని మా ప్రార్థనల్లో నిరంతరం జ్ఞాపకం చేసుకుంటూ ఉన్నాం. మనం అనేక అంశాల కంటే మిన్నగా యేసుని ప్రేమించాలనే దృఢమైన ప్రతిజ్ఞను తీసుకుని జీవిద్దాం. దేవుడు మీతో సదా కాలం ఉండును గాక!

నూతన సంవత్సరంలో అడుగుపెడుతున్న మనం, పరిస్థితులు వాటి ప్రభావాలపై ఆధారపడక, ఎన్నడూ విఫలమవ్వని దేవుని వాగ్దానాలపై మన నిరీక్షణా లంగరుని ఉంచుదాం.

ప్రభువు పరిచర్యలో మీ సహ సేవకుడు



**రెవ జాన్ బెర్లిన్.యస్**

# మనస్సున మనస్సై

## ప్రెసిడెంట్ గారి లేఖ



ప్రియ సహోదరీ సహోదరులారా,

దేవుడు తన జ్ఞానంతో ఎఫ్ఎంపిబి ప్రెసిడెంట్ పాత్రలో నన్ను నిలబెట్టుకున్నారు. ఆయన తన పరిచర్యలో నన్ను విశ్వాసపాత్రునిగా తలంచడాన్ని బట్టి దేవునికి వందనాలు తెలియజేస్తున్నాను. దేవుని యెదుట దేవుని పిల్లల యెదుట, ఎఫ్ఎంపిబి సభ్యులు కార్యనిర్వాహక సంఘ సభ్యులు అందరూ పరిశుద్ధంగా నిజాయితీగా విశ్వసనీయంగా విధేయులుగా ఉండగలుగుటకు మీరందరూ దయతో ప్రార్థించాలని కోరుకుంటున్నాను.

ఎఫ్ఎంపిబి దేవుని చేత ప్రేరేపించబడి, దర్శనం ఇవ్వబడి, భారతదేశం అంతటిపై ఎంతో ప్రభావం చూపగలిగే పరిచర్య ఉద్యమ సంస్థ. ఈ ఉద్యమంలో భాగస్వాములైన మనమందరమూ సంపూర్ణ దీక్ష, ఆసక్తులతో పాల్గొంటూ ఈ దేశానికి ఆశీర్వాదకరంగా ఉండాలని దేవుడు కోరుకుంటున్నారు. కీర్తనలు 33:12 లో, "యెహోవా తమకు దేవుడుగా గల జనులు ధన్యులు" అని బైబిల్ ధృఢంగా చెప్తోంది. దేవుడు మన భారతదేశాన్ని ఆశీర్వదించి, వర్ధిల్లజేయాలి అనే కోరిక మనకు ఉంటే, అందుకు భారతదేశాన్ని ప్రభువు చెంతకు, దైవిక విలువల చెంతకు, దైవిక బోధనలు చెంతకు, దేవుని ఆశీర్వాదాలు చెంతకు తీసుకురావడమే అత్యుత్తమమైన పరిష్కార మార్గం. అందుకై, మన దేశం పట్ల ప్రేమ కలిగి, త్యాగాలు చేస్తూ దైవ పరిచర్యలో భాగస్వాములై మన దేశం కొరకు దేవుని వద్ద నిరంతరం ఎడతెగక ప్రార్థించాలని మీ అందరినీ కోరుకుంటున్నాను.

కొన్ని నెలల క్రితం నేను దక్షిణ కొరియాలో నిర్వహించబడిన లవ్సాన్నే కాంగ్రెస్ సదస్సులో పాల్గొనటానికి వెళ్లాను. ఆ కార్యక్రమానికి ప్రపంచ నలుమూలల నుండి 5000 మంది పాల్గొనడం జరిగింది. ఆ కార్యక్రమంలో, దక్షిణ కొరియా వారు ఒక ఆసక్తికరమైన చారిత్రక సత్యాన్ని మాతో పంచుకున్నారు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత కొరియా దేశం, ఉత్తర కొరియా దక్షిణ కొరియాలుగా విభజించబడింది. అప్పుడు కొరియాలోని అత్యుత్తమ భూభాగం, మంచి పరిశ్రమలు అన్నీ ఉత్తరకొరియా భూభాగంలోకి వెళ్లిపోయాయి. అయినా, నేడు ఉత్తరకొరియా ఏమంత అభివృద్ధి చెందిన దేశంగా కనిపించదు. అయితే దక్షిణ కొరియా కొన్ని దశాబ్దాల నుండే అన్ని విభాగాల్లోనూ అత్యధిక ఆదాయాన్ని గడిస్తూ వృద్ధి చెందిన దేశంగా నిలబడుతూ ఉంది. అందుకు కారణం వారు పాటిస్తున్న క్రైస్తవ విలువలే కారణం, అందుకు దేవునికి స్తోత్రాలు. 1901 జనాభా లెక్కల ప్రకారం కొరియా దేశంలో క్రైస్తవుల సంఖ్య కేవలం 1% మాత్రమే ఉంది. నేడు వారి సంఖ్య 29% నికి పైగానే ఉంది. ఎప్పుడైనా ఏ దేశమైనా దైవిక విలువలకు ప్రాధాన్యతనిస్తుందో, ఆ దేశం ఆశీర్వదించబడి వృద్ధి చెందుతుంది.

కొత్త సంవత్సరంలో ప్రవేశించబోతున్న ఈ తరుణంలో వ్యక్తిగతంగాను, మిషను పరంగాను మన వృద్ధికి అవసరమైన మూడు ముఖ్య సూత్రాలను నేను మీతో పంచుకోవాలనుకుంటున్నాను.

**1. దర్శనం లేకపోతే వృద్ధి ఉండదు:** ఎక్కడైతే దర్శనం ఉండదో, అక్కడ వృద్ధికి ఆస్కారం ఉండదు. దర్శనం లేని సంస్థలు ఏకరూపృత, అతి సామాన్య స్థితి చట్రాలలో చిక్కుకుని పోయి ఉంటాయి. దేవుడు, ఎఫ్ఎంపిబి మిషనరీలు నాయకులు ప్రార్థనా బృంద వీరులూ పరలోక దర్శనం కలిగిన వ్యక్తులుగా ఉంటూ, అన్ని విభాగాలలో అత్యున్నత స్థాయి వైపుకు పరుగెత్తే వారిగా ఉండాలని కోరుకుంటున్నారు.

బబులోను రాజైన నెబుకద్నెజరు- దానియేలు షద్రకు మేషకు అబెద్నెగోలతో మాట్లాడినప్పుడు వారు ఇతరుల కంటే పది రెట్లు ఉన్నతులుగా కనిపించారు (దానియేలు

1:19- 20). వారి తెలివితేటలు, జ్ఞానము, యదార్థత రాజు ముందు అత్యున్నతులుగా నిలబడడానికి దోహద కారకమయ్యాయి. అయితే ఈ తెలివితేటలు జ్ఞానం అన్నీ ఇచ్చినవాడు దేవుడే. 10 రెట్లు మిన్నగా ఉండటానికే దేవుని పిల్లలు పిలువబడ్డారు.

ఎఫ్ఎంపిబి దర్శనం మరియు కల ఏమిటి? రానున్న 5 సంవత్సరాలలో 10, 20 సంవత్సరాల్లో మనం ఏం సాధించబోతున్నాం? వివిధ ప్రజా సమూహాల మధ్య, మిషను ఫీల్డ్‌లలో పనిచేస్తున్న మనకు దేవుడు విశాలమైన దర్శనాన్ని అనుగ్రహించును గాక!" కోతెంతో విస్తారము పనివారు కొదువగా ఉన్నారు" వాక్యానికి అనుగుణ వివేచనతో మన కన్నులు తెరవబడును గాక!

రానున్న 5 సంవత్సరాలలో 1000 మంది మిషనరీల ను లేపాలి, అనే దర్శనాన్ని దేవుడు మన నాయకులకు అనుగ్రహించారు. సంపూర్ణ కాల పరిచర్య చేసే మిషనరీలు, మిషనరీ డాక్టర్లు, మిషనరీ టీచర్లు, మిషనరీ ఇంజనీర్లు, మిషనరీ వ్యాపారవేత్తలు, మిషనరీ సివిల్ అధికారులు దేశవ్యాప్తంగా దేవుని పరిచర్యకై లేచునట్లు మీరందరూ కూడా ప్రభువుని వేడుకొనండి. వేలాది మంది నాయకులు ప్రభువు నుండి శక్తిని పొందాలి, వందలాది ప్రజా సమూహాలు సువార్తతో స్పృశింపబడాలి. లక్షలాదిమంది ప్రజల జీవితాలు మార్పు చెందాయి. మూల ఆదివాసీ ప్రాంతాల్లో నివసించే ప్రజల జీవితాలు, వెలుగును చూసి తమ తమ జీవితాలను వెలిగించుకోగలిగే బాధ్యతను దేవుడు మనకు అనుగ్రహించారు. దీన్ని సాధించడం కోసం ఎఫ్ఎంపిబి ఇతర మిషను సంస్థల, ఆయా ప్రాంతాల స్థానిక సంఘాల సహకార భాగస్వామ్యం తీసుకోబోతోంది. మిషను ఫీల్డ్‌లు, మొబిలైజేషన్ ప్రాంతాలు, కేంద్ర కార్యాల యాలలో గొప్ప వృద్ధి సాధించుటకు మనం విశాల దర్శనం కలిగి ఉండాలి. వేలాదిమంది యువతీ యువకులు, స్త్రీ పురుషులతో భాగస్వామ్యమవ్వటానికి విశాల దర్శనం అవసరం. అలాగే ప్రతీ గ్రామం-పట్టణం, కుటుంబం-సంఘాలలో వేలాదిమంది ప్రార్థనా భాగస్వామ్యులను లేపటం కోసం విశాల దర్శనం కలిగి ఉండాలి. "విడువక ప్రార్థించే నీతిమంతుని ప్రార్థనలో గొప్ప శక్తి ఉంటుంది, అది అద్భుతమైన ఫలాలను అందిస్తుంది".

**2. వ్యక్తిగత విజయం లేకపోతే- బహిరంగ విజయం ఉండదు:** ఎక్కడైతే వ్యక్తిగత విజయాలు ఉండవో, అక్కడ బహిరంగ విజయానికి అవకాశం ఉండదు. మన దేశం పైన ఎఫ్ఎంపిబి యొక్క ప్రభావం గొప్పగా ఉండాలంటే మనలోని ప్రతీ ఒక్కరూ చిత్తశుద్ధి, అణకువలతో పని చేయాలి. మన వ్యక్తిగత జీవితాలు పరి శుద్ధ పరుచూకుంటూ, సమాజంలో మాదిరికరమైన స్త్రీ పురుషులుగా జీవించగలుగుటకు అవసరమైన సహాయం కొరకు ప్రభువును ప్రార్థిద్దాం.

మన వ్యక్తిగత ప్రార్థనల్లో విజయాలు సాధించడం, లేఖనాల ద్వారా దేవుని గురించి మరిన్ని విషయాలు తెల యసుకోవడం, వాగ్దానాలను నెరవేర్చడం, మన శత్రువుల ను సైతం ప్రేమించడం వంటి అడుగుల ద్వారా మాత్రమే మనం కోరుకుంటున్న బహిరంగ విజయాలను మనం సాధించగలం.

ప్రతి నాయకుడూ, ప్రతీ ప్రార్థనా బృంద సభ్యుడూ, ప్రతి కమిటీ సభ్యుడూ, ప్రతి మిషనరీ తమ తమ వ్యక్తిగత జీవితాల్లో ఈ విజయాలు అవసరం. వ్యక్తిగత జీవితంలో విజయం సాధించడం అంటే మన సామర్థ్యాలు, మన స్వభావ గుణలక్షణాల్లో వృద్ధి సాధించడమే.

కీర్తన15 ప్రకారం, ఎల్లప్పుడూ మంచి చేస్తూ దయ కలిగి గౌరవప్రదమైన జీవితం జీవించే ఉన్నత స్థాయి గల గుణలక్షణాలు గల వ్యక్తులుగా ఉండటానికి, దేవుడు మనల్ని పిలుచుకున్నారు. మనం ఎదుటి వ్యక్తులను సంతోషకరంగా ఎదుర్కోలేనప్పుడు, వారి పట్ల పగని రేపుకున్నప్పుడు మన జీవితాలలో వ్యక్తిగత విజయాలు ఉండవు. మనం మన పిల్లలు జీవిత భాగస్వాములు బంధువులు లేక ఇతరుల పట్ల దయ లేని, అసహ్యకర పదాలు వినియోగించినప్పుడు, మన జీవితాలలో వ్యక్తిగత విజయాలు ఉండవు. నిందారహిత జీవితాల్ని మనం జీవించలేనప్పుడు, వ్యక్తిగత విజయాలు ఉండవు.

వ్యక్తిగతంగా జయంజీవితాన్ని కలిగి ఉండనప్పుడు ఎఫ్ఎంపిబి ఉద్యమంలోనూ విజయాల్ని ఆశించలేం. నేను ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నప్పుడు, ఏదైనా ముఖ్యమైన పనియో లేక యోజనో చేయవలసి వచ్చినప్పుడు అనేకసార్లు నా వ్యక్తిగత జీవితంలో మోకరించి, ఉపవాసం ఉండి మరీ ప్రార్థన చేశాను. ఈవిధంగా చేయడం ద్వారా నా బహిరంగ జీవితంలో విజయాలు సాధ్యమయ్యాయి.

**3. త్యాగాలు లేనప్పుడు – ఘనతలూ ఉండవు:** ఎప్పుడైతే మనం త్యాగాలు చేయమో, అప్పుడు మన

పరిచర్యలో గొప్ప కార్యాలు లేక వృద్ధినీ ఆశించలేం. గాంధీ గారి వంటి వేలాది మంది స్వాతంత్ర సమరయోధుల గణనీయ త్యాగాల ఫలితంగానే భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందింది. తమ వ్యక్తిగత జీవితాలను, తమ సొంత ఇళ్లను, బంధువులను, స్వగ్రామాలను విడచి మారుమూల ప్రదేశాల్లో జరుగుతున్న పరిచర్యలో పాల్గొంటున్న మిషనరీల త్యాగభరిత జీవితాల గురించి నాకు తెలుసు. సువార్త పరిచర్య కోసం వారు తమ జీవితమంతటిని వెచ్చిస్తున్నారు. వారి నిబద్ధతను, త్యాగనీయ త్యాగభరిత జీవితాలను బట్టి మేము వారికి ఎల్లప్పుడూ కృతజ్ఞులమై ఉంటాము.

మనలో అనేక మంది చిన్నవారు పెద్దవారు ఎంతో త్యాగభరితంగా ప్రార్థన, ఇతోధిక సహాయ సహకారాలను అందిస్తున్నారు. తద్వారా మనం వేలాదిమంది జీవితాలను ఆశీర్వాదకరంగా స్పృశించగలుగుతున్నాం. ఇవ్వడం, గొప్ప ఆశీర్వాదకర దైవిక గుణం. ఇవ్వడం 'ఆహా' ఎంత సంతోష ఆనందాల్ని తీసుకువస్తుంది. మిషను కొరకు మరిన్ని కుటుంబాలు, మరిన్ని సంఘాలు త్యాగభరితంగా ఇవ్వాలని ప్రేరేపిస్తున్నాం. ఇవ్వడం లేకపోతే, ఘనత కూడా ఉండదు. భారతదేశ ప్రభుత్వం, 75 ఆదివాసీ గిరిజన తెగల ను అతిదుర్బల తెగలుగా (వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్స్) గుర్తించింది. వీరందరూ అత్యంత వెనుకబడిన షెడ్యూల్ తెగలకు చెందినవారు. వీరు నేటికీ ఏమాత్రం నాగరికత తెలియని హీనమైన స్థితిలో ఉంటూ, వ్యవసాయ సాంకేతికతకు సైతం అతిదూరంగా జీవిస్తూ, తీవ్ర నిరక్షరాస్యత ఆర్థిక వెనుకబాటుతనంలో కూరుకుపోయి ఉన్నారు లేక ఏమాత్రం మారని పాత నాగరికతా నిశ్చల స్థితిలోనే మనుగడ సాగిస్తున్నారు.

వీరందరూ కీకారణ్యాల మధ్యలో విద్యుత్ శక్తి, పాఠశాలలు, టెలిఫోన్లు, రోడ్లు లేని అనాగరిక పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారు. ఇటువంటి దుర్భర పరిస్థితుల్లో సహాయం కోసం ఎదురుచూస్తున్న వారి జీవితాలను మార్చడానికి సంఘాలు, మిషన్లు ముందుకు రావాల్సిన అవసరం ఎంతో ఉంది. మిషన్ల ద్వారా శాంతి సమాధానాలు, వృద్ధి చేకూరతాయి. మిషన్ల ద్వారా నిరీక్షణ, సంతోషాలు అందుతాయి. ఇదే ఎఫ్ఎంపిబి పిలుపు; ఇదే దేవుని ప్రజలకు పిలుపు.

## మిమ్మల్ని బట్టి దేవునికి వందనాలు!

ఎఫ్ఎంబి కార్యాలయ సిబ్బంది- సభ్యులు, కార్యనిర్వాహక కమిటీల సభ్యులూ ఉన్నత స్థాయి గుణలక్షణాలు, యోగ్యతలతో ఉన్నత స్థాయి దర్శనం, అత్యున్నత స్థాయి ప్రేమా దయలతో మన ఉద్యమాన్ని నిలిపి ముందుకు తీసుకెళ్తున్నారు. ఇదే స్ఫూర్తితో మన మిషనరీలు ప్రమోషన్ కార్యదర్శులు, క్రింది స్థాయి నాయకులు, ప్రార్థనా భాగస్వాములు సైతం ధైర్యంతో పరిశుద్ధత, నీతిమత్వాల ను కలిగి ఉండాలని ఆశిస్తున్నాం. ఎందుకంటే, ఇటువంటి వారికే ఎల్లప్పుడూ దేవుని విజయం దొరుకుతుంది.

మన ఈ మిషనుతో ఎంతో గొప్ప భాగస్వామ్యం కలిగి ఉన్న మీ అందరిని బట్టి దేవునికి వందనాలు తెలియజేస్తున్నాం. మీలో అనేకమందికి ఎఫ్ఎంబి పట్ల ఉన్న గౌరవాభిమానాలు మాకు తెలుసు. అదే సమయంలో మీరు ఎఫ్ఎంపిబి పాలన ఇతర నియమ నిబంధన గురించి అత్యున్నత ఆకాంక్షలు అపేక్షలు కలిగి ఉన్నారని కూడా మాకు తెలుసు. కాబట్టి మేము ఎఫ్ఎంపిబిలోని ప్రతీ విభాగంలోనూ, ప్రతీ కార్యక్రమం నిర్వహణలోనూ అత్యున్నత స్థాయి ప్రతిభ పాటవాలను ప్రదర్శించగలమని మీకు భరోసానిస్తున్నాం.

మన ఈ పరిచర్యని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లడానికి అవసరమైన మీ ప్రార్థనలు విలువైన సలహాలు సూచనల కొరకు ఎదురుచూస్తూ ఉన్నాం. మీరందరూ <president@fmpb.org, vicepresident@fmpb.org or treasurer@fmpb.org> లకు కి మీ అభిప్రాయాలను పంపగలరు. తద్వారా మనందరం కలిసి దేవుని కొరకు అతి గొప్ప, అతి సుందరమైన అద్భుతమైన క్రియలను చేయగలం. ఇది దేవుని పరిచర్య, కాబట్టి మనం ఈ దేవుని సేవించడంలో విశ్వసనీయతను, శ్రద్ధను, జాగరుకతను తప్పక కలిగి ఉండాలి.

మీ జీవితం అత్యద్భుతమైన కళాకృతి లేక ఉత్తమ రచనగా ఉంటూ మీరు గర్వించదగిన విధంగా ఉండటం కోసం ఏదైనా గొప్ప, ఉత్తమ కార్యాలు చేయండి. ఈ నూతన సంవత్సరంలో దేవుడు తన దైవిక ఆశీస్సులను, బహుమానాలను, తన శాంతి సమాధానాలతోనూ మీ జీవితాల్ని నింపగలరని ఆశిస్తున్నాం. దేవుడు మిమ్మల్ని, మీ కుటుంబాన్ని, ఎఫ్ఎంబిపిని ఆశీర్వదించును గాక!

ఇట్లు

**జాన్ శామ్యూల్**

ప్రెసిడెంట్, ఎఫ్ఎంపిబి

# వీరికంటే మిన్నగా

## యోహాను 21:15

నూతన సంవత్సర ముంగిట్లో నిలబడి ఉన్న మనం, 2024వ సంవత్సరం వైపు ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుని దేవుడు మన పట్ల చూపిన మంచితనం, విశ్వసనీయతల ను గుర్తు చేసుకుంటే మన కళ్ళు చెమర్చుతాయి. తండ్రి తన చిన్న బిడ్డని మోసుకుంటూ వెళ్లినట్టు ఆయన మనల్ని మోసుకుంటూ వచ్చారు. దేవుడు, ఆయన పట్ల మనం చూపిన మొట్టమొదటి ప్రేమని, సంపూర్ణ విధేయతను మన జీవితాంతం చూపాలని కోరుకుంటున్నారు. అప్పుడే మనం ఆయన భద్రత, కాపుదల యొక్క సంపూర్ణ నిశ్చయతను, ఆయన సన్నిధి, ఆయన ఏర్పాటును నిశ్చింతగా పొందవచ్చు.




పేతురుకి తన పట్ల ఉన్న ప్రేమను, అందులోని నిబద్ధతా స్థాయిని తెలుసుకోవడం కోసం యేసు పేతురుతో, 'నీవు వీరి కంటే ఎక్కువగా నన్ను ప్రేమిస్తున్నావా?' అని సూటిగా ప్రశ్నించారు. యోహాను 21:15లో యోహాను కుమారుడైన సీమోనూ, నీవు వీరి కంటే ఎక్కువగా నన్ను ప్రేమిస్తున్నావా? అన్న ప్రశ్న, పేతురు పట్ల దేవుని ప్రవచనానికి, అతను ఇచ్చే సమాధానానికి సంబంధించిన ప్రశ్నగా ఉంటుంది.

పునరుత్థానుడైన యేసును చూచిన తర్వాత మరియు నిన్ను మనుష్యులను పట్టు జాలరిగా చేస్తాను అనే దేవుని పిలుపునూ విడిచి పేతురు వెనక్కి వెళ్ళడంతో, ఇక్కడ ఈ ప్రశ్న అవసరం అయ్యింది. అతను అలా వెనక్కి వెళ్ళడం ద్వారా అతను మాత్రమే వెనక్కి వెళ్ళలేదు, తనతో పాటు దేవుని పిలుపు నుండి మరొక ఆరుగురు శిష్యులని వెనక్కి తీసుకెళ్లాడు. న్యాయవిమర్శ సమయంలో క్రీస్తుని విడిచిపెట్టినప్పుడు పేతురు ఎంతో తీవ్రంగా విలపించాడు. ఆయన ఇచ్చిన పిలుపు, ఆయన గొప్ప ఆజ్ఞ నుండి మరలి వెనక్కి వెళ్లిపోయాడు. అయితే యేసు పేతురుని అలా విడిచి వేయలేదు కాబట్టే ఆయన వారు చేపలు పడుతున్న స్థలానికే వెళ్లి, పేతురుని తిరిగి సమకూర్చటానికి ప్రయత్నించాడు. పేతురుని యేసు తిరిగి సమకూర్చిన విషయాన్ని చూడకముందు, ఈ సమకూర్పు ఎందుకు అవసరమయ్యిందో మొదటిగా గ్రహిద్దాం. సమకూర్పు లేక పునస్థాపనలు, పేతురు పడిపోవటం కారణంగానే అవసరమయ్యాయి. కాబట్టి పేతురు నిలబెట్టబడడానికి ముందు అతడు పడిపోవడానికి గల కారణాలనూ పరిశీలిద్దాం.

పేతురుకి యేసుక్రీస్తు శిష్యులలో ప్రత్యేకమైన స్థానం, కొన్ని ప్రత్యేక అనుభవాలు ఉన్నాయి. మత్తయి 16:18 లో యేసు- “నీవు పేతురువు; ఈ బండ పై నా సంఘాన్ని కట్టుదును” అని అన్నారు. యేసుకు అతి సమీపంగా ఉండే అంతర్వలయంలోని ముగ్గురు శిష్యుల్లో పేతురు ఒకడు. యేసు అత్యద్భుత రూపాంతరానికి పేతురు సాక్షిగా ఉన్నాడు, యేసే క్రీస్తని సాక్ష్యం ఇచ్చాడు. గెత్సెమనె తోటలో, సైనికులు యేసును పట్టుకున్నప్పుడు మిగతా శిష్యులందరూ పారిపోయారు. పేతురైతే యేసు పక్షంగా సైనికుల్ని ఎదుర్కొని, ఒక సైనికుని చెవిని సైతం నరికి వేశాడు. ఎంతో పై స్థాయిలో తన పరిచర్యను ప్రారంభించిన పేతురు, ఇప్పుడు యేసుని నిరాకరిస్తూ ఇతర శిష్యులకు పెద్ద అడ్డు బండగా తయారయ్యాడు.

పేతురు యొక్క ఈ నిరాకరణ ఒక్కసారిగా సంభవించిన విషయం కాదు. అది అతని గత జీవితంలో ఎప్పుడో ప్రారంభమై మెల్లమెల్లగా అతని పతనానికీ, క్రీస్తు నిరాకరణకూ దారి తీసింది. ఈ సంఘటన నుండి మనం ఎంతో ముఖ్యమైన ఆత్మీయ పాఠాన్ని నేర్చుకోవాల్సి ఉంది. ఎందుకంటే దేవునితో ఉండే మన బంధం బలంగా ఉండి ఉండవచ్చు మరియు మనం దేవుని చేత గొప్పగా వాడబడుతూ ఉండి ఉండవచ్చు. అయితే మన ఆత్మీయ జీవన పయనంలో మన ఆత్మీయ ఆరోగ్యాన్ని ఏదో ఒక అంశం మ్రింగి వేస్తూ ఉంటుంది. తద్వారా మన ఆత్మీయ ఆరోగ్యం మెల్లగా కుంటుపడుతూ వస్తూ ఉంటుంది. అది మన చుట్టూ ఉన్న వారికి కూడా ఏ మాత్రం కనిపించకపోతూ ఉండి ఉండవచ్చు. ఈ ఆత్మీయ పతనం గురించి తరచుగా చెప్పే ఒక ఉదాహరణ, ఒక పెద్ద చెట్టు ఒక్కసారిగా పడిపోయే ఉదాహరణ. పెద్ద

చెట్టు ఒక్కసారిగా పడిపోవటం వెనుక ఉన్న లోతైన కారణం, దాని కాండం లోపలి భాగాన్ని చీమలు ఎంతో కాలం నుండి తినేస్తూ ఉన్నాయి. అయితే ఆ పని బయటి కంటికి కనిపించలేదు. బయటికి ఆ పెద్ద చెట్టు ఎంతో ఆరోగ్యకరంగా, ఎంతో పొడవుగా, ఎంతో పెద్దగా కనిపిస్తూ ఉంటుంది. అయితే అది ఒక్కసారిగా పడిపోతుంది. ఇక్కడ పేతురు జీవితం కూడా అలాగే కనబడుతుంది. క్రైస్తవ జీవితానికి సంబంధించిన మరో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే, మనం దేవునితో ఉన్న మన సంబంధాన్ని నిరంతరం పెంపొందించుకుంటూ ఉండాలి. పరిశుద్ధత, విధేయత కలిగి స్వీయాన్ని చంపేస్తూ ఆత్మ ఫలాలు ఫలించాలి. ఆత్మీయ జీవితంలో ఎక్కువకాలం చలన రహిత స్థితి కొనసాగదు, నీవు ఎదగడమో లేక పడిపోవడమో తప్పక జరుగుతుంది.

## పేతురు యేసుని నిరాకరించడానికి గల కారణాలు

**1. మానవ శక్తి సామర్థ్యాల పై విశ్వాసం:** మార్కు14:27,29-31 వచనాలలో, యేసు తన శిష్యులందరితో మీరందరూ విఫలురై చెదరిపోతారు అని ముందుగానే హెచ్చరించాడు. పేతురు యేసు చెప్పిన భవిష్యత్ సూచనలను ఖండిస్తూ, నేను అభ్యంతరపడను అని బదులు పలికాడు. పైగా, అవసరమైతే తాను క్రీస్తు కొరకు చనిపోతాను గానీ ఆయనను వదిలి వెళ్ళనని ఎంతో ధృఢంగా చెప్పాడు. యేసు పట్ల నిజమైన భక్తి విశ్వాసాలు గల శిష్యుడిగా ఆ సమయంలో పేతురు మాట్లాడాడు. ఇక్కడ వచ్చిన ఏకైక సమస్య ఏమిటంటే, మీరందరూ అభ్యంతరపడతారు అని యేసు చెప్పినప్పుడు, పేతురు తాను అలా కాకుండా చూడమని యేసుని ప్రార్థించినట్లైతే బాగుండేది. అయితే అతడు తనపై తనకున్న విశ్వాసం కారణంతోనే తాను విఫలం కాను అని అన్నాడు.

క్రైస్తవ జీవితం రణభూమి వంటిది, అందులో నిలిచి ఉండటానికి మనం దేవునిపై ఆధారపడాలి. అలాగే ఎఫెసీ 6: 11 లో దేవుడు చెప్పిన ఆత్మీయ యుద్ధోపకరణాలను, సర్వాంగ కవచాన్ని ధరించాలి. యేసుక్రీస్తు అనే రక్షణ దుర్గంలోనికి మనం వెళ్లకపోయినట్లయితే మరియు యేసుక్రీస్తులో వేళ్లూనుకొని ఉండకపోయినట్లయితే, ఆ రణ భూమిలో నిలద్రొక్కుకోవడం అసాధ్యం.

ఐర్లాండ్ దేశ ఓడ నిర్మాణ కంపెనీయైన హార్ల్యాండ్ అండ్ ఓల్ఫ్ మరియూ బ్రిటిష్ షిప్పింగ్ కంపెనీయైన వైట్ స్టార్ లైన్ కంపెనీలు తాము నిర్మించిన భారీ టైటానిక్ నౌక ఎంతో పెద్దది అవ్వటం చేత ఆ ఓడ , "మునగని ఓడ" అని ప్రచారం చేసుకున్నారు. అయితే ఈ మునగ లేని ఓడ తన మొట్టమొదటి ప్రయాణంలోనే కెనడాలోని న్యూ ఫౌండ్ ల్యాండ్ తీరానికి దక్షిణం దిక్కున 600 కిలోమీటర్ల దూరంలో ఒక మంచు శిఖరాన్ని ఢీకొని మునిగిపోయింది. మత్తయి 26:41లో యేసు- "మీరు శోధనలో పడిపోకుండా ఉండునట్లు మెలకువగా ఉండి ప్రార్థన చేయుడి ఆత్మ సిద్ధమే గాని శరీరం బలహీనమని", పేతురుతో చెప్పాడు. శరీరం ఎంతో బలహీనమైనది, దానిపై మనం మన నమ్మకాన్ని ఉంచినప్పుడు, పతనం వైపుకు అది మనల్ని నడిపిస్తుంది.

మార్గం కఠినమైనప్పుడు, కఠినమైన వారే మార్గంలో ప్రయాణించగలరు అని చాలామంది ప్రోత్సాహక శిక్షణలోనూ స్వ-సహాయక పుస్తకాలలోనూ తెలియజేస్తూ ఉంటారు. ఈ అంశం అమెరికా అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నడీగారి తండ్రిగారైన జోసెఫ్ పి కెన్నడీ గారికీ నార్వే తల్లిదండ్రులకు పుట్టిన అమెరికన్ ఫుట్బాల్ ఆటగాడు, కోచ్ క్నూట్ రాక్నీ లకు చాలా చక్కగా వర్తిస్తుంది. అయితే దేవుని పిల్లలమైన మనం, మన మార్గం కఠినమైనప్పుడు అశీసుక్రీస్తు వద్దకు తప్పక వెళ్లాలి, ఎందుకంటే మత్తయి 11:28లో ఆయన ప్రయాసపడి భారం మోస్తున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి నేను మీకు విశ్రాంతినిత్తును, అని తెలియజేశారు. ఈ వచనాన్ని చదువుతున్నప్పుడు మనం మన హృదయాల్లో విశ్వాసాన్ని నింపుకుని, ఈ సంవత్సరంలోనే కాక రానున్న సంవత్సరాల్లో కూడా యేసు పై నమ్మకం ఉంచి, ఆయన్ను హత్తుకుని జీవించాలి.

లూకా 18:9-14 వచనాల్లో, పరిసయ్యుడు తన ఆధ్యాత్మికత-సాంప్రదాయాలు మరియు తాను చేసే నీతి కార్యాలపై తమ నమ్మకాన్ని ఉంచుతారు. అయితే సుంకరి ఆ అంశాలపై ఆధారపడడు. అతను నిరంతరం నిలిచి ఉండే దేవుని కృపపై తన నమ్మకం ఉంచాడు. దేవుని కృప పై నమ్మకం ఉంచిన వ్యక్తియే నీతిమంతునిగా తీర్చబడ్డాడు.

యోహాను 15:5 లో ద్రాక్షావల్లిని నేను. తీగెలు మీరు. నాలో మీరు నిలిచి ఉంటే గాని మీరు ఫలించలేరు. నాకు వేరుగా మీరు ఏమీ చేయలేరు అని దేవుడు తెలియజేస్తున్నాడు. అలాగే ఫిలిప్పీ 4:13 లో నన్ను బలపరచు వానిని బట్టి నేను సమస్తము చేయగలను అని కూడా వ్రాయబడి ఉంది.

**2. దేవుని మనస్సును అతను లక్ష్య పెట్టలేదు:** మత్తయి 16, మార్కు 8, లూకా 9 అధ్యాయాలలో యేసు తన శిష్యులతో ప్రజలు తన గురించి ఏమనుకుంటున్నారనీ, తాను ఎవరినని మీరు అనుకుంటున్నారనే ప్రశ్నలు లేవ నెత్తుతారు. అందుకు మత్తయి 16 లో, పేతురు "నువ్వు మెస్సియ,

జీవముగల దేవుని కుమారుడవు" అని బదులిస్తాడు.
యేసు తాను యూదు అధికారులచేత శ్రమ పొంది, చంపబడతానని తెలియజేసినప్పుడు, పేతురు యేసుని పక్కకు తీసుకువెళ్లి, ఆయన్ని గద్దిస్తాడు. అప్పుడు యేసు-" సాతానా, నా వెనుకకు పొమ్ము, నీవు నాకు అభ్యంతర కారణమై ఉన్నావు. నీవు మనుష్యుల సంగతులు తలచుచున్నావు గాని దేవుడు సంగతులు తలంపకయున్నావని" అంటారు. మత్తయి 16:23.
తాను దైవ కుమారుడనని గుర్తించిన పేతురుని మెచ్చుకున్న యేసు, వెను వెంటనే అతడ్ని గద్దించటానికి కారణం- పేతురుకి మానవ సంబంధిత వ్యవహారాల పైన మాత్రమే ఆసక్తి ఉంది కానీ దేవుడు సంబంధిత వ్యవహారాలపై ఆసక్తి లేదు. మనం దేవుని మనస్సులోని అంశాలతో సంబంధం కలిగి ఉండాలని దేవుడు కోరుకుంటున్నారు. క్రీస్తు గురించి తెలియక, క్రీస్తు లేని జీవితాలు జీవిస్తూ నశించిపోతున్న వ్యక్తుల గురించి దేవుడు ఆందోళన కలిగి ఉన్నారు. కాబట్టి భారతదేశంలోని  అతి మారుమూల ప్రదేశాలకు సువార్త తీసుకువెళ్లాలనే దేవుని ఆశను మనమూ కలిగి ఉండాలి. అయితే మనం మానవ సంబంధిత వ్యవహారాలుతోనే మన హృదయాన్ని నింపుకుని మన జీవితాలను జీవిస్తున్నాం. దేవుని హృదయంలో నిండి ఉన్న వ్యవహారాలను, ఆందోళనలను మన సొంతం చేసుకునేందుకు ప్రార్థించాలి. పేతురు నిరంతరం యేసుతోనే ఉన్నాడు, ఆయన బోధనలన్నిటినీ విన్నాడు. అయినా దేవుని హృదయాన్ని తెలుసుకోలేకపోయాడు లేక దేవుని హృదయంలో ఉన్నఆందోళనలు తనవిగా చేసుకోవడానికి ఇష్టపడలేదు. రూపాంతర కొండపై యేసు రూపాంతరం చెందినప్పుడు పేతురు, మనం ఇక్కడే ఉండునట్లు మూడు గుడారాలు వేసుకుందామని అంటాడు. లూకా 9:32లో,  పేతురుకి బయటి ప్రపంచంలో ఉన్న సవాళ్లను ఎదుర్కోవడం ఇష్టం లేదు. అందుకనే, దేవుని మహిమలోనే జీవించడానికి ఇష్టపడ్డాడు. నేటి ప్రపంచంలో అనేకమంది దేవుని పిల్లలు కూడా ఇదే విధమైన వ్యవహార శైలి కలిగి ఉన్నారు. వారు దేవుడు మహిమలోనే జీవించాలనుకుంటున్నారు. ప్రజలు దేవుని స్తుతించాలనుకుంటున్నారు కానీ, దేవుని బాధను పంచుకోవాలి అనుకోవడం లేదా అర్థం చేసుకోవాలనుకోవటం లేదు. ఆశీర్వదించబడాలని కోరుకుంటున్నారు కానీ, బయట ఉన్న చీకటి ప్రపంచానికి ఆశీర్వాదకరంగా ఉండాలని కోవడం లేదు.
మన హృదయాలన్నీ మానవ సంబంధిత వ్యవహారాలతో నిండిపోతున్నాయి కాబట్టి, మనం మన జీవితాలను దేవుని చేతికి అప్పగించుకోక, వాటిని మనమే నడుపుకుంటున్నాం మన జీవితాలను నడపమని దేవునికి అప్పగించుకున్నప్పుడు దేవుడు మన హృదయాలని తన ఆందోళన, ఆలోచనలతోనూ నింపి, తన చిత్తాన్ని నెరవేర్చుకునే విధంగా మనల్ని నడిపిస్తారు.
యిర్మియా 2:31 లోని రెండో భాగంలో దేవుడు- "మేము స్వేచ్ఛగా తిరుగులాడు వారమైతిమి. ఇకను నీ యొద్దకు రామని నా ప్రజలేల చెప్పుచున్నారు" అని దేవుడు అంటున్నారు. నేటి తరం కూడా , తాము స్వేచ్ఛగా తిరిగే వారం అంటున్నారు. దేవుని బిడ్డలు సైతం మేమెందుకు దేవుని వద్దకు వెళ్లాలి? ఆయన చేత నడిపించబడడానికి ఎందుకు అంగీకరించాలి? మా అంతట మేము ఎందుకు స్వేచ్ఛగా తిరగలేము? అని అనుకుంటున్నారు. మత్తయి 26:42 లో యేసు, తండ్రీ నీ చిత్తము నెరవేర్చబడనుగాక అని ప్రార్థించాడు. ఇలా అనడం ద్వారా యేసు తన చిత్తాన్ని దేవుని చిత్తానికి వదిలివేశాడు. అలా ఆయన దేవుని చిత్తానికి లొంగిపోవడం అంటే, తన స్వ-ఎంపిక ప్రకారం శ్రమకు అప్పగించుకోవడమే.
జార్ఖండ్ రాష్ట్రంలోని మాల్టో ప్రజా సమూహాల మధ్య నేను మిషనరీగా పరిచర్య చేస్తున్న రోజుల్లో ,అక్కడి ఒక గ్రామంలో ఒక శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశాం. ఆ కార్యక్రమంలో ఒక మధ్య వయస్సు  సంఘ పెద్ద, అల్పాహారం గానీ మధ్యాహ్న భోజనం కానీ తీసుకోకుండా ఉండడాన్ని నేను గమనించాను. దాని గురించి నేను ప్రశ్నించినప్పుడు, తాను 40 రోజులపాటు ఉపవాసం ఉంటున్నాననీ, కేవలం రాత్రిపూట మాత్రమే అతి కొద్ది ఆహారం తీసుకుంటున్నానీ ఆయన తెలియజేశాడు. అతను అలా ఉపవాసం ఉండటానికి గల ఉద్దేశం నాకు ఇప్పటికీ గొప్ప సవాలు నిలుస్తూ ఉంటుంది. ఆయన తన మాల్టో సమూహ రక్షణార్థం ఆ ఉపవాసం చేశాడు. యేసుక్రీస్తు లేక, రక్షణ సువార్త గురించి తెలియక, నశించిపోతున్న ప్రజల పట్ల మనం ఇటువంటి భారాన్ని కలిగి ఉంటున్నామా?, మన హృదయాల్లో, మానవ సంబంధిత ఆందోళనలు నిండి ఉంటున్నాయా లేక దేవుని సంబంధిత ఆందోళనలు నిండి ఉంటున్నాయా?
**3. పేతురు, అర్థ హృదయంతోనే యేసుని వెంబడించాడు:** మార్కు 14:37 లో మరలా ఆయన వచ్చి వారు నిద్రించుచుండుట చూచి సీమోను నీవునూ నిద్రించుచున్నావా? ఒక్క గడియయైననూ మేలుకుని ఉండలేవా, అని పేతురుని అడగటాన్ని చూడగలం. ఈ వచనంలో యేసు తన శిష్యులందరూ నిద్రించడాన్ని

స్పష్టంగా చూశారు. అయితే నీవునూ నిద్రించుచున్నావా అని పేతురుని మాత్రమే సూటిగా ప్రశ్నించారు.

యెహాను 18:18,25 లలో తమ బోధకుడు అనేక శ్రమలను ఎదుర్కొంటూ ఉండగా, పేతురు అక్కడి సేవకులతో కలిసి చలి కాచుకుంటున్నాడు. నీ కోసం నేను చనిపోవడానికి కూడా సిద్ధం, అన్న పేతురు ఇతనే. అయితే పేతురు ఇతరుల కంటే కొంత మెరుగైనవాడు అనే అనుకోవలసియుంటుంది. ఎందుకంటే, మిగతా శిష్యులు యేసుని వదిలి పారిపోయారు. పేతురు, యేసు శ్రమలలో ఉన్నప్పుడు కూడా ఆయనని వెంబడించాడు. అయితే పేతురు ఇతర శిష్యుల కంటే మెరుగైనవాడా? బహుశా అవును, అని చెప్పవచ్చు అయితే యేసుతో స్థిరంగా నిలబడడానికి ఆవిధమైన వెంబడింపు సరిపోదు. అందుకే, హెచ్చరించిన తర్వాత కూడా పేతురు యేసు ఎవరో నాకు తెలియదని నిరాకరించగలిగాడు.

యేసు శ్రమలను ఎదుర్కొంటున్నప్పుడు పేతురు వెచ్చగా చలి కాచుకుంటున్నాడు. అదే అతను యేసుని నిరాకరించటానికి దారి చూపింది. ప్రార్థించమని యేసు మరలా మరలా చెప్పిన తర్వాత కూడా పేతురు ప్రార్థించకుండా నిద్రపోయాడు. ఇక్కడ ప్రధాన యాజకుడి ఇంటి వద్ద జరిగే తీర్పు ద్వారా యేసు మరణం వైపుకు వెళ్ళబోతున్నాడు, పేతురైతే వెచ్చగా చలికాచుకుంటున్నాడు. తన సొంత అవసరాల పట్ల ఎంతో ప్రాధాన్యత, ఇతరుల పరిస్థితి పట్ల మొద్దు బారి నతనం, నిరాశక్తత కలిగిన స్థాయియో కదా అది. మన చుట్టూ ఉన్న ప్రజలు, క్రీస్తును కలిగి ఉండక నశించిపోతూ ఉంటే, పేతురు వలే మనం కూడా మన సుఖసంతోషాలు, సౌకర్యాలు, విలాసవంతమైన జీవితాలతో ఈ ప్రపంచంలో జీవిస్తున్నామా, అన్నదే ఇక్కడి ప్రశ్న.

ఆదికాండం 37వ అధ్యాయంలో, యోసేపు అన్నల అతి ఘోరమైన మొద్దు బారిన స్థితిని మనం చూడగలం. వాళ్ళు యొసేపు ని ఒక గుంటలో పడవేశారు అని, ఆ తర్వాత తినడానికి కూర్చున్నారనీ 24, 25 వచనాలు తెలియజేస్తాయి. వాళ్ళు తింటున్న ఆహారం తెచ్చింది యోసేపే. అయితే ఆ చిన్న కుర్రవాడు ఆ గుంటలో భయం, బాధ, మోసాలుతో ఉక్కిరిబిక్కిరి అవుతూ ఉండగా, అతని అన్నలు తినడానికి కూర్చున్నారు.

మనం కూడా యేసుని అర్ధ హృదయంతో వెంబడించడానికి కారణాలు, మనం ఈ ప్రపంచాన్ని, స్వయాన్ని, డబ్బును, లౌకిక ప్రేమలను సుఖసంతోషాలు మొదలైన వాటిని ఎక్కువగా ప్రేమించడమే కారణమై ఉండి ఉండవచ్చు. ఈ అర్ధ హృదయ వెంబడింపుకు స్వయాన్ని చంపేసి క్రీస్తు కొరకు జీవించడమే సరైన విరుగుడు. గలతీ 2: 20లో పౌలు – "నేను క్రీస్తుతో కూడా సిలువ వేయబడి యున్నాను. ఇక ను జీవించువాడను నేను కాను .క్రీస్తే నా యందు జీవించుచున్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి నా కొరకు తన్ను తాను అప్పగించుకున్న దేవుని కుమారుని యందలి విశ్వాసం వలన జీవించుచున్నాను" అని అంటాడు. ఇక జీవించునది నేను కాదు, నాలో నివసించుచున్న యేసే సంపూర్ణ హృదయంతో క్రీస్తును వెంబడించేలా చేస్తాడు అని అర్థం చేసుకోవడం ఎంతో గొప్ప విషయం కదూ. క్రీస్తుకు నా పట్ల ఉన్న ప్రేమ, ఆ ప్రేమతో ఆయన నాకోసం ప్రాణాన్ని పెట్టాడు అన్న జ్ఞానం ఈ ప్రపంచాన్ని,శరీర ఆశల ను వదిలివేసేలా చేస్తుంది. తద్వారా సమస్తములోనూ ఆయన్ను వెంబడించేలా చేస్తుంది.

ఈ ప్రపంచమంతా క్రీస్తు లేకుండా నాశనమైపోతూ శిక్షకు పాత్రమై ఉంటున్నప్పుడు, నేను పేతురువలె ఎలా చలి కాచుకోగలను? ఆ వెచ్చని మంట సెగ అనే సుఖసౌకర్యం నుండి దూరంగా వచ్చినప్పుడు మాత్రమే నేను క్రీస్తు శ్రమను, బాధను పూర్తిగా అర్థం చేసుకోగలను. లూకా 9:57, 62లలో, యేసును వెంబడించదలచిన ముగ్గురు వ్యక్తుల ను మనం చూడగలం. వారు సంపూర్ణ హృదయంతో యేసును వెంబడించలేకపోయారు. వారిని వెనక్కి లాగి వేసిన ముఖ్యమైన అంశాలు కొన్ని ఉన్నాయి. ఆ ముగ్గురిలో ఒక వ్యక్తి తాను యేసుని వెంబడించాలనుకుంటున్నాను, అని అన్నాడు మరో ఇద్దరిని యేసే తనను వెంబడించమని ఆహ్వానించాడు. వారిలో ఒకడు, తన తండ్రిని భూస్థాపితం చేసిన తర్వాత వెంబడిస్తాను అని అన్నాడు. మరొకతను తన కుటుంబానికి వీడ్కోలు పలికి వెంబడిస్తాడన్నాడు. వీరు ముగ్గురు యేసును వెంబడించాలనుకున్నారు కానీ, వారికి వారి వారి జీవితాల్లో కొన్ని ప్రాధాన్యతలు ఉన్నాయి. నాగటిపై చేయి వేసి, వెనకకు తిరిగేవారు ఎవ్వరూ దైవ రాజ్యంలో ప్రవేశింపలేరని యేసు అన్నాడు. కాబట్టి యేసుని సంపూర్ణ హృదయంతో వెంబడించడానికి, యేసుని తప్ప మిగిలిన సమస్తాన్నీ తప్పక వదిలివేయాలి, అన్న విషయం ఇక్కడ సుస్పష్టం అవుతోంది.

## పేతురి పున:స్తాపన

అతి సాధారణ వ్యక్తులతో యేసు ఎవరో తనకు తెలియదు అని చెప్పడాన్ని బట్టి పేతురు ఎంతో ధుఖించాడు. ఆ తరువాత అతను పునరుద్ధానుడైన యేసుక్రీస్తుని చూశాడు. తద్వారా ఆయన మరణం నుండి లేచాడనీ, ఆయన సమాధి ఖాళీ అయ్యిందనీ గుర్తించాడు. అయినా పేతురు మళ్ళీ విఫలమయ్యాడు. నేను చేపలు పట్టడానికి వెళ్తున్నాను అని అన్నప్పుడు, అతను తన పిలుపుని, మనుష్యులు

పట్టే జాలరిగా ఉండాలని తనకు అప్పగించిన పనినీ విసర్జించాడు.
పలుమార్లు మనం కూడా యేసుని సంపూర్ణంగా వెంబడించాలనే నిర్ణయాన్ని తీసుకున్నాం. అది గత సంవత్సరం కూడా జరిగింది, అంతకు ముందు సంవత్సరాల్లో కూడా జరిగింది. మనం మరలా మరలా విఫలులం అవుతూ వచ్చాం. ఎందుకంటే మనం మన బలం పైనా, మన హృదయంలో ఉన్న అనేక అంశాల పైనా ఆధారపడుతూ యేసుని అర్థ హృదయంతోనే వెంబడిస్తున్నాం కాబట్టి.
ఇక్కడైతే మరొకసారి యేసు పేతురుని కలవడం జరిగింది. అప్పుడు, యోహాను కుమారుడవైన సీమోనూ, నీవు వీరి కంటే నన్ను ప్రేమిస్తున్నావా అనే ముఖ్యమైన ప్రశ్న వేశాడు. రెండోసారి యేసు,యోహాను కుమారుడవైన అనే సీమోనూ నీవు నన్ను ప్రేమిస్తున్నావా అని అడిగాడు. అప్పుడు పేతురు మరింత దృఢంగా తాను ప్రేమిస్తున్నానని సమాధానం ఇచ్చాడు. యేసు మూడోసారి యోహాను కుమారుడవైన సీమోనూ నీవు నన్ను ప్రేమిస్తున్నావా అని అడిగినప్పుడు పేతురు హృదయంలో నొచ్చుకుని, ప్రభువా నీకు అన్నియూ తెలుసు, నేను నిన్ను ప్రేమిస్తున్నాను అని అన్నాడు. అప్పుడు యేసు పేతురుతో యోహాను 21:9లో ఒకసారి, మరలా 22వ వచనంలో మరొక సారి "నన్ను వెంబడించు" అని అన్నారు.
యేసు పేతురును మూడుసార్లు ప్రశ్నించడాన్ని బట్టి ఆయన ఇది వరకటి కంటే ఎక్కువగా ప్రేమించమని కోరుతున్నారని అర్థం చేసుకోవచ్చు. అలాగే సమస్తానికంటే మిన్నగా మనం కూడా తనని ప్రేమించాలని యేసు మన నుండి కూడా ఆశిస్తున్నాడు. ఈ సంవత్సరం ముంగిట నిలబడి ఉన్న మనతో కూడా యేసు వీరి కంటే, వీటి కంటే మిన్నగా నన్ను ప్రేమిస్తున్నారా అని ప్రశ్నిస్తున్నాడు. ఇక్కడ సమస్తము అంటే, అక్షరాలా క్రీస్తు ని కాక మిగతావన్నీ అని తప్పక అర్థం చేసుకోవాలి. ఆయన మనల్ని ఎంతగానో ప్రేమించాడు కాబట్టే, మనకోసం శ్రమ పొందాడు, సిలువపై మరణించాడు. ప్రకటన 2:4 లో యేసు– "మొదట నీ కుండిన ప్రేమను నీవు వదిలితివని నేను నీ మీద తప్పు ఒకటి మోపవలసియున్నది" అని అంటారు. మొదటిలో మనం సమస్తం కంటే ఎక్కువగా దేవుని ప్రేమించాం, ఆ ప్రేమనే దేవుడు మన నుండి ఆశిస్తున్నారు. మనం వీరి కంటే, వీటి కంటే మిన్నగా దేవుని ప్రేమిస్తున్నామా?

**రెవ .ఎస్. జాన్ బెర్లిన్**
ప్రధాన కార్యదర్శి


# FINANCE DEPARTMENT




**FMPB Bank Account details for sending the offering through online transaction**

A/c Name: **FRIENDS MISSIONARY PRAYER BAND**
**ICICI** - A/c No. 602701216912 - IFS Code ICIC0006027 - Branch: Anna Nagar
**ICICI Bank UPI ID: fmpb01@icici**
**SBI** - A/c No. 10402752621 - IFS Code SBIN0000987 - Branch: Ambattur
**Indian Bank** - A/c No. 406157474 - IFS Code IDIB000A599 - Branch: Vijayalakshmipuram, Ambattur
Kindly contact us: **finance@fmpb.org, WhatsApp: 7904648270**

**QR Code**
**facilities to send your offertory**

**Kindly avail the BARCODE facility also to send your offertory to the ministries of FMPB.**




సెప్టెంబర్ 7వ తారీఖున, మచిలీపట్నంలోని నోబెల్ మిషన్ చర్చి నందు నిర్వహించబడిన ఆత్మీయ సమావేశంలో మన మిషనరీలను దైవ మహిమార్థం ప్రతిష్టించడం జరిగింది. ఈ ప్రతిష్టాపనా కార్యక్రమాన్ని రెవ. ప్రసన్నకుమార్ గారు ముందుండి నడిపించి, మిషనరీలను దైవ మహిమార్థం ప్రతిష్టించారు. ఈ ప్రతిష్టాపనా కార్యక్రమానికి 500 మందికి పైగా హాజరై, దేవుని మహిమపరిచారు. మన మిషనరీలకు దాతృత్వం, ప్రార్థన, ఇతోధిక సహాయ సహకారాలు అందిస్తున్న వారందరికీ దేవుని నామంలో వందనాలు తెలియజేస్తున్నాం.

## ఆయనకు అసాధ్యమైనది ఏదీ లేదు

మన విశ్వాసి శ్రీమతి ఆర్తి గారి బంధువైన రాజా అనే 26 ఏళ్ల యువకుడు హర్యాణా రాష్ట్ర ఫతేహాబాద్ కు చెందిన భాటియా కాలనీలో నివసిస్తున్నాడు. అతను ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ ఉండేవాడు. గతంలో అతను క్రైస్తవులపై తీవ్రంగా విరుచుకుపడేవాడు. అయితే మన విశ్వాసులు అతన్ని కలిసి అతనికి సువార్త అందించారు. తనకోసం ప్రార్థించమని అతను కోరినప్పుడు, మన విశ్వాసులందరూ ఎంతో భారంగా అతని కొరకు ప్రార్థించారు. సర్వశక్తిమంతుడైన దేవుడు మన వారి ప్రార్థనలను విన్నారు, అతన్ని పూర్తిగా స్వస్థపరిచారు. వైద్యులు అతన్ని తిరిగి పరీక్షించగా, ఆశ్చర్యకరంగా అతని శరీరంలో క్యాన్సర్ తాలూకా ఛాయలు కూడా లేకుండా పోయాయి. హల్లెలూయ

# Fallen Corn of Wheat!



## శ్రీమతి వెళ్ళైయమ్మాళ్ పకియా ముత్తు వి పి
### (1939 - 2024)

శ్రీమతి వెళ్ళైయమ్మాళ్ గారు 05.07.1939 న తేన్‌కాశి జిల్లా అలంగులం తాలూకా కురువాన్ కొట్టయ్ గ్రామంలో శ్రీ పొన్నయ్య - శ్రీమతి తంగమ్మాళ్ దంపతులకు చివరి కుమార్తెగా జన్మించారు. 03.09.1962 న, వీరి వివాహం శ్రీ వి.పి. పకియా ముత్తు గారితో జరిగింది. ఈమె తన భర్త ద్వారా రక్షింపబడ్డారు. వీరి భర్త గారు, అప్పట్లో వ్యవసాయం చేస్తూనే ఎన్నడూ యేసుక్రీస్తు పేరు సైతం తెలియని వారి మధ్య సువార్తను పంచుతూ గ్రామ గ్రామాన పరిచర్య చేస్తూ ఉండేవారు. అయితే వీరికి ఎస్తేర్ మేరీ అనే కుమార్తె పుట్టి ఆమెకు పెళ్లి చేసిన తర్వాత, ఆరో తరగతి చదువుతున్న తమ చిన్న కుమార్తె జయా సెల్విని హాస్టల్లో ఉంచి, 5వ తరగతి చదువుతున్న తమ కుమారుడు జెబరాజ్ శామ్యూల్ గారిని తమ బంధువుల ఇంట ఉంచి స్నేహితుల సార్వత్రిక ప్రార్థనా బృందంలో చేరి పెరియమలైలో తమ పరిచర్యను ప్రారంభించారు. పకియా ముత్తు గారు ఎఫ్ఎంపిబిలో చేరిన 6 నెలలకు, అనగా 1980 నవంబర్ నెలలో శ్రీమతి వెళ్ళైయమ్మాళ్ గారు కూడా సంపూర్ణ కాల పరిచారకురాలిగా ఎఫ్ఎంపిబిలో చేరారు. కుటుంబంగా, అంటే ఈ దంపతులు తమ రెండున్నర సంవత్సరాల కుమారుడైన అసిర్ తానా సింగ్ ని వెంటబెట్టుకొని పంచపల్లిలో తమ పరిచర్యను ప్రారంభించారు. ఆ తరువాత ఈమె తమ భర్త గారితో కలిసి బేలాల్రామ్ పట్టి, పాలకోడు, వెప్పనపల్లి, పెనగారం, మనలూరుపేట, తిరుకోవిలూర్, క్రిష్ణగిరి, కావేరిపట్నం ప్రాంతాలలో దైవ పరిచర్య చేశారు.

ఆమె ఎంతో దయ, ప్రేమలను ప్రదర్శిస్తూ విశ్వాసులందరికీ తల్లిగా మెదిలేవారు. పరిచర్య ప్రారంభించిన తొలినాళ్లలో ఆమె అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నా, దేవునిపై సణగక, అందరి పట్ల ప్రేమ చూపుతూ అతిథి సత్కారాలలో ఆదర్శప్రా-యురాలిగా నిలిచారు. ఆయా గ్రామాలలో పరిచర్య చేస్తున్న సందర్భాలలో అక్కడి స్థానిక నాయకుల నుండి, ధార్మిక మతాల నుండి బెదిరింపులు, సవాళ్లు ఎదురైనప్పటికీ ఆమె అవిశ్రాంతంగానూ, ధైర్యంతోనూ పరిచర్య చేశారు.

వెళ్ళైయమ్మాళ్ గారు ఆయా గ్రామాలలో బుధవార ఉపవాస ప్రార్థనలు, ఆదివార ఆరాధనలను నిర్వహించేవారు. పాఠశాలలకు సెలవులు ప్రకటించిన రోజుల్లో, పిల్లలకు సువార్త అందిస్తూ వారిని ఆధ్యాత్మిక జీవితం, ప్రార్థన వైపుకు మళ్ళించేవారు. నేడు వారి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని, వారి కుమారుడైన రెవ. జెబరాజ్ శామ్యూల్ గారు, వారి కుమార్తె జయ సెల్వి గార్లు మన సంస్థలోనే సంపూర్ణ కాల పరిచారకుల ుగా పరిచర్య చేస్తున్నారు. వీరి పెద్ద కుమార్తె ఎస్తేర్ మేరీ గారు పచ్చళ్ల వ్యాపారాన్ని నడిపిస్తూ ఉండగా, వీరి చిన్న కుమారుడు ప్రైవేటు రంగంలో ఉద్యోగం చేస్తున్నారు.

మన సంస్థలో 24 సంవత్సరాల పాటు పరిచర్య చేసిన వీరు 2004 మార్చి 4 తారీఖున పదవీ విరమణ చేశారు. 2024 ఆగస్టు నాటికి ఆమె తిరుచ్చిలో నివసిస్తున్న వారి కుమార్తె జయసెల్వి వద్ద నివసిస్తున్నారు. అప్పటికే తరచుగా అనారోగ్యం బారినపడుతూ అందుకు తగిన చికిత్స తీసుకుంటూ ఉండేవారు. ఈ సంవత్సరం అక్టోబరు నెలలో ఆమె చెన్నైలో నివసిస్తున్న తమ కుమారుడు సామ్యూల్ గారి ఇంటికి రావడం జరిగింది. డిసెంబర్ 1వ తారీఖున కిడ్నీ సంబంధిత సమస్యలు, ఆరోగ్య బలహీనత కారణంగా ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ డిసెంబర్ 3వ తారీఖున పరలోక రాజ్యంలో ప్రవేశించారు. మన చెన్నై కార్యాలయంలో అందరి దర్శనార్థం ఆమె పార్థివ దేహాన్ని ఉంచి, ఉదయం 11 గంటలకు నిర్వహించిన ప్రార్థనా కూడికలో మన మిషనరీలు, విశ్రాంత మిషనరీలు, ప్రార్థనా బృంద నాయకులు పాల్గొన్నారు. ఆ తరువాత పునరుత్థాన నిమిత్తమై ఆమె పార్థివ దేహాన్ని వారి స్వస్థలమైన అలన్గులం కు తీసుకువెళ్లి అక్కడ భూస్థాపన చేయడం జరిగింది. ఆమె ఆశీర్వాదకర జీవితాన్ని బట్టి దేవుని ఎంతగానో స్తుతిస్తున్నాం. ఆమె విడిచి వెళ్లిన ఆమె భర్త, పిల్లలు, ఇతర కుటుంబ సభ్యులందరి ఆదరణ కొరకు ప్రార్థిస్తున్నాం.

**శ్రీమతి జయ సౌందరి**, సమాచార విభాగం



# ఒరియా సంఘ చరిత్ర

## కియోంఝర్ ఫీల్డు, ఉత్కళ ప్రాంతం, ఆగ్నేయ విభాగం

ప్రారంభం నుండి 2014 ఫిబ్రవరి వరకు

రచయిత: **శ్రీమతి ఆగ్నస్ ఎడ్వర్డ్**

ఒరియా గ్రామం ఒరిస్సా రాష్ట్ర కియోంఝర్ జిల్లాలోని తెల్కోయ్‌లో ఉంటుంది. ఈ మధ్యస్థ గ్రామంలో మొత్తం 222 కుటుంబాలు నివసిస్తున్నాయి.

కియోంఝర్ మిషను ఫీల్డ్ 1986 ఫిబ్రవరి నెలలో పరిచర్యకై తెరవబడింది. ఇక్కడికి శ్రీ ఫెడ్రిక్ సత్య శ్యామ్యూల్, శ్రీ రోబన్ శామ్యూల్ గార్లు మొట్టమొదటి మిషనరీలుగా దైవ పరిచర్య చేశారు. 1982లో బివైఎం మిషనరీలైన శ్రీ ఫిలిప్ బిషోయి, శ్రీ చెల్లియన్ గార్లు కియోంఝర్, తెల్కోయ్ ప్రాంతంలో ఉన్న కంజీపానిలో నివసిస్తూ పరిచర్య చేశారు. ఈ మిషనరీలిద్దరూ ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ ఒరియా గ్రామంలో పరిచర్య చేశారు. అప్పుడు నరుముండు అనే ఒక ఒరియా గ్రామస్తుడు వీరిని కలిసి, శ్రీ బీర్ సింగ్ అనే ముడత చేయి గలవాని గురించి తెలియజేసి వారిని అతని ఇంటికి తీసుకు వెళ్ళాడు. అప్పుడు ఆ మిషనరీలు యేసు గురించీ, ఆయన చేసిన అద్భుతాల గురించి బీర్ సింగ్ గారికి తెలియజేసి, అతడు క్రీస్తును నమ్మినట్లయితే ఆయన అతడిని పూర్తిగా స్వస్థపరచగలరు అని తెలియజేశారు. ఆ మిషనరీల ప్రార్థన ద్వారా దేవుడు బీర్ సింగ్ గారిని పూర్తిగా స్వస్థపరచడంతో అతను క్రీస్తుని అంగీకరించి ఆరాధనకు రావడం ప్రారంభించాడు. 1985లో తీవ్రమైన వ్యతిరేకతలు ఎదురవ్వడంతో బివైఎం మిషనరీలు ఆ ప్రాంతం నుండి వచ్చేయవలసిన పరిస్థితి ఏర్పడింది.

బివైఎం మిషనరీలు అక్కడి నుండి వచ్చేసిన తర్వాత, అక్కడి విశ్వాసులు కియోంఝర్ లో ఉన్న బాప్టిస్టు చర్చి ఆరాధనకు హాజరవ్వడం ప్రారంభించారు. ఎఫ్‌ఎంపిబి విశ్వాసి కాని శ్రీ మంగులూ ముండా అనే సిమ్లీ పహాడ్ కి చెందిన వ్యక్తి ఒరియా గ్రామాన్ని సందర్శిస్తూ వారి ఆత్మీయ బాగోగులు చూసుకుంటూ ఉండేవారు. ఆయన వీరికి "అమర్ జ్యోతి" అనే సంస్థను వారి షబ్నమ్ సింగ్ అనే మిషనరీని వీరికి పరిచయం చేశారు. వారు శ్రీ బీర్ సింగ్ గారి ఇంటి వద్ద ఆరాధనను కొనసాగించారు. ఆ సమయంలో వీరికి కూడా అనేక తీవ్ర వ్యతిరేకతలు ఎదురయ్యాయి. "అమర్ జ్యోతి" సంస్థ ప్రతినిధులు ఇక్కడి విశ్వాసులకి ఎంతో సహాయం చేసినప్పటికీ ఆ తర్వాత వారు కూడా ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయవలసి వచ్చింది.

1989 నవంబర్ నెల మొదటి వారంలో సోము ముండా అనే విశ్వాసి మన మిషనరీలైన శ్రీ కే ఫ్రాన్సిస్, శ్రీ అశోక్ నాయక్ గార్లని కలుసుకుని వారితో "కియోంఝర్‌లో పరిచర్య చేస్తున్న మద్రాసీ అన్నలను తమ ప్రాంతానికి ఆహ్వానించమని దేవుడు శ్రీ బీర్ సింగ్ గారితో ఎంతో స్పష్టంగా మాట్లాడారు" అని తెలుపుతూ తమ ప్రాంతానికి ఆహ్వానించారు. మన మిషనరీలు ఆ ప్రస్తావన నుండి 5 సార్లు తప్పించుకు తిరిగారు. శ్రీ బీర్ సింగ్ గారి కుమార్తె అనారోగ్యం పాలవ్వడంతో, ఆమె స్వస్థత గురించి ఆమె భర్త మన మిషనరీల వద్దకు వచ్చి ప్రస్తావించారు. మన మిషనరీలు ఆమె కొరకు ప్రార్థించగా, ఆమె స్వస్థత పొందింది. అప్పటి నుండి మన మిషనరీలు ఒరియా గ్రామాన్ని సందర్శించడాన్ని ప్రారంభించారు.

1990 జనవరి 20వ తారీఖున 15 మంది క్రీస్తును అంగీకరించారు. ఆ సమయంలో రెవ. ఎడ్విన్ బాలాసింగ్ గారు, శ్రీ ఎం.జే సుగుగారన్ గార్లు మిషనరీలుగా వ్యవహరిస్తూ ఉండేవారు. ఆ తర్వాత జరిగిన ఆరాధనా కార్యక్రమంలో మన మిషనరీలను కొట్టడానికి, 100 మందికి పైగా కర్రలు తీసుకువచ్చారు. వారు సోము ముండా గారిని ఈడ్చుకు వెళ్లారు. వారు కతరాపాలి పోలీస్ స్టేషన్‌కు అతడ్ని బలవంతంగా తీసుకువెళ్లారు, మన మిషనరీల దగ్గర ఉన్న బైబిళ్లను ఇతర కరపత్రాలను లాగి వేసుకున్నారు. వారు మిషనరీలను కొట్టడానికి ప్రయత్నించి, వారి దగ్గర ఉన్న బైబిళ్లను, సంచులను కాల్చివేశారు. దేవుని కృప వలన ఒక పోలీసు మన వారిని కాపాడి తెల్కోయ్ లో ఉన్న పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లారు. ఆ తర్వాత స్టేషను వారు ఇద్దరు పోలీసులను వెంట పంపి వారిని జగ్మోహన్‌పూర్ వరకు క్షేమంగా వదిలి వచ్చారు.

## సంఘ ఎదుగుదల

ఒరియా గ్రామ చుట్టుపక్కల గ్రామాల నుండి ఒరియా విశ్వాసుల వద్దకు వచ్చి ప్రార్థింపజేయించుకున్న వారిలో అనేక అద్భుతాలు జరిగాయి. 1990 మే నెలలోని కియోంఝర్ ఫీల్డు చరిత్ర డైరీలో వ్రాయబడిన సంఘటన- "1990 మే నెలలో శ్రీమతి సుబుని గగరాయి గారు తీవ్ర వాంతులు, విరోచనాలతో బాధపడుతూ ఉన్నారు. ఆమె కుటుంబీకులు, ఆమె స్వస్థత కొరకు అనేకమంది మాంత్రికులు వద్దకు తీసుకువెళ్లినా ఆమెకు స్వస్థత కలగలేదు. చివరికి ఆమె తన భర్తతో ఒరియా గ్రామంలో ఉన్న విశ్వాసుల వద్దకు వచ్చి తనకోసం ప్రార్థించమని కోరారు. ఒరియా విశ్వాసుల ప్రార్థన ద్వారా దేవుడు ఆమెను స్వస్థపరిచారు, దానితో ఆమె కుటుంబమంతా క్రీస్తును అంగీకరించింది. తద్వారా 1990 జూన్ 8వ తారీఖున బడాజెమ్డా ఫీల్డు చర్చికి మరొక ఐదుగురు జత కూడడం జరిగింది".

## అద్భుతాలు

ఒరియా గ్రామ విశ్వాసి శ్రీ ప్రధాన్ ముండా గారి భార్య శ్రీమతి హౌస్రీ ముండా గారు, తన కడుపులో ఉన్న కణితి చికిత్స కై తెల్కోయ్ ఆసుపత్రికి వెళ్లారు. అక్కడి వైద్యులు అందించిన చికిత్స ఆమెను స్వస్థపరచలేకపోయింది. ఆసుపత్రిలో చేరిన నాలుగో రోజు ఆమె చనిపోయింది. డాక్టర్లు ఆమె మరణాన్ని నిర్ధారిస్తూ, ఆమె పార్థివ దేహాన్ని ఇంటికి తీసుకెళ్లమని తెలియజేశారు. తీవ్ర దుఃఖంతో ఆమె శవాన్ని ఇంటికి తీసుకువస్తూ ఉన్న విశ్వాసులకు దారిలో ఒరియా గ్రామానికి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖతారాపల్లి, క్రైస్తవురాలు అవ్వడం వల్లనే ఆమె చనిపోయిందనీ, ఆమె శవాన్ని అడవిలో పారవేసి వెళ్ళమని ఎగతాళి చేశారు. అందుకు రోషం తెచ్చుకున్న ఒరియా విశ్వాసులు, ఆమె ప్రార్థన ద్వారా తిరిగి పునర్జీవింపజేయాలని నిర్ణయించుకున్నారు. మూడు రోజులు రేయింబవళ్ళు వారు ఆమె కోసం ప్రార్థన చేశారు. నాలుగో రోజు తెల్లవారుజామున ఆమె ఆశ్చర్యకరంగా లేచి తనకు ఆహారం కావాలని కోరింది. ఈ మూడు రోజులు ఆమె శరీరం కుళ్ళు పట్టలేదు మరియు దుర్గంధం వెదజల్లేదు. ఈ అద్భుత కార్యం వలన 60 నుండి 70 మంది చర్చికి రావడం ప్రారంభించారు.

## ఆరాధన వివరాలు

1989 నవంబర్ నెల నుండి శ్రీబీర్ సింగ్ గారి ఇంటి వద్ద ఎఫ్ఎంపిబి వారు ఆరాధన కొనసాగించారు. తర్వాత దినాలలో శ్రీ బీర్ సింగ్ గారి ఇంటి వద్ద స్థలం ఇరుకు అవ్వడంతో, శ్రీ మోహన్ ముండా గారు తన స్థలాన్ని ఆరాధనకు సమర్పించుకున్నారు. 1993లో అక్కడ ఒక పూరి గుడిసె చర్చిని నిర్మించడం జరిగింది, అలా 2009 వరకు పూరి గుడిసెలోనే ఆరాధన కొనసాగింది. 2001లో ప్రధాన్ గారి కుమారుడు శ్రీ మహేశ్వర్ ముండా గారు తమ తల్లిని మరణం నుండి పునర్జీవింపజేసినందుకు కృతజ్ఞతగా తమ 20 సెంట్ల స్థలాన్ని దేవునికి సమర్పించు కున్నారు. విశ్వాసుల సంఖ్య 70 కి పైగా ఉండటంతో మోహన్ ముండా గారి స్థలంలో ఉన్న పూరి గుడిసె చర్చి అందరికీ ఇరుకుగా మారింది. దానితో వారు శ్రీ మహేశ్వర్ ముండా గారి స్థలంలో చర్చిని నిర్మించాలని అనుకున్నారు. దానితో 2011లో ఒక మాదిరి పక్కా చర్చిని నిర్మించి దైవ మహిమార్థం ప్రతిష్ఠించడం జరిగింది. చనిపోయిన తన తల్లిని పునర్జీవింపజేసిన దేవునికి కృతజ్ఞతగా శ్రీ ప్రధానముండా గారి కుమారుడైన శ్రీ మహేశ్వర్ ముండా గారు తమ 20 సెంట్ల స్థలాన్ని చర్చి నిర్మాణానికి విరాళంగా ఇచ్చారు.

## సంఘము- సమాజము

ఒరియా సంఘంలో- ఒరియా, బలిసాహి, పురుణ పాణి, కలియాపాని, పితానాలి, దిమిరియా, జట గ్రామాలకు చెందిన ప్రజలు విశ్వాసులుగా ఉంటున్నారు. వీరందరూ "హో" ప్రజా సమూహానికి చెందినవారు.

## చర్చి నిర్మాణం

2010 ఏప్రిల్ 25వ తారీఖున చర్చి నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఇది కొద్దిపాటి పక్కా చర్చి. ఈ చర్చి నిర్మాణ సమయంలో ఎటువంటి అవరోధాలూ ఎదురవ్వలేదు. ఒరియా చర్చి, స్థానికుల విరాళాలతోనే పూర్తిగా నిర్మించబడింది. ఈ చర్చి నిర్మాణం కోసం కొంతమంది కలపను మరి కొంతమంది టైల్స్‌ను ఇవ్వగా, కొంతమంది 1000/-, 2000/- రూపాయలు విరాళాలుగా సమర్పించుకున్నారు. విశ్వాసులు ఎంతో కష్టపడి ఈ చర్చిని తామే నిర్మించుకున్నారు. వారు, దగ్గర్లోని అడవి నుండి కలపను తీసుకువచ్చి దూలాలని నిర్మించారు. శ్రీ రామో, శ్రీ భీమో గార్లు ఈ చర్చి నిర్మాణానికి మేస్త్రీలుగా వ్యవహరించారు. 2010 డిసెంబర్ 5వ తారీఖున ఈ చర్చి దూలాలలో ఒకటి విరిగిపోగా, కొత్తగా మరో 3 దూలాలతో మందిరాన్ని పటిష్టం చేయటం జరిగింది. ఈ చర్చికి అవసరమైన ద్వారాలు, కిటికీలను నిర్మించడానికి మన మిషనరీ భార్య శ్రీమతి సుసుమ గారు 3000/- రూపాయలను విరాళంగా ఇచ్చారు. ఒరియా చర్చిని మధ్యాహ్నం 12:30 గంటలకు ఫీల్డ్ మిషనరీ రెవ హర మోహన్ గారు దైవ మహిమార్థం ప్రతిష్టించారు.

## ఒరియా సంఘంలో జరిగిన ముఖ్యమైన ఘట్టాలు, అద్భుతాలు

1986వ సంవత్సరంలో ఒరియా సంఘ మొట్టమొదటి విశ్వాసి శ్రీ బీర్ సింగ్ గారి 20 సంవత్సరాల కుమార్తె కడుపులో కణిత కారణంగా చనిపోయింది. ఆమె భూస్థాపనకు గ్రామంలోని ఏ ఒక్కరూ సహాయం చేయలేదు. దీనితో విసిగిపోయిన బీర్ సింగ్ గారు తన పూర్వ విశ్వాసంలోకి తిరిగి వెళ్లాలని నిర్ణయించుకున్నారు దానికి కుమారుడైన సోమనాథ్ గారు కూడా సహకారం తెలిపారు. అయితే బీర్ సింగ్ గారి భార్య సునాయి ముండా గారు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. దానితో ఆమెను ఊరు నుండి వెలివేయడం జరిగింది. దానితో ఆమె ఊరు బయట ఒక చిన్న గుడిసె వేసుకుని క్రైస్తవ జీవితం జీవించడం ప్రారంభించింది.

**మొట్టమొదటి విశ్వాసి శ్రీమతి సునాయి బీర్ సింగ్ ముండా.**

జిలి గ్రామానికి చెందిన అనుభవ ముండా అనే మహిళకు తీవ్రమైన వాంతులు విరోచనాలయ్యాయి. స్వస్థత కొరకు తమ బంధువులైన కొంతమంది మాంత్రికుల వద్దకు వెళ్లినా ఆమెకు స్వస్థత కలగలేదు. అప్పుడు ఆమె భర్తకు ఒరియా గ్రామంలో ఉన్న విశ్వాసులు సోమముండా గారు జ్ఞాపకం వచ్చారు. మన విశ్వాసులు 1991 డిసెంబర్ 16వ తారీఖున ఉదయం ఆమె స్వస్థత కొరకు ప్రార్థించగా దేవుడు ఆమెను స్వస్థత పొందింది.

## సంఘ కార్యక్రమాలు ఇతర వివరాలు

ఒరియా సంఘంలో పరిచర్య చేసిన మిషనరీలు: శ్రీ ఫ్రెడ్రిక్ సత్య శామ్యూల్ గారు, శ్రీ రూబెన్ శామ్యూల్ గారు, శ్రీ కె ఫ్రాన్సిస్ గారు, శ్రీ కరుణాకరన్ గారు, శ్రీ అశోక్ నాయక్ గారు, శ్రీ హరమోహన్ గారు, శ్రీ సమరేంద్ర సింగ్ గార్లు. ఒరియా సంఘంలో పరిచర్య చేసిన స్థానిక సువార్తికులు- శ్రీ సోమ ముండా గారు, సంఘ పెద్ద శ్రీ మహేశ్వర్ ముండా గార్లు.

### సంఘ కమిటీ

ఒరియా సంఘ కమిటీలో కార్యదర్శులుగా శ్రీ మహేశ్వర్ ముండా, రాముముండా గార్లు; కోశాధికారులుగా సోమనాథ్ ముండా, భీమ ముండా గార్లు వ్యవహరిస్తున్నారు. ఈ కమిటీ సభ్యులందరూ ప్రతీ మూడు నెలలకు ఒకసారి కలుసుకుని సంఘ కార్యక్రమాల గురించి విశ్లేషిస్తారు. ఈ కమిటీ పదవీకాలం 3 సంవత్సరాలు. ఈ కమిటీ ఎంపిక ఆయా విశ్వాసుల పేర్లు చదివినప్పుడు సంఘంలో వ్యక్తులు చేతులు ఎత్తడం ద్వారా నిర్ణయించబడుతుంది. ఈ కమిటీ, ఔట్రీచ్ పరిచర్య విశ్వాసుల ఆధ్యాత్మిక ఎదుగుదల, సంఘ సంబంధిత విషయాల గురించి చర్చించి నిర్ణయాలు తీసుకుంటారు. ఈ కమిటీ వారు, ఔట్రీచ్ పరిచర్య, విశ్వాసులు ఆధ్యాత్మిక ఎదుగుదల, సంఘానికి సంబంధించిన విధానం గురించి చర్చించి నిర్ణయాలు తీసుకుంటారు. ఒరియా గ్రామానికి చెందిన సోమముండా గారు ఎఫ్.ఎంపిబి స్థానిక సువార్తికునిగా కూడా పరిచర్య చేశారు.

### ఔట్రీచ్ పరిచర్య

ప్రతీ నెలలో ఒకసారి ఒరియా సంఘ పెద్ద, మొట్టమొదటి విశ్వాసి శ్రీ మహేశ్వర్ ముండా, శ్రీమతి సునాయి ముండా గార్లు ఔట్రీచ్ పరిచర్యకై వెళ్తారు. వీరు ఇప్పటివరకు దెమీరియా, జట, తెంతెయ్యాలి, బరా దష్త గ్రామాలలో ఔట్రీచ్ పరిచర్య చేశారు. వీరు ఆయా గ్రామాలకు వెళ్ళినప్పుడు, సమస్యలతో చిక్కుకుని ఉన్న అక్కడి వారికి సువార్త అందించి, వ్యాధిగ్రస్తుల కోసం ప్రార్థనలు చేస్తారు. వీరి ఔట్రీచ్ పరిచర్య కారణంగా బరదవ్తలో ఒక సంఘం స్థాపించబడింది. ఒరియా విశ్వాసులు తమ బంధుమిత్రులతో సువార్త పంచుకుంటారు. తద్వారా ఇప్పటివరకు ఆయా బంధు మిత్రుల బృందాల్లో 18 ఆరాధన బృందాలు ఏర్పడ్డాయి. దేవునికే మహిమ చెల్లును గాక!

# జీవితాన్ని మార్చే మిషను అనుభవం



2024 అక్టోబర్ 30 నుండి నవంబర్ 4 వరకు జార్ఖండ్, ఒరిస్సా రాష్ట్రాల్లోని మిషన్ సందర్శించడానికి హైదరాబాద్ ఎఫ్ఎంపిబి కుటుంబానికి చెందిన 11 మందిమి బయలుదేరాం. నవంబర్ 3వ తారీఖున కోదమ్దిహ్ చర్చి ప్రతిష్టాపనా కార్యక్రమంలో హాజరయ్యే ఆధిక్యతను దేవుడు మాకనుగ్రహించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి 300 నుండి 400 మంది విశ్వాసులు హాజరై దేవుని స్తుతిస్తూ, ఘనపరిచారు. ఆ కార్యక్రమంలో పాల్గొనటం మాకెంతో ఆశీర్వాదకరమయ్యింది. ఆ మారుమూల ప్రాంతానికి ప్రయాణించడానికి మాకు సుమారుగా 4 గంటల సమయం పట్టింది, అయినప్పటికీ ఆ ప్రయాణం మాకు ఎంతో అసాధారణ అనుభవాన్ని అందించింది. దైవ రాజ్య విస్తరణలో మైలురాయి వంటి ఈ ప్రతిష్టాపనా కార్యక్రమంలో భాగస్వాములయ్యేందుకు దేవుడు మాకు ఇచ్చిన అవకాశాన్ని బట్టి దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తున్నాం. మమ్మల్ని కలిసిన మిషనరీల జీవితాలు మమ్మల్ని ఎంతగానో కదిలించివేశాయి. వారిలో అనేకమంది 30 నుండి 60 గ్రామాలను సందర్శిస్తూ, కొత్త భాషలు నేర్చుకుంటూ, సవాళ్లతో నిండిన అక్కడి వాతావరణాన్ని, హింసను, విద్వేషాల ను భరిస్తూ ఆ మారుమూల ప్రాంతాల్లో అవిశ్రాంతికంగా పరిచర్య చేస్తున్నారు. ఇంతటి శ్రమని ఓరుస్తూ విశ్వాసంలో స్థిరంగా నిలబడుతూ వారు మాకు చేసిన ఏకైక విన్నపం– "మా కొరకు ప్రార్థిస్తూ, తెలంగాణలో పరిచర్య చేయడానికి మిషనరీలని పంపించండి" అని మాత్రమే.

ఈ మాటలు మా హృదయాన్ని కదిలించి వేశాయి. గొప్ప గొప్ప శాస్త్రవేత్తలు, వ్యాపారవేత్తలు, ఇంజనీర్లు, డాక్టర్లు మరియు ఇతర వృత్తి నిపుణులని తయారు చేసే రాష్ట్రంగా తెలంగాణకు పేరుంది. అయితే అక్కడ మిషనరీల కొరత ఎంతగానో ఉంది. మన నగరాలు, పెద్దపెద్ద చర్చిలు గొప్ప సంఖ్యలో భక్తులను కలిగి ఉంటాయి. అయినప్పటికీ ఇన్ని సంవత్సరాలలో ఈ మిషన్ ఫీల్డ్‌లలో పరిచర్య చేయడానికి ఒక్క మిషనరీని సైతం పంపలేని అతిదీన వాస్తవికతలో మనం నిద్రిస్తున్నాం. వీరి అవసరాలను బట్టి నా హృదయం ఎంతగానో ద్రవించింది. ఇక మనం ఎన్నడూ నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదనే తీవ్ర దోషారోపణ,వెలిగింపు ఈ మిషను ఫీల్డ్‌ల సందర్శన ద్వారా నాకు కలిగింది. ఈ మిషను ఫీల్డ్‌ల సందర్శన నన్ను ఎంతో మార్చివేసింది. మిషను ఫీల్డ్‌లు కోత పంటతో నిండి ఉన్నాయి, మిషనరీల అవసరత ఎంతో తీవ్రంగా ఉంది. ఈ మిషను ఫీల్డ్‌ల కోసం ప్రార్థించడానికి, వీటి సంబంధిత అవసరాల గురించి అనేకులను వెలిగింపచేయాలనే నిబద్ధతాయుత నిర్ణయాన్ని మేమందరం ఉమ్మడిగా తీసుకున్నాం.

సువార్త చేరని ప్రాంతాల పరిచర్య కోసం, ప్రభువు ఇచ్చిన పిలుపుకు స్పందించే – వెళ్లే – పంపే – గోజాడే తరంగా మనం ఉందాం. ప్రభువు ఇచ్చిన గొప్ప ఆజ్ఞని, ఒక ఎంపిక లాగా చూడకుండా ఆజ్ఞగానే పాటిద్దాం. దేవుని రాజ్య విస్తరణ కోసం మన విశ్వాసాన్ని పెంపొందించుకుంటూ దేశమంతటా మార్పు తీసుకువద్దాం. ప్రార్థన, సహాయ సహకారాలు మరియు క్రియల ద్వారా మిషనులలో పాల్గొందాం.

– ఎఫ్ఎంపిబి కుటుంబం, సికింద్రాబాద్




ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**

కొంకా గిరిబాబు, గిన్ సామ్, మీనుగ అదెప్ప మాథ్యూ
శ్రీమతి సరిత పాల్ చౌదరి రాజేష్, హెబెల్ హెబ్రోన్

# జమ్మూ కాశ్మీర్

## నౌషేరా

### షేక్ సుభానీ & ఎమి బ్యాక్యా

డాంగ్రీ ప్రాంతంలో బాధ్యతలు స్వీకరించి పరిచర్యలో పాల్గొంటున్న సోమి కుటుంబంను బట్టి. బస్సు ప్రమాదనం నుండి మనోహర్‌కు ప్రభువు రక్షణను బట్టి. మద్యానికి బానిసైన సోను, తన భార్య యొక్క హృదయపూర్వక ప్రార్థనల ఫలితంగా తన చెడు అలవాటును విడిచిపెట్టగలిగాడు.

కెనీత్ మరియు బెరారి గ్రామాలలో కొత్త విశ్వాసులు వారి విశ్వాసంలో వృద్ధి చెందడానికి. సాక్షి బెన్ నిశ్చితార్థ సమయంలో నెలకొన్న గందరగోళాలను పరిష్కరించేందుకు. ఆర్మీ రిక్రూట్‌మెంట్ పరీక్షల్లో ఫెయిల్యూర్‌ను ఎదుర్కొన్న కమల్ మరియు రాహుల్ తిరిగి మళ్ళీ ప్రయత్నించునట్లు. సియాల్ మరియు కహీ సమ్మేళనాల విశ్వాసుల మధ్య ఐక్యత ప్రబలంగా ఉండటానికి. క్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకొంటూ స్థిరంగా నిలిచియుండేటట్లు.

## సాంబ

### అయ్యనార్ & మన్‌ప్రీత్ కౌర్

సియాదా మరియు పత్యారి గ్రామాలలో కొత్త పరిచయాలను బట్టి. రెక్క గ్రామంలో నివసిస్తున్న వలస కార్మికులు సువార్తను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నందుకు. కూచ్ మరియు సక్‌ముంగి గ్రామ చర్చి పెద్దలు పరిచర్యకు మద్దతు ఇస్తున్నాందుకు. బైబిల్ స్టడీ గ్రూపులు, మహిళా సంఘాలు ఏర్పడ్డాయి.

హీరానగర్, పొంగల్ మరియు రాజ్‌పురా గ్రామాలలో సువార్త ప్రకటన కొరకు. మగేసా మరియు రాజ్‌పుత్‌ల ప్రజా సమూహాలలో సువార్త పట్ల మంచి గ్రహింపు కోసం. పరిచర్య బాగా సాగుతున్న కూచ్ ప్రాంతంలో క్రైస్తవ విశ్వాసాన్ని హింసించేవారిని ప్రభువు తాకడం కోసం. బల్వీర్ మరియు అను దురాత్మ బానిసత్వం నుండి విముక్తి పొందడం కోసం.

# హిమాచల్ ప్రదేశ

## నెర్వా

### ఇమ్మాన్యుయేల్ ఎస్ & సంగీత జెసింత

ఇద్దరు వ్యక్తులు యేసును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. రెండు కొత్త గ్రామాలలో మొదటిసారిగా సువార్త ప్రకటించబడింది. బంగల్ గ్రామంలో గ్రామస్తుల వ్యతిరేకతతో ముందుగా ఆగి పోయిన ఆరాధన కార్యక్రమాలు ప్రభువు దయతో మళ్ళీ ప్రారంభమయ్యాయి.

దుంగలాజ్ మరియు థైరా సమ్మేళనాలకు గ్రామస్తులు విధించిన ఆంక్షల మధ్య విశ్వాసులు ధైర్యంగా ఉండేందుకు మరియు వారి విశ్వాసంలో స్థిరంగా ఉండేందుకు. బెంగాల్, బరాను మరియు అట్టల్ చర్చిలు హింసల మధ్య విశ్వాసులు స్థిరంగా ఉండటానికి. కొత్త గ్రామాలైన సొప్పల్, జికినిపాల్ మరియు గుప్పిలను సువార్తతో చేరుకోవడానికి.




**పుట్టిన రోజు**

శ్రీమతి మెకలై చెల్వి ప్రభహర్, నాథన్ కుమార్ బెబర్త,
శ్రీమతి మహలె యెమన్‌బెన్ భంగ్‌సింగ్,
మున్నా మొహిందియర్,
రౌత్ సుభాష్‌భాయ్ లహ్నుభాయ్, ఉపదేష్ కుమార్

## రెకాంగ్‌పియో

### శంకర్ ఎ & రూత్ మేరీ

బగదూర్ క్రీస్తును నిజమైన సజీవ దేవుడు మరియు రక్షకుడిగా బహిరంగంగా ఒప్పుకున్నాడు. రెండు కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. విదేశాల్లో నర్సింగ్ ఉద్యోగం సంపాదించిన రుమాన్‌సింగ్ కుమార్తె రీత్‌ను బట్టి. వాహన ప్రమాదంలో తృటిలో తప్పించుకున్న ప్రకాష్. మహిళా సమ్మేళనం, వృద్ధుల శిక్షణ సభలు విజయవంతంగా జరిగాయి.

తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి సిద్ధమవుతున్న అర్జున్, కరమాన్, పూనమ్, అజయ్, రాంపియారి, అను మరియు రాంజీ కోసం. మా మిషనరీకి భూస్వామి మరియు పరిచర్యకు గొప్ప మద్దతుగా నిలిచిన నర్తన్ మృతిచెందగా కుటుంబ సభ్యుల ఓదార్పు కోసం. గుండె జబ్బుతో బాధపడుతున్న బగత్‌చంద్ వైద్యం కోసం. రాబోయే నెలలో అన్ని ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం కోసం.

## రాంపూర్

### దౌజాపావో గైట్ & ఫ్లోరెన్స్ లాంవుంగ్

కట్టు గ్రామాల్లో కొత్తగా 643 మందికి సువార్త ప్రకటించబడింది. ఇండియన్ ఆర్మీలో ఫిజికల్ ట్రైనర్‌గా పనిచేస్తున్న మన నేపాలీ విశ్వాసి తిరు సెలవుల కోసం స్వగ్రామానికి వచ్చినప్పుడు జరిగిన కారు ప్రమాదం నుండి దేవుడు అతని ప్రాణాలను అద్భుతంగా రక్షించాడు. దెయ్యాల బారి నుండి సునీత మ్యాగీ విముక్తి పొందింది. ఐదు సంవత్సరాల తర్వాత చర్చికి తిరిగి వచ్చిన కోపు దేవి ఇంట్లో ప్రార్థనా సమావేశం జరుగుతుంది మరియు వారు చర్చికి రావడం కొనసాగించునట్లు. మూడేళ్ల తర్వాత బ్రియా బిడ్డతో ఆశీర్వదించబడినందుకు.

కోపు దేవి విశ్వాసం పెరగడానికి మరియు కంటి సమస్య నుండి స్వస్థత కొరకు. కాలా దేవి కుమారుడు వేపూర్ ఆత్మీయ ఎదుగుదల కొరకు. కొందరి తప్పుడు మార్గనిర్దేశనం వల్ల చర్చికి రావడం మానేసిన ప్రశిత దేవి తిరిగి చర్చికి వచ్చునట్లు. స్థానిక సువార్తికుడు పరిచర్య కొరకు ప్రార్థిద్దాం.




# పంజాబ్

## అహ్మద్‌ఘర్ మండి

### కృపా రక్షణ & షెకినా

ఇద్దరు వ్యక్తులు క్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకున్నారు. విశ్వాసంతో చేసిన ప్రార్థనలతో, సోనీ బ్యాంక్‌లో ఉద్యోగం సంపాదించింది. రోగిరా చర్చి ప్రార్థనా కూటాలు నిశితంగా పనిచేయడం వల్ల చర్చికి కొత్త వ్యక్తులు రావడం ప్రారంభించారు. మాన్సా గ్రామంలో నిర్వహించిన యువజన పునరుజ్జీవన శిబిరంలో 24 మంది యువకులు పాల్గొన్నారు. సిఖా, షన్వార్, బరుండి మరియు సొగగియాన్ గ్రామాలలో మొదటిసారిగా సువార్త ప్రకటన జరిగింది.

భార్యలను కోల్పోయిన లక్ష్మణ్ మరియు బన్‌సింగ్‌ల దైవిక ఓదార్పు కోసం మరియు భర్తను కోల్పోయిన నీలం బెన్ కోసం. క్రీస్తును అంగీకరించిన విశ్వాసులు భయం కారణంగా సువార్తను పంచుకోలేకపోతున్నందున ప్రభువు వారిని బలపరచునట్లు. చాలా కాలంగా కడుపులో వ్యాధితో బాధపడుతున్న ధర్మేంద్ర సింగ్ వైద్యం కోసం, మా మిషనరీ యొక్క కుమార్తె కీర్తన ముఖంపై కనిపించే తెల్లటి మచ్చలకు వైద్యం పొందేందుకు.

## మానస

### డెబ్రతో బిస్వాస్ & మన్నా సింగ్

ముగ్గురు వ్యక్తులు యేసుక్రీస్తును వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. ఏడు కొత్త కుటుంబాలు ఆరాధనకు హాజరవుతున్నాయి. నాల్గవ వార్షిక మేళాకు హాజరైన 800 మందికి పైగా విశ్వాసులలతోపాటు 150 మంది కొత్తవారు హాజరయ్యారు. ప్రమాదవశాత్తు ఆరు నెలలుగా కాలు చచ్చుబడిపోయి, ఇనుప రాడ్ సహాయంతో ఆరాధనకు హాజరవుతున్న శాంతి సింగ్‌కు దేవుని సహాయన్ని బట్టి.

ప్రణాళికాబద్ధమైన ఔట్రీచ్ పరిచర్య ఎటువంటి ఆటంకాలు లేకుండా కొనసాగడానికి. లడిసింగ్, సుమిత్ సింగ్, మంజిత్ సింగ్, గులాబ్ సింగ్, జ్యోతికౌర్, అన్మోల్ సింగ్, కుల్దీప్ సింగ్, జీవన్ కుమార్, పాల్ దేవ్ సింగ్, ఖాకీ కౌర్, ప్రీత్ కౌర్ మరియు బిట్టు సింగ్ కోసం వివాహాల కొరకు. అంగ్రేజ్ సింగ్, సంషేర్ సింగ్ మరియు సుజిత్ సింగ్ కుటుంబాలు శాంతియుతంగా జీవించాలి.




### పుట్టిన రోజు

శ్రీమతి ఐవి మార్గరెట్ నికోల్సన్,
శ్రీమతి బగియం కోర్నేలియు, ఫుంసోంచిన్,
లాల్ కిషోర్ ముర్ము

## భటిండా

### సంజీబ్ ఆనంద్ & ప్రస్తుత

ఇద్దరు వ్యక్తులు యేసును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. కుట్టి వలక్కలన్ మరియు మడికలన్ గ్రామాల్లో జీసస్ ఫిల్మ్ ప్రదర్శించబడింది. మౌర్ మండి, బుచో మండి, భాయ్ రూపా మరియు మండి కలాన్ ప్రాంతాలలో టీనేజర్ల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. దురాత్మ బారి నుండి సరన్జిత్ కౌర్ విడుదల పొందింది.

చాలామంది యౌవనులు పూర్తికాల పరిచర్యకు వచ్చునట్లు. భాయ్ రూపా చర్చి వద్ద కాంపౌండ్ వాల్‌ను పూర్తి చేయడం మరియు బుచ్చో మండి చర్చిలో ఫ్లోర్ మరియు ఎన్‌క్లోజర్ పనులను అతి త్వరలో పూర్తి చేయడం కొరకు. మానసిక వ్యాధితో బాధపడుతున్న లగ్నంసింగ్ కోలుకోవాలని, పక్షవాతంతో బాధపడుతున్న మోనిసింగ్ స్వస్థత కొరకు.

## నిహాల్‌సింగ్‌వాలా / బాఘపూర్ణ

### శివశంకరన్ & మెర్సీ ఎలిజబెత్

మూడు చోట్ల జరిగిన రాత్రి సమావేశాలు. నివియ గ్రామంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఔట్ రీచ్ పరిచర్యను బట్టి. ప్రభువు దయతో ఆదివారం ఆరాధన ఎలాంటి ఆటంకాలు లేకుండా జరుగుతున్నది. 12 గ్రామాలలో జరిగిన ఫాలోఅప్ పరిచర్యను బట్టి.

విశ్వాసంలో వెనుకబడిన వారి కొరకు. సరబ్జిత్ కౌర్ జైలు నుండి విడుదలై కుటుంబంగా యేసుక్రీస్తును అంగీకరించడానికి. సుఖ్వేందర్ కౌర్ మరియు మాన్సీ దురాత్మ బారి నుండి విముక్తి పొందేందుకు. బేబీ గ్రేసికి మాటలు వచ్చునట్లు.

## He stills our spirit

Komal, the son of Gudi Beheb from Jhajeepura village in the Jalaun field of Uttar Pradesh, was mentally ill and violent. He would sometimes run away from home, stabbing and injuring his wife, children, and other family members. The family lived in constant fear of what would happen when he returned home. Gudi Beheb came to Jhajeepura Church and requested our missionary to pray for her son. When the missionary prayed for Komal, God blessed him with complete mental healing. Through this, God also blessed his family, enabling them to start a worship group in their house. To God be the glory!




**పుట్టిన రోజు**

సురేష్ మాల్టో, శ్రీమతి ఇవాంజిలిన్ శ్యాం రాజ్, మనీషా లక్రా, హింగ్నైచోంగ్

# హర్యానా

## బర్వాలా

### మింటు కుటుం & సుభ్రా బాగ్

ఇద్దరు వ్యక్తులు తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకున్నారు. చర్చి పెద్దలు చర్చికి వెళ్లే దారిని శుభ్రం చేసి రాళ్లను తొలగించి చర్చి సరిహద్దులను పటిష్టం చేశారు. గొంతులో కణితి ముదిరిన దశలో ఉన్న పూజా అద్భుతంగా స్వస్థత పొందుకుంది. చాలా కాలంగా టైఫాయిడ్‌తో బాధపడుతున్న పర్వాల గ్రామానికి చెందిన సుశీల స్వస్థతను బట్టి. కాళ్ల నొప్పితో నడవలేని స్థితిలో ఉన్న సబిత స్వస్థతను బట్టి.

ననానియూ గ్రామానికి చెందిన పూనం క్షయవ్యాధి నుండి, కైబీపూర్‌కు చెందిన పోలిబెన్‌ను సాతాను దాడుల నుండి విముక్తి కోసం. కాకర గ్రామానికి చెందిన రవీందర్ తెలియని అనారోగ్యం నుండి వైద్యం కోసం. కైబీపూర్ చర్చి యొక్క వార్షిక కృతజ్ఞత కూడికను ఆనందంగా జరుపుకోవడానికి. రాబోయే యువజన శిబిరంలో అనేక మంది యువకులు పాల్గొనేందుకు. స్త్రీల ప్రార్థనా కూడికలు శక్తివంతంగా పనిచేయడానికి.

## కలన్వాలి

### విజయ కుమార్ & జెబల

90 మంది మొదటిసారిగా సువార్తను విన్నారు. 60 మందికి సువార్త కరపత్రాలు పంపిణీ చేయబడ్డాయి. జీసస్ ఫిల్మ్ ద్వారా రెండు ప్రదేశాలలో, జీప్ బృందం ద్వారా సువార్త ప్రకటించడానికి మరియు మూడు కొత్త పరిచయాలను పొందడానికి దేవుడు మాకు సహాయం చేసాడు మరియు రెండు స్థానాల్లో ఔట్రీచ్ పరిచర్య జరిగింది. ఈ ఫీల్డ్‌లో నిర్వహించిన విబిఎస్‌లో 42 మంది చిన్నారులు, ఎనిమిది మంది పెద్దలు ఆశీర్వదించబడ్డారు. గుగన్ వలి గ్రామానికి చెందిన భమ్మి కుటుంబంలో విశ్వాసం నుండి వైదొలిగిన వారు తిరిగి చర్చి ఆరాధనలో పాల్గొంటున్నారు. ప్రార్థన ద్వారా ఉపశమనం పొందాలని డిప్రెషన్‌తో బాధపడుతున్న జక్కల్ వలీ గ్రామానికి చెందిన సుపాల్ కౌర్ ప్రభువును ఆరాధిస్తున్నది.

జలాలనా, చకేరియన్ మరియు జగ్మల్‌వలి గ్రామాల ప్రజలు తమ విశ్వాసాన్ని అడ్డంకులు లేకుండా ప్రకటించాలని. సిరుష గ్రామానికి చెందిన కొత్త పరిచయమైన ఇక్బాల్ కౌర్ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్నందున ప్రభువు ఆమెను స్వస్థపరచునట్లు. పనితల చర్చి కమిటీ మరియు కలన్వాలి చర్చి కమిటీలో కొత్తగా చేరిన సభ్యులు ఫలవంతమైన జీవితాలను గడపడానికి మరియు ఆధ్యాత్మిక ఎదుగుదల కొరకు.




## పుట్టిన రోజు

జె.బి. జెన్నిస్

# నిష్పత్తి

## కార్తికేయ & జయంతి ఎం

225 మందికి సువార్త ప్రకటించబడింది. ఒకరు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. కొత్తగా నాలుగు మహిళా ప్రార్థనా బృందాలు మరియు ఒక పిల్లల ప్రార్థన బృందం ప్రారంభించబడింది. ఐదేళ్ల తర్వాత రమేష్ కుటుంబాన్ని దేవుడు బిడ్డను అనుగ్రహించాడు.

సువార్త ప్రకటనలో అందరూ పాల్గొనునట్లు. మన్నా మరియు కోమల్ దురాత్మబారి నుండి విడుదల కొరకు. దేవుడు సౌందర్య మంద్రకు బిడ్డను అనుగ్రహించునట్లు.

# తోషం

## అజయ్ బర్డే

రెండు కొత్త గ్రామాలలో 30 మందికి సువార్త ప్రకటించాము. చర్చిలోని యువత సువార్త పరిచర్యలో పాల్గొంటున్నారు. ప్రవీణ్‌కి మూర్ఛ వ్యాధి నుండి దేవుడు అందించిన స్వస్థతను బట్టి స్తుతించండి.

చర్చిలోని యువత మంచి భవిష్యత్తును కలిగి ఉండటానికి మరియు ఆత్మీయ ఎదుగుదల కొరకు. ఆరాధన కోసం నవేమ్మళనాలలో చేరడం కష్టంగా భావించే విశ్వాసుల కోసం ఒక చర్చి నిర్మించబడాలి. విజో దేవిని స్ట్రోక్ నుండి కోలుకునేటట్లు.

# ఫతేహాబాద్

## డేవిడ్ & జెబ గ్రేస్

ముగ్గురు తమ విశ్వాసాన్ని ప్రకటించారు. సువార్త విన్నందుకు 230. మల్చీతో దెయ్యాల బారినుండి విముక్తి పొందాడు. భాటియా కాలనీ ప్రేయర్ గ్రూప్ ద్వారా రెండు కుటుంబాలు యేసును విశ్వసించడం ప్రారంభించాయి. చర్చి ఫ్లోరింగ్ పని కోసం దబార్ ఆరాధన బృందం వారు ముందుకు వచ్చారు.

మచిర గ్రామానికి చెందిన సుభాష్ సోదరి కుటుంబం యేసును తమ ప్రభువుగా అంగీకరించునట్లు. మట్టన గ్రామం మరియు చుట్టుపక్కల గ్రామాలలో సువార్త ప్రకటన కొరకు.

# జీవన్ నగర్

## అలియాకిం జెనా & దీపికా రేఖ

రింబీ, షానో మరియు ప్రీత్ కౌర్ 11 రోజుల పాటు ఉపవాస ప్రార్థన ఫలితంగా ప్రభువు రింబీ సోదరుడు జెగా సింగ్‌ను మద్యపాన వ్యసనం నుండి అద్భుతంగా విడిపించాడు. ప్రమాదవశాత్తు గాయమై పనికి వెళ్ళలేకపోయిన బల్దేవ్‌సింగ్, మన స్థానిక సువార్తికుడు అతని కోసం ప్రార్థించడంతో అద్భుతంగా స్వస్థత పొంది తిరిగి పనిలో చేరగలిగాడు.

ఆరాధనకు హాజరు కాకుండా ఉంటున్న సంధు నగర్ విశ్వాసులు క్రమం తప్పకుండా చర్చి ఆరాధనకు హాజరు కాగలుగునట్లు. సత్సంగ్ మీటింగ్, నైట్ మీటింగ్, బైబిల్ క్లాసులు, ఫిల్మ్ మినిస్ట్రీ మరియు చిన్న ప్రార్థన సమూహాలు సజావుగా నడవడానికి. కిడ్నీ స్టోన్ నుండి 12 ఏళ్ల యువరాజ్ కోలుకునేటట్లు.




పుట్టిన రోజు
రామేశ్వర్ దయాల్ నిర్మల్

# రాజస్థాన్

## హనుమాన్‌ఘర్

### ముదావత్తు రాజు నాయక్ & భూక్యా ఝాన్సీ బాయి

ఇద్దరు వ్యక్తులు క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. కుంజా గ్రామంలోని చర్చి సిల్వర్ జూబ్లీ వేడుకలు ఆనందోత్సాహాలతో నిర్వహించగా వేలాది మంది ప్రజలు పాల్గొని ప్రభువును స్తుతించారు. ఉద్యోగం వెతుక్కుంటూ ముంబయి వెళ్లిన రాజ్‌కుమార్, మోసపోయి డబ్బు మొత్తం పోగొట్టుకున్నప్పటికీ క్షేమంగా తిరిగి ఇంటికి చేరుకున్నాడు. విషపూరిత పాము కాటు నుండి అద్భుతంగా రక్షించబడిన కర్నాల్. ప్రార్థనల కారణంగా ప్రభువు సోనూకి కొత్త ఇంటిని నిర్మించుకునేలా సహాయం చేశాడు.

రేణుకౌర్ తన ఊపిరితిత్తులలోని వ్యాధి నుండి స్వస్థత పొందాలని. అశోక్ కుమార్ మరియు అతని కుటుంబ సభ్యులు తరచుగా అనారోగ్యంతో బాధపడుతున్నందున ప్రభువును స్వస్థతను అనుభవించునట్లు. తన కుటుంబ సభ్యులతో తరచూ గొడవపడే లక్వీర్ సింగ్ సామరస్యపూర్వకమైన జీవితాన్ని గడపడానికి. మల్గీత్ సింగ్ తన భార్య నుండి విడిపోయిన తర్వాత మద్యానికి బానిసయ్యాడు, ముఖ్యంగా ఈ చెడు అలవాటును విడిచిపెట్టునట్లు.

## ఖేర్వాడ

### కెనోజ్ స్టాన్లీ & శాంతిని, దేబాషిష్ హెబ్రోం & షిఫాలీ

గత నెలలో 31 మంది వ్యక్తులు యేసుక్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. సాతాను దాడికి గురై స్వరం మరియు దృష్టిని కోల్పోయిన గీతా బెన్‌ను ప్రభువు అద్భుతంగా స్వస్థపరిచారు. చూపు కోల్పోయిన 20 ఏళ్ల నీరజ్ ఓడపోడా చర్చికి రావడం ప్రారంభించగా మెల్లగా చూపు తిరిగి పొందుతున్నాడు. పక్షవాతం నుండి నెమ్మదిగా కోలుకుంటున్న గాంధీ థామర్.

కాలేయంలో కణితితో బాధపడుతున్న లక్ష్మి, గుండె జబ్బుతో బాధపడుతున్న కాలు మరియు మగ్గి మరియు మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న కల్పేష్ మరియు అశ్విన్‌ల వైద్యం కోసం. గత 12 సంవత్సరాలుగా తన వైవాహిక జీవితంలో బిడ్డ కోసం ప్రార్థిస్తున్న మాలాబెన్ ప్రార్థనను ప్రభువు ఆలకించునట్లు. గొంతులో కణితితో బాధపడుతూ, సరిగ్గా తినలేకపోతున్న శంకర్ కొరకు. రాబోయే శిక్షణ శిబిరాలు, మహిళా సమ్మేళనాలు, విబిఎస్ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడాలి.




ఉపవాస
ప్రార్థన దినం

# ఢిల్లీ

## పట్పార్‌గంజ్

### జాన్ డేవిడ్సన్ & ఎస్తేర్ జి

సువార్త 25 మందికి బోధించబడింది. యువకుల కోసం నిర్వహించిన ఏడు బైబిల్ తరగతులు. త్రిలోక్‌పురిలో రెండు కొత్త పరిచయాలు ఏర్పడ్డాయి. యువకుల కోసం నిర్వహిస్తున్న రెండు రోజుల శిబిరాన్ని బట్టి. నీలం కుటుంబం సంఘానికి తిరిగి వచ్చింది. మూడు రోజులపాటు జరిగిన కన్వెన్షన్ సమావేశం మరియు 8వ చర్చి వార్షికోత్సవాన్ని బట్టి స్తుతించండి.

విశ్వాసులైన స్త్రీలు తమ ప్రజలకు సువార్తను ప్రకటించునట్లు. సోనాలి మరియు సునీత కుటుంబం తరచుగా చర్చి ప్రార్థనలకు హాజరవునట్లు. దురాత్మ బారి నుండి జ్యోతి విముక్తి కొరకు. సిర్తాజీ అనే జాతకుడు క్రీస్తును తెలుసుకోవటానికి మరియు అంగీకరించడానికి. యేసును తమ రక్షకుడిగా అంగీకరించడానికి. క్రీస్తు కోసం తమ సొంత ప్రజలను చేరుకోవడానికి స్థానిక సువార్తికుని కుటుంబం కొరకు.

# ఉత్తరాఖండ్

## దినేష్‌పూర్

### శివ కుమార్ & సుశీల మరక్

రెండు కొత్త గ్రామాలలో సువార్త విన్న 120 మంది. రాజ్‌రాణి గుండె జబ్బు నుండి కోలుకుంది. పెను ప్రమాదంలో అకిల్, అతని భార్య మచిల ప్రాణాలతో బయటపడ్డారు. పని కోసం రాజస్థాన్‌కు వలస వెళ్లిన బబ్లూ మరియు అనార్కలి కుటుంబం క్షేమంగా తిరిగి వచ్చారు.

కొత్తగా పరిచయమైన దిమిరి గ్రామానికి చెందిన సీమా శ్వాసకోశ సమస్య నుండి స్వస్థత కొరకు. కమర్ గ్రామానికి చెందిన రాధికకు పెళ్లయి ఏడేళ్లయినా పిల్లలు పుట్టడం లేదని అత్తమామలు కొడుతున్నందుకు దేవుని ఆమెను కనికరించునట్లు. ప్రమాదం కారణంగా ముఖానికి గాయాలైన బర్బ్‌జ్ గ్రామానికి చెందిన ధరమ్ పాల్ కోసం.




## కిచ్చా

### బిభాపానీ & బితికా నాయక్

80 మంది వ్యక్తులు కొత్త నిబంధనలను ఉత్సాహంగా పొందారు. నదేల్వా గ్రామానికి చెందిన అమ్మన్ ప్రార్థన కోసం తన ఇంటిని తెరిచినందుకు. పూరన్ ఇంట్లో జరిగిన సత్సంగ్ సభ. కొమురోవ్ గ్రామంలో ప్రార్థన కోసం గుమిగూడే పది మంది. చాలా రోజులు ఏమి తినకుండా ఉండిన గురునామ్ సింగ్ యొక్క గేదె అతను ప్రార్థన చేసినప్పుడు ఆశ్చర్యకరంగా ప్రభువు అద్భుత కార్యం చేశాడు.

బోడోలి, సజన, న్యూ మంగళ్, లాల్‌పూర్, కిసాన్ పురా, బోడోరి, ప్రదాపూర్, కిచ్చా, సుమోలిన్, దొరడం, సాదిపురి, నేపాలీ కాలనీ మొదలైన గ్రామాలలో సువార్త ప్రకటన కొరకు. ఆకాష్ క్రీస్తుని అంగీకరించునట్లు. సువార్త ప్రకటనకు వ్యతిరేకంగా గురుద్వారా నుండి వచ్చే ఒత్తిళ్లు ఆగిపోవునట్లు, ఆరాధన ప్రారంభించడానికి అనువైన స్థలం కోసం.

# ఉత్తర ప్రదేశ్

## హసేరన్

### సురేష్ మాల్టో & ప్రేమలత మాల్టో

ద్విచక్ర వాహనం ప్రమాదం నుండి సత్యం మరియు అతని భార్య జ్ఞానమతి అద్భుతంగా రక్షించబడ్డారు. రక్కన్‌పురాకు చెందిన అమన్‌కుమార్ ప్రార్థనల ద్వారా అనారోగ్యం నుండి స్వస్థత పొందుకుంది. మద్యానికి బానిసైన ప్రదీప్ తన భార్య ప్రార్థనల ఫలితంగా తన చెడు అలవాటును విడిచిపెట్టాడు. కుటుంబ సమేతంగా ఇప్పుడు చర్చికి హాజరవుతున్నారు.

కనికాపూర్, పినోరా, పర్గాసి, గువార్‌పూర్, హరికపూర్, సప్పా గ్రామాల సమ్మేళనాల ఆధ్యాత్మిక వృద్ధి కోసం. విశ్వాసుల మధ్య ఉన్న కుల వివక్ష సమసిపోవునట్లు. తమ ఆధ్యాత్మిక జీవితంలో స్తబ్దుగా ఉన్న మోటగుర్వ మరియు రోహిణి చర్చిల సమ్మేళనాల వలన తిరిగి వారు నూతన బలం పుంజుకునేటట్లు. వెనుదిరిగిన విశ్వాసులు పశ్చాత్తాపంతో తిరిగి ప్రభువునందు విశ్వాసముంచుటకు. సర్వేష్, రాంబాబు మధ్య వ్యసనం నుంచి విడిపించబడేందుకు.




### పుట్టిన రోజు

ఎస్. జాషువా చిన్నదుర్తై, సంజీబ్ ఆనంద్, పౌలస్ బర్గో, సెల్వం తవమణి, శ్రీమతి హోజం హిజం, జె. శాంతకుమార్

## జలౌన్

### గవిత్ రాకేష్ & ఇర్గార్ రేష్మా

3గురు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. 5 బైబిళ్లు మరియు 10 కొత్త నిబంధనలు అందించబడ్డాయి. మొంగిరాల్ అనే గ్రామంలో కొత్తగా ప్రారంభించిన ప్రార్థన సమూహం కూడిక. రాంపుర సబ్ ఫీల్డ్‌లో పరిచర్య అభివృద్ధి చెందుతుంది.

ప్రభువునంగీకరించిన ముగ్గురు ఆత్మీయ ఎదుగుదల కొరకు. కొత్త గ్రామాలలో సువార్త ప్రకటనకు అనుకూలత కొరకు. జగత్ కాలేయం యొక్క వాపు నుండి స్వస్థత కొరకు. నరేంద్ర కుటుంబంలో శాంతి కొరకు.

## సికంద్రా

### పచియాభాయ్ & సవితాబెన్

దాదాపు 140 మంది మొదటిసారిగా సువార్త విన్నారు, 16 గ్రామాలలో ఫాలోఅప్ పని జరిగింది. హరిహర్‌పూర్, ఖోజా ఫుల్, సైనీపూర్ గ్రామాల్లో నిర్వహించిన మహిళా శిబిరంలో 70 మంది పాల్గొన్నారు. దేవుడు మన విశ్వాసులను క్రైస్తవ వ్యతిరేకతల మధ్య తన రక్షణను ఇచ్చాడు. జబ్ దేవ్, ఇందిరా కుమార్ మరియు సంగీత కుటుంబం క్రీస్తులో ఎదుగుతూ సాక్షులుగా జీవించడానికి ఇష్టపడుతున్నారు.

మహేశ్‌పూర్ గ్రామానికి చెందిన రాంపాల్, జితేంద్ర మరియు ఆకాష్ కుటుంబం రక్షణ కొరకు. కాకురియా, ఇంగువారా మరియు నినోకరాలో కొత్త ఆరాధన సమూహాలను ప్రారంభించే ప్రయత్నాలను దేవుడు ఆశీర్వదించునట్లు. సలాంపూర్ నందు వందు మరియు అలియాపూర్ ఆరాధనకు హాజరైన వారు దేవునికి సాక్షులుగా జీవించండి. శివాని, కాజోల్, నీతూ మరియు శరత్‌కుమార్‌లకు తగిన పనిని దేవుడు ఆశీర్వదించాలని ప్రార్థిద్దాం.

## దేవుడు కన్నీళ్లను చూశాడు

జార్ఖండ్‌లోని అమలాగాచిలో ఉన్న ధరణి బఘర్ గ్రామంలో ప్రార్థనా సమావేశంలో ఒక వృద్ధ తల్లి, కన్నీళ్లతో మా మిషనరీని తన ఇంటిలో ప్రార్థించమని ఆహ్వానించింది. మిషనరీ మరియు ఇతర విశ్వాసులు ప్రార్థన చేయడానికి వచ్చినప్పుడు, తన చిన్న కుమారుడు మహా నారాయణన్ పని కోసం ముంబైకి వెళ్లాడని, అతనితో పాటు వెళ్లిన ఇతర యువకులు ఇంటికి తిరిగి రాగా, ఆమె కుమారుడు రాలేదని తెలిపింది. తన కొడుకు క్షేమంగా తిరిగి రావాలని మిషనరీని ప్రార్థించమని కోరింది. మరుసటి రోజు, గుర్తు తెలియని వ్యక్తి నారాయణన్‌ని తీసుకొచ్చి ఇంటి వరండాలో పడుకోబెట్టాడు. అనారోగ్యంతో బాధపడుతున్న నారాయణన్ ఇప్పుడు ప్రార్థన ద్వారా ఉపశమనం పొందుతున్నారు. తల్లీ కొడుకులిద్దరూ ఆరాధనకు వస్తున్నారు. దేవునికే మహిమ!




**పుట్టిన రోజు**

శ్రీమతి జెయ హెలెన్ రోజ్ సెల్వకుమార్

## బర్ధానా

### ఎస్ రాజన్ & జెబమలర్

పదినాపూర్, పూర్వదీక్షత్, నడ్కడెర అనే మూడు కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించాము. పైచోలి గ్రామానికి చెందిన మోహర్ షిని పాముకాటు నుంచి దేవుడు కాపాడాడు, మామన్ గ్రామానికి చెందిన సంజీవ్‌ను వాహనం ప్రమాదం నుంచి రక్షించబడ్డాడు. దేవుడు రాణి, స్నేహలత మరియు అహివరన్‌లను దురాత్మబారి నుండి విడిపించాడు. దీపక్, విన్య, బబ్లూ వివాహాలు క్రైస్తవ సంప్రదాయం ప్రకారం జరిగాయి. కిడ్నీ స్టోన్ సమస్య నుండి కిరణ్, స్ట్రోక్ నుండి ప్రతాప్, అనారోగ్యం నుండి రజిని మరియు సుధను కాళ్ళ నరాల సమస్య నుండి ప్రభువు స్వస్థపరిచారు.

మేఘన చర్చిపై కేసు త్వరలో ముగిసింది మరియు చర్చిని తెరిచి ఆరాధన తిరిగి ప్రారంభించునట్లు. స్థానిక సువార్తికుడు శ్యాంసుందర్ త్వరలో కోర్టు కేసు నుండి విముక్తి పొందునట్లు. దేవుడు రేఖ మరియు రంజిత్‌లను దురాత్మబారి నుండి విడిపించాడు. సబేరా ప్రజలలో సువార్త పట్ల వ్యతిరేకత తొలగిపోవునట్లు. మద్యపానానికి, పొగాకుకు బానిసలైన ఇక్కడి ప్రజలు విడుదల కొరకు. పంచాయితీ అధ్యక్షులు రాంచందన్, సరిప్పునాథ్‌లను ప్రభువు స్వస్థపరచునట్లు. నలుగురు చిన్న పిల్లలతో కష్టపడుతున్న విశ్వాసి బినితకి దేవుని సహాయం కొరకు. ఛాతి నొప్పితో బాధపడుతున్న స్థానిక సువార్తికురాలు రాధకు స్వస్థత కొరకు. మల్లోసి, బితునాలలో ఆరాధన నిర్వహించేందుకు అనువైన స్థలాన్ని ప్రభువు దయచేయునట్లు.

# మధ్యప్రదేశ

## పాల్

### వెంకటేష్ & షీబా

ఇద్దరు వ్యక్తులు యేసును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. భాసలి గ్రామానికి చెందిన సురేష్ కుటుంబంలో మనస్పర్థలు తొలగిపోయి కలిసి జీవిస్తున్నారు. హల్కెడ గ్రామానికి చెందిన అంజూర అక్క భర్త చెడు అలవాట్ల కారణంగా జైలుకెళ్లినప్పుడు, అంజూర శ్రద్ధగా ప్రార్థించగా, అతనికి బెయిల్ వచ్చింది మరియు ఇప్పుడు అతను యేసుప్రభువును రక్షకునిగా అంగీకరించాడు.

అనారోగ్య పరిస్థితుల్లో ప్రజలు ఎక్కువగా మంత్రజాలికుల వద్దకు స్వస్థత కొరకు వెళ్తున్నారు. కానీ వారు ఈ పరిస్థితుల్లో స్వస్థపరిచే యెహోవాను తెలుసుకుని రక్షణ పొందునట్లు ప్రార్థించండి. మూడేళ్ల సూరజ్ గొంతు కణితి శస్త్రచికిత్స అవసరం లేకుండా తగ్గిపోయింది. మోర్వాల్ గ్రామానికి చెందిన దిలిప్ కుళ్లిన పాదాలకు స్వస్థత కొరకు. చట్టబిరి గ్రామానికి చెందిన సోనారి స్ట్రోక్ నుంచి కోలుకునేటట్లు. పంఖెడ గ్రామానికి చెందిన రాకేష్ మరియు రాబర్ గ్రామానికి చెందిన జోతికాగు మారుమనస్సు కొరకు. మూర్ఛ వ్యాధి నుండి వరగావ్ గ్రామానికి చెందిన ముఖేష్ కోలుకునేటట్లు.




**పుట్టిన రోజు**

లౌలిన్ ఖునియా

# అస్సాం

## గోగాముఖ్

### డెన్సింగ్ ఆర్ & కవిత

6 గురు వ్యక్తులు యేసుక్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. జోధ్ బుల్గాం అనే వ్యక్తి గ్యాస్ట్రిక్ సర్జరీ తర్వాత నడవలేకపోయిన పరిస్థితుల్లో మిషనరీలు అతని స్వస్థత కోసం ప్రార్థించగా అతని కుటుంబం మొత్తం యేసుక్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించారు. కమాన్ సబ్రీ, మత్ మోరా, సోరోంగ్‌డుక్ మడి మరియు బూవోని వంటి ప్రదేశాలలో సువార్త ప్రకటనకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి.

ఈ ప్రాంతంలో కనిపించే చీకటి శక్తులను అధిగమించడానికి. భర్త మంచాన పడి ఉన్న ఖనారేకొం వారి కుటుంబంలో శాంతి నెలకొనునట్లు. ఓయుయు చెవుడు మరియు మాట్లాడలేకపోవడం నుండి విముక్తి పొందడానికి. క్రమంగా చర్చికి వచ్చే పంకుంగ్, నెప్రూ పంకుంగ్, దీపన్ పంకుంగ్ మరియు బిలాష్ స్వస్థత కొరకు.

## గోహ్పూర్

### నాథన్ కుమార్ & బెబర్తా నిరుపొమ

దాదాపు 600 మందికి సువార్త ప్రకటించబడింది. నాలుగు చోట్ల బాలల సమ్మేళనాలు నిర్వహించారు. రాత్రి సమావేశం ద్వారా ఒక కొత్త గ్రామంలో సువార్త ప్రకటించడానికి దేవుడు సహాయం చేసాడు. గ్లాడ్సన్ ప్రార్థన ద్వారా టైఫాయిడ్ జ్వరం నుండి స్వస్థత పొందాడు. చాలా మందికి సువార్త కరపత్రాలు పంపిణీ చేయబడ్డాయి.

ప్రణాళిక ప్రకారం అన్ని పరిచర్య కార్యక్రమాలు ఆటంకాలు లేకుండా నిర్వహించబడునట్లు. కొత్త విశ్వాసులు ప్రభువులో ఎదుగునట్లు. ఈ ప్రాంతంలో అనేకమందికి సువార్తికరణ కొరకు మరియు వారి మారుమనస్సు కొరకు. థైరాయిడ్ సమస్యతో బాధపడుతున్న మిషనరీ భార్యకు ప్రభువు సహాయం మరియు సంపూర్ణ ఆరోగ్యం కొరకు.

# బిహార్

## అరారియా

### ధర్మేంద్ర పరిచ్చా & మధు స్మిత

ఇద్దరు యేసుక్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. 5 గ్రామాలలో ఫాలోఅప్ జరిగింది. మా చర్చికి కొత్తగా వచ్చిన అజయ్ దాస్ సువార్తను విన్నందుకు స్తుతిస్తూ అతని మారుమనస్సు కొరకు. మాథేపురా గ్రామానికి చెందిన కొత్తగా పరిచయమైన అన్మోల్ దేవి ఆరాధనకు క్రమంగా వస్తున్నందుకు స్తుతించండి.

దీపక్ రిష్వ కుటుంబం విశ్వాసంలో స్థిరంగా నిలబడాలని. సిర్సియా కాలా గ్రామ ప్రజలు యేసు ప్రేమను తెలుసుకోవడానికి. కొత్త గ్రామాల్లో పరిచర్యలో కొత్త పరిచయాన్ని పొందునట్లు




### పుట్టిన రోజు

షైలెన్ హన్స్‌డా

# జార్ఖండ్

## అమలాగచి

### గజెన్ చంపామరి & రోషిలా మోచహరి

7 గురు వ్యక్తులు విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలు కార్యక్రమంలో క్రీస్తును తమ రక్షకునిగా ఒప్పుకున్నారు మరియు చర్చిలో సభ్యులు అయ్యారు. దలైబహార్‌లోని పదిహేడేళ్ల యవ్వనస్తుడు అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి డబ్బు లేకపోవడంతో, అతను డిశ్చార్జ్ అయ్యాడు మరియు ఎటువంటి ఆశ లేకుండా తిరిగి తన ఇంటికి తీసుకువచ్చిన పరిస్థితుల్లో విశ్వాసులు చేరి, అతని కోసం హృదయపూర్వకంగా ప్రార్థించినప్పుడు, ప్రభువు అద్భుతమైన స్వస్థతను అందించాడు మరియు ఈ రోజు మొత్తం కుటుంబం చర్చి ఆరాధనకు క్రమంగా వస్తున్నారు. విశ్వాసులు వారికి మంచి వ్యవసాయ మెళకువలు నేర్చుకుంటున్నారు.

ఫీల్డ్‌లో పరిచర్య చేసే 7 గురు స్థానిక సువార్తికుల కోసం. దలైబహార్ గ్రామంలో సువార్త ప్రకటన కార్యక్రమం ఫలవంతం కావడానికి. సంతానదంగ గ్రామంలో విజయవంతంగా నిర్వహించాల్సిన చర్చి పెద్దల సమావేశం మరియు యువజన శిబిరం కోసం. క్రైస్తవ విశ్వాసంలోకి కొత్తగా వచ్చిన 4 కుటుంబాలు తమ విశ్వాసంలో ఎదగడానికి మరియు స్థిరంగా ఉండటానికి.

## జామా

### మున్నా మొహెందియార్ & సుమితా దాస్

15 మంది వ్యక్తులు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. ఈ సీజన్‌లో మా సమ్మేళనాలలోని చాలా మంది సభ్యులను ప్రభువు చెంతకు నడిపించగలిగాము. చర్చి పెద్దల శిక్షణ మరియు ప్రేయర్ సెల్ లీడర్స్ మీట్ విజయవంతంగా నిర్వహించబడింది. స్వదేశీ కార్మికుల కుటుంబాల సమావేశం మరియు అన్ని సభలలో పంట పండుగలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. జీసస్ సినిమా 10 చోట్ల ప్రదర్శించబడింది. చాలా మంది సినిమా చూసారు.

అనిత సోరెన్ మరియు గణేష్ మూర్ఛ నుండి మరియు పక్షవాతంతో బాధపడుతున్న రామ్దాన్ సోరెన్ స్వస్థత కోసం. కంగి మరాండీ మరియు రోజ్ బెల్లా దృష్టిని కోల్పోవడం వల్ల సరిగ్గా పని చేయలేక, భగవంతుని నుండి వైద్యం పొందేందుకు. స్వతంత్రంగా నిర్ణయం తీసుకునే చర్చి పెద్దలు ముందుగా కమిటీని సంప్రదించాలి. అన్ని చిన్న ప్రార్థనా ఘటాలు నిశితంగా పనిచేయడానికి. విద్యావంతులైన విశ్వాసులు ఈ ప్రార్థనా ఘటాలకు నాయకత్వం వహించడానికి ముందుకు రావాలి.




**పుట్టిన రోజు**
ఎస్. ఐజక్ అబెల్

## తీన్‌పహాడ్

### నెహెమియా & అనామిక పెగు

వెల్పకాడియా గ్రామంలో యువత నిర్వహించిన విబిఎస్‌లో వంద మందికి పైగా చిన్నారులు పాల్గొన్నారు. 6గురు వ్యక్తులు యేసును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. మానసిక వికలాంగురాలైన విశ్వాసి సీమ తోప్పోను దేవుడు స్వస్థపరిచాడు. తల్లిదండ్రులకు విధేయత చూపకుండా జీవించిన రవిసింగ్ జీవితంలో పెద్ద మార్పు వచ్చి మన సమ్మేళన కార్యక్రమాలకు నాయకత్వం వహిస్తున్నందుకు దేవుణ్ణి స్తుతిద్దాం.

మండల్ ముండా కుటుంబం యేసును అంగీకరించడానికి చర్చికి రాకుండా నిషేధించిన గ్రామస్థులు. ఆర్తీ దేవి ప్రభువును సానుకూలంగా ఉన్నది గాని ఆమె భర్త ఆమెను వ్యతిరేకిస్తున్నందున అతనిలో మార్పు కొరకు. కమాదియా తిర్కి కుటుంబంలోని సమస్యలు పరిష్కరించబడునట్లు. సువార్తను వ్యతిరేకించే బీర్బల్ లాగ్రా పశ్చాత్తాపం కొరకు.

## సహర్జూరి

### ముత్తయ్య యు శామ్యూల్ & మార్గరెట్

ఇద్దరు వ్యక్తులు క్రీస్తును అంగీకరించారు. జీసస్ ఫిల్మ్ తొమ్మిది చోట్ల ప్రదర్శించబడింది. కటలాడి చర్చి నిర్మాణ పనులు ప్రారంభమై కొనసాగుతున్నాయి. పని కోసం వలస వెళ్లిన చోక్ మణి ఆరాధన బృందానికి చెందిన సంఘ పెద్ద మనోజ్ ముర్ము అపస్మారక స్థితిలో పడిపోయిన స్థితిలలో అతని కోసం ప్రార్థించగా తిరిగి కోలుకున్నాడు.

విశ్వాసులందరు సువార్త పరిచర్య చేయునట్లు. బాబూజీ కుటుంబాన్ని దేవుడు ఆశీర్వదించునట్లు. ఎనిమిదేళ్లుగా బిడ్డ కోసం ఎదురుచూస్తున్న కిస్కు కుటుంబం కొరకు. కంటిచూపు కోల్పోయిన ప్రఫుల్ టుడు కొరకు. సర్వాయి ఆరాధన సమూహం కోసం చర్చిని నిర్మించడానికి భూమి కొరకు.

## అమరపద

### వ్యాసుబాబు సౌందర్య రేఖ

24 మంది ప్రభువును అంగీకరించారు. 14 గ్రామాలలో సుమారు 1571 మంది ప్రజలకు సువార్త ప్రకటించబడింది. విశ్వాసంలో వెనక్కు తగ్గిన పాస్కో గ్రామానికి చెందిన మాన్యువల్ హన్స్‌డా తిరిగి విశ్వాసంలోకి వచ్చునట్లు.

మన విశ్వాసులు తప్పుడు బోధకుల నుండి మరియు బోధల నుండి రక్షించబడునట్లు. కాలిడో గ్రామానికి చెందిన గోబేశ్వర్ హెంబ్రోమ్‌ను చర్చికి రాకుండా గ్రామస్తులు అడ్డుకుంటున్నారు. తన ఐదేళ్ల కొడుకును కోల్పోయిన దీనా హన్స్‌డక్ ఓదార్పు కోసం. మూర్చ మరియు జోకర్నాథ్ నుండి కాటిక్ హెంబ్రోమ్ స్వస్థత కోసం. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న భాస్కి స్వస్థత కొరకు.




ఉపవాస ప్రార్థన దినం

**పుట్టిన రోజు**

శ్రీమతి షైనీ జోసఫ్, శ్రీమతి సుగంధి సాలోమోన్

శ్రీమతి దెబోరా డి. రోజలిన్ అరుల్‌రాజ్

## హన్స్‌దిహా

### సెంథిల్ కుమార్ ముత్తు & సెల్వి

15 మంది యేసుక్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. సబ్బరం పాస్టోరేట్‌లోని అన్ని ఆరాధన బృందాలను కలిసి ఒక సంఘంగా మారాయి. 17 కొత్త గ్రామాలలో 660 మందికి సువార్త ప్రకటించబడింది.

కొడసపాడు, లట్టిపడి, తాబై, రంగినియా మరియు అమ్‌గాచి గ్రామాలలో సువార్త పట్ల ఆసక్తి ఉన్న ప్రజల మారుమనస్సు కొరకు. కొత్త విశ్వాసి మేజర్ సిబులాల్ మద్య వ్యసనం నుండి విడుదల కొరకు. షుగర్ గ్రామానికి చెందిన మూడు కుటుంబాలను విశ్వాసంలోకి తీసుకుని రావడానికి గ్రామస్తుల నుండి ఎటువంటి అవరోధాలు లేకుండునట్లు.

## సోనిహత్

### ఎం బెన్‌హర్ & మేరీ ఝాన్సీ రాణి

11 మంది యేసును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. ఫిల్మ్ పరిచర్య ద్వారా 8 గ్రామాల్లో, రాత్రి సమావేశాల ద్వారా 16 గ్రామాల్లో సువార్త ప్రకటన జరిగింది. ప్రార్థన ద్వారా బుధు మరాండి కంటిచూపును పొందగలిగాడు. తల మై మరాండి ప్రార్థన ద్వారా స్ట్రోక్ నుండి స్వస్థత పొందాడు.

మందిరానికి వస్తున్న దేరం ముర్ముంగై మరియు లచ్చు సోరెన్ మారుమనస్సు కొరకు. కరువా, సిధ్యా, పరిలో ఫిల్మ్ పరిచర్య కొరకు. కుజి గ్రామంలోని బగబెస్రా స్ట్రోక్ నుండి స్వస్థత కొరకు. కోర్టికా గ్రామానికి చెందిన అనిల్ కిస్కు మరియు షాని ముర్ము తమ కంటిచూపును తిరిగి పొందుకునేట్లు.

## ప్రభువు మనలను సిగ్గుపడనియ్యడు

పశ్చిమ బెంగాల్‌లోని పకువాహట్ జిల్లాలోని నెమ్‌డుంగా గ్రామానికి చెందిన మా విశ్వాసి హాప్పిని టుడు ఆకస్మికంగా మరణించింది. ఆమె భర్త అంతకుముందే మృతి చెందగా, ఇద్దరు కుమారులు కూలీ కోసం వలస వెళ్లారు. ఆమెను ఖననం చేసేందుకు గ్రామస్తులు ఎవరూ ముందుకు రాలేదు. ఇతర విశ్వాసుల సహాయంతో అంత్యక్రియలు నిర్వహించారు. మరుసటి రోజు, అంత్యక్రియలకు సహకరించిన సుజీత్ ముర్ము మరియు కరు హన్స్‌డా అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరారు. ఇది దురాత్మ పని అని గ్రామస్థులు ఊహాగానాలు చేయడం ప్రారంభించినప్పుడు, విశ్వాసులు వారి కోసం ఐక్యంగా ప్రార్థించారు. ప్రభువు దయతో ఇద్దరూ కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి చేరుకున్నారు. హల్లెలూయా!




**పుట్టిన రోజు**

శ్రీమతి దెబొరా డి. రోజలిన్ అరుల్‌రాజ్

## దవగొడ్డ హోటల్/సిడిసి/ వయోజన అక్షరాస్యత

### జాన్సన్ రాజదురై & వినోథిని జాన్సన్

పరంబి, తంరూపిత, పట్టువాడే, చోటా జరా మరియు పుసెరా గ్రామాలలో గ్రామీణ పిల్లలకు విద్యా కార్యక్రమాల కొనసాగింపును బట్టి. పీటర్ జెబరాజ్ 19 ప్రదేశాలలో నిర్వహించిన పశువుల పెంపకం మరియు వ్యవసాయ శిబిరం వలన 1110 మంది ప్రయోజనం పొందారు. 13 మంది బాలికలు ఒక నెల విద్యా కార్యక్రమాన్ని పూర్తి చేయగలిగారు.

గ్రామీణ పిల్లల విద్యా కార్యక్రమానికి తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు మద్దతు ఇచ్చునట్లు. సిల బస్‌కు అనుగుణంగా పిల్లల చదువు కొనసాగునట్లు మరియు వారి భవిష్యత్తు చదువుల కోసం. ద్వైమాసిక మాల్టో పత్రికను ప్రచురించుట కొరకు. యవ్వనస్తుల కోసం సండేస్కూల్ పాఠ్య పుస్తకం మరియు 'పుజీ' అనే మాన్యువల్ పుస్తక ప్రచురణ కోసం. 30 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ప్రతి ఒక్కరూ విద్యను పొందాలి మరియు లేఖనాలను చదవగల ుగునట్లు. ఆరు నెలల సాయంత్రం క్లాస్ ప్రోగ్రామ్స్ విజయవంతమగునట్లు. రాజ్ మహల్ పరిధిలోని విశ్వాసుల జీవనోపాధి కోసం. ఈ ప్రదేశం నుండి వలసలు తగ్గునట్లు మరియు వారి మధ్య అభివృద్ధికి సంబంధించిన అన్ని పథకాలు విజయవంతం కావాలని ప్రార్థిద్దాం.

# పశ్చిమ బెంగాల్

## పకుహత్

### రామకృష్ణ అగ్గిబడ & అంజలీ దేవి

5 గురు క్రీస్తును తమ ప్రభువుగా మరియు రక్షకుడిగా అంగీకరించారు. అకస్మాత్తుగా మరణించిన నీమ్‌దుంగా గ్రామానికి చెందిన మా విశ్వాసి హోప్నీ సమాధి కార్యక్రమం ప్రభువు ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా జరిగింది. సిల్దానీ, మాణిక్‌పూర్, ఉలత్తూర్ మరి యు నీమ్‌దుంగా గ్రామ చర్చిలలో హార్వెస్ట్ ఫెస్టివల్ మొదటిసారిగా జరిగింది. సల్బినా చర్చికి చెందిన చర్చి పెద్ద కొడుకు పరిక్షణ్‌కి దేవుడు బక్కుర్‌ఘాట్ రోడ్డులో కంప్యూటర్ దుకాణాన్ని తెరవడానికి సహాయం చేశాడు.

సిల్దాని మరియు నెమ్‌దుంగ గ్రామాలలో ప్రారంబి ంచబడిన వయోజన అక్షరాస్యత కార్యక్రమం సమర్థవంతంగా పనిచేయడానికి మరియు అనేకమంది హాజరై ప్రయోజనం పొందేందుకు. క్రైస్తవ పరిచర్యను వ్యతిరేకించే లాథర్ సోరెన్, సిభూ టుడుల కొరకు. పని కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళే మన విశ్వాసులు తమ విశ్వాసాన్ని కాపాడుకోవడానికి. విశ్వాసులందరి ఆధ్యాత్మిక ఎదుగుదల కొరకు.




## ఇతాహార్

### అస్తబన్ ఆదిత్య కుమార్ & మణిని బేబర్త

24 కొత్త గ్రామాలలో సువార్త ప్రచారం ద్వారా సుమారు 677 మంది సువార్తను మొదటిసారిగా విన్నారు. ఉదయపూర్ దిల్నో-హాడప్పాడ, పుల్పాడియా మరియు బస్తుబి గ్రామాలకు చెందిన 18 మంది ప్రజలు యేసును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. 7 చోట్ల జరిగిన ఫిల్మ్ పరిచర్య ద్వారా చాలామంది యేసుక్రీస్తు ప్రేమను తెలుసుకున్నారు. 7 గ్రామాల్లో రాత్రి సభలు నిర్వహించారు. విశ్వాసుల సమావేశాలు, చిన్న ప్రార్థన సమూహాలు, చర్చి పెద్దల శిక్షణా సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రభువు సహాయం చేశాడు. సోనాడంగి గ్రామం విశ్వాసి కుపిత టుడిను కారు ప్రమాదం నుండి అద్భుతంగా రక్షించబడ్డాడు.

కొత్తగా సువార్తీకరించబడిన గ్రామాలలోని ప్రజలు యేసుక్రీస్తును అంగీకరించునట్లు. దేవుడు మంజిలిని బాస్కే, హుపోని కిస్కు, రూపిణి కిస్కు పోరన్ టుడును క్షయ వ్యాధి నుండి మరియు బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్నమాలోటి హన్స్‌డాక్ కొరకు. స్థానిక సువార్తికుడు సుజన్ హెంబ్రోమ్, ఠాగూర్ బెసర మరియు సోనాలి ముర్ము కుటుంబాలను దేవుడు పిల్లలతో ఆశీర్వదించునట్లు. భర్తలను కోల్పోయిన మన మిషనరీ సోదరీమణులు అనుపమ మరియు అంబి పాలినామా యొక్క ఓదార్పు కోసం మరియు వారి పిల్లల చదువు, భవిష్యత్తు కోసం ప్రార్థిద్దాం.

## కరందిహి

### కైతింగిన్ వైఫే & మెలోడీ డిమ్సోంటింగ్

గత నెలలో పరిచర్య అంతటిలో దేవుని సహాయాన్ని బట్టి. 13 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడగా దాదాపు 501 మంది ప్రజలు మొదటిసారిగా సువార్తను విన్నారు. కొత్త గ్రామాలలో బహిరంగ పరిచర్య చేయడానికి దేవుడు సహాయం చేశాడు. మన విశ్వాసి సర్కార్ కిస్కు, మారి టుడు, మోంకుసి కుటుంబం మరియు సిబాలీలు ప్రార్థన ద్వారా వివిధ అనారోగ్య సమస్యల నుండి స్వస్థతను పొందుకున్నారు.

4 కొత్త గ్రామాలలో సువార్త కొరకు, 8 గ్రామాలలో జీసస్ ఫిల్మ్ కొరకు, 10 రాత్రి సమావేశాలు కొరకు. సోకిల్, బెల్బారి, రెయుతాంగి, హైటాలా, క్యాబారి, ఇటాడోలా, అల్తాపూర్, గుండెర్గావ్, బాన్యేల్, సిదుంగ్ డోలా, సాదిపూర్ గ్రామాలలో సువార్త ప్రకటన కొరకు. అంలకుడు గ్రామంలో ఏకైక విశ్వాసియైన మున్నా బాస్కే మద్యానికి బానిసై చర్చికి వెళ్లలేక కుటుంబంలో ప్రశాంతత లేనందున, అతను పశ్చాత్తాపపడి ఆ అలవాటు నుండి విముక్తి పొందడం కోసం మరియు మళ్లీ తన కుటుంబంతో చర్చి ఆరాధనలో పాల్గొనునట్లు. విశ్వాసం నుండి వెనుకకు మళ్ళిన వారు తిరిగి విశ్వాసంలోకి వచ్చునట్లు, సోర్గార్‌కావో, మజోక్, భట్టర్ కుసియామారి మరియు సిస్రా గ్రామాలలో సువార్త ప్రకటనను వ్యతిరేకించే వారి కొరకు. నడవలేని స్థితిలో ఉన్న ఆరేళ్ల బాలుడు సుదీప్ కొరకు.




**పుట్టిన రోజు**
శ్రీమతి విజయ జాయ్‌సన్

## రాణిగంజ్

### దృబరాజ్ బెబర్తా & పుష్పాంజలి

ఇద్దరు వ్యక్తులు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. 9 కొత్త గ్రామాలలో జరిగిన రాత్రి సమావేశాలలో దాదాపు 1050 మంది ప్రజలు సువార్త విన్నారు. 10 గ్రామాల్లో ఎలాంటి ఆటంకాలు లేకుండా జీసస్ ఫిల్మ్ ప్రదర్శించారు. సునీత మురుంగను పాము కాటు నుండి దేవుడు రక్షించాడు. దేవుడు నోవహుకు శ్వాసకోశ సమస్య నుండి ఉపశమనం కలిగించాడు. చర్చిలో హార్వెస్ట్ ఫెస్టివల్‌ను ఆనందంగా జరుపుకున్నారు. ప్రార్థన ద్వారా దేవుడు ములికా మరాండిని దురాత్మబారి నుండి విడిపించాడు. ఇద్దరు యువకులు మా పరిచర్యలో స్వచ్ఛందంగా చేరారు. డానో గ్రామంలో సువార్త ప్రకటనకు అనుకూల పరిస్థితులు ఉన్నాయి. హిషిమాసి సంఘ పెద్ద సునీల్ సోరెన్ ప్రమాదంలో చేయి విరిగిపోయినప్పటికీ ప్రభువు అతని ప్రాణాన్ని కాపాడాడు.

ఈ నెలలో అన్ని ప్రణాళికాబద్ధమైన పరిచర్య ఆటంకం లేకుండా జరిగింది. ఈ శీతాకాలంలో దేవుడు స్థానిక సువార్తికులందరికీ మరియు విశ్వాసుల కుటుంబాలకు మంచి ఆరోగ్యాన్ని ఇచ్చునట్లు. విశ్వాసులు సువార్త ప్రకటనలో చొరవ తీసుకొనేటట్లు. యేసుక్రీస్తును అంగీకరించడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తులు ఆయనను హృదయపూర్వకంగా విశ్వసించునట్లు. బుజ్జువితలో సువార్త ప్రకటను ద్వారాలు తెరువబడునట్లు. విశ్వాసం నుండి వెనక్కి తగ్గిన వ్యక్తులు తిరిగి విశ్వాసంలోకి వచ్చునట్లు. విశ్వాసులు మరియు చర్చి పెద్దలందరూ ఆదివారం ఆరాధనలో క్రమంగా పాల్గొంటూ మరియు సువార్త ప్రకటన చొరవ తీసుకునేటట్లు.

## మార్గం చూపే ప్రభువు

మహారాష్ట్రలోని సిత్తార ఫీల్డ్‌లో ఉన్న వడోలా గ్రామంలో మిషనరీ సువార్తను పంచుకోవడానికి ప్రయత్నించినప్పుడల్లా, పంచాయతీ ప్రెసిడెంట్ తీవ్రంగా వ్యతిరేకించారు మరియు ప్రయత్నాలను అడ్డుకున్నారు. అయినప్పటికీ, విశ్వాసులు అతని హృదయంలో మార్పు కోరుతూ ప్రార్థించేవారు. కొద్ది రోజుల తరువాత అతను అస్వస్థతకు గురై మంచాన పడ్డాడు. వివిధ ప్రాంతాల నుండి సహాయం కోరినప్పటికీ, అతనికి ఉపశమనం లభించలేదు. ఆ స్థితిలో అతను మన విశ్వాసులను పిలిచి వారి ప్రార్థనలను అభ్యర్థించాడు. దేవుడు వారి ప్రార్థనలకు సమాధానమిచ్చాడు మరియు పంచాయితీ ప్రెసిడెంట్ అద్భుతంగా స్వస్థత పొందాడు. అందుకు ప్రతిగా గ్రామస్తులను సమీకరించి క్రైస్తవులు స్వేచ్ఛగా ప్రార్థనా సమావేశాలు నిర్వహించుకోవచ్చని, ఎవరూ అడ్డుకోవద్దని బహిరంగంగా ప్రకటించారు. దేవునికే మహిమ కలుగును గాక!




**పుట్టిన రోజు**

ఆర్. ఐజక్ ధనసింగ్

## తపన్

### హరమోహన్ ప్రభుదాస్ నాయక్ & సుసమా పాణి

14 మంది యేసుక్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. బస్తా గ్రామంలో జరిగిన యువజన శిక్షణా సభ మరియు విశ్వాసుల శిబిరానికి దేవుడు సహాయం చేసాడు. పెద్దలు రాబిన్ ముర్ము మరియు బర్మల్ ముర్ము విద్యుదాఘాతానికి గురైనప్పుడు దేవుడు వారిని రక్షించాడు. నోటి పుండు నుండి సురేష్ కో, ప్రశక్మన్‌ను, టిగులిన్ మరియు రేమ హెంబ్రోమ్ వెన్నెముక సమస్య నుండి టైఫాయిడ్ జ్వరం నుండి మాయోన్ మరాలీ, సునీల్ కిస్కు ప్రార్థన ద్వారా స్వస్థపరిచారు. హార్వెస్ట్ ఫెస్టివల్‌ను విశ్వాసులు ఆనందంగా జరుపుకున్నారు.

ఔట్‌రీచ్ పరిచర్య సజావుగా జరుగునట్లు. మొహేంద్ర ప్రాంతంలో పరిచర్య చేయడానికి నిబద్ధత గల స్థానిక సువార్తికుని కొరకు. సువార్తను వ్యతిరేకిస్తున్న సక్లాలోని సల్బరీకి చెందిన కబిరాజ్ ముర్ము, బుటాకుమ్‌కు చెందిన పాల్టన్ హెంబ్రోమ్ కొరకు. స్థానిక సువార్తికుడు రాజుముర్ము పిల్లలతో ఆశీర్వదించబడునట్లు. కలితోలా, పంచత, సంతోష్, బిందీ డోలా, సియుగాజీ, సకటోలా మారుమనస్సు కొరకు. ఊర్మిళ టుడు దుష్టశక్తుల నుండి విముక్తి పొందాలని, సునీతా సోరెన్ భయం మరియు వినికిడి లోపం నుండి విముక్తి పొందాలని. కిడ్నీ సమస్య నుండి సుందరి హన్స్‌డా, శరీర గాయాల నుండి రాకేష్ ముర్ము, స్త్రీ జననేంద్రియ సమస్య నుండి మనీషా కిస్కు స్వస్థత కొరకు.

## సంసి

### దీపరత్న & మిథిలేష్

4 గ్రామాల్లో ఫిల్మ్ పరిచర్య జరిగింది. 12 మంది యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. మరి, ఉడంపుకరి గ్రామాల్లో ప్రతి శుక్రవారం ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. విశ్వాసంలో వెనక్కు తగ్గిన తాలూ హన్స్‌డా కుటుంబం మూడేళ్ల తర్వాత మళ్లీ చర్చి ఆరాధనకు హాజరవుతున్నారు. మా విశ్వాసులు సంజయ్ హన్స్‌డా ఆరోగ్యం రాత్రి సమయంలో అత్యంత క్లిష్టంగా ఉన్నప్పుడు, అతని కుటుంబ సభ్యుల కన్నీటి ప్రార్థనల వలన ప్రభువు అతనిని స్వస్థపరిచాడు. జితాల్‌పూర్ గ్రామానికి చెందిన గంగా ముని తన భర్త ప్రార్థనల వలన యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించింది.

కొత్త గ్రామాలైన బసంత మరియు కుస్మాలలో సంఘాన్ని ప్రారంభించే ప్రయత్నాలను దేవుడు ఆశీర్వదించునట్లు. లస్కర్‌పూర్ గ్రామంలో మద్యానికి బానిసై వెనుకబడిన విశ్వాసులు యేసుపై తిరిగి విశ్వాసముంచునట్లు. మోడీపూర్ గ్రామంలో పరిచర్యను వ్యతిరేకిస్తున్న లాల్ ముర్ము, లాలూ బెస్రా, జోబేడు కొరకు. హెమ్రోన్ హన్స్‌డా, రాబెన్ సోరెన్, జోబా హన్స్‌డా, మాగ్లు హన్స్‌డా, కోడాతోలా, పుట్రె హెమ్రోమ్, మంగోల్ టుడు, జితాల్‌పూర్ గ్రామ నైగా మరాండి యేసుక్రీస్తును విశ్వసించునట్లు. వారి గ్రామంలో చర్చి నిర్మించేందుకు అనువైన స్థలాన్ని ప్రభువు దయచేయునట్లు.




**పుట్టిన రోజు**

శ్రీమతి సెలినా మరాండి రబీంద్ర ముర్ము

# ఒడిస్సా

## జగన్నాథ్‌పూర్

### బసుదేవ్ మాల్టో & బసంతి మాల్టో; సురేష్ మాల్టో

18 మంది యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. రెండు ఔట్రీచ్ కార్యక్రమాల ద్వారా 12 గ్రామాలలో 2717 మందికి సువార్త ప్రకటించబడింది. అవసరమైన వారికి 3 బైబిళ్లు, 32 కొత్త నిబంధనలు అందించబడ్డాయి. మజ్ కౌన్ మండల్ తరుపున ప్రారంభమైన కొత్తగా యూత్ ఎవాంజలిజం గ్రూప్ ప్రారంభమైంది. బరాజమడ చర్చిలో శిక్షణా కేంద్రం నిర్మాణం కోసం. కొత్త వ్యక్తుల సమూహంలో ఆరాధన ప్రారంభించునట్లు.

తట్టారియా ఆరాధన సమూహానికి చెందిన సంతి త్రివిర్‌ను రుమటైటిస్ నుండి ప్రభువు అద్భుతంగా స్వస్థపరచునట్లు. సుక్కల్ స్ట్రోక్ నుండి స్వస్థత కొరకు. విష్ణు పింగు క్షయవ్యాధి నుండి స్వస్థత కొరకు. 12 ఏళ్ల భగవాన్ లగురి మూర్ఛ వ్యాధి నుండి కోలుకునేటట్లు.

## జింక్‌పాణి

### అబ్రహం ఎస్ ఆలిస్ & షీబా ఎస్

హో విశ్వాసులు తమ విశ్వాసంలో స్థిరంగా ఉంటూ వారి బంధువులకు సువార్త ప్రకటిస్తున్నారు. 15 మంది యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. విశ్వాసుల సహాయంతో 5 కొత్త గ్రామాలకు సువార్త ప్రకటించబడింది. కొత్త విశ్వాసులైన జై శ్రీపర్ కిడ్నీ స్టోన్ సమస్య ప్రార్థన ద్వారా నయమైంది. అర్జున్ ధామ్ సాయి ఎండిపోయిన భూమిలో దేవుడు మంచి పంటను ఇచ్చాడు. చందుకూయ్‌కి క్షయ, రాము బొటకు తీవ్రమైన తుంటి నొప్పి నుండి స్వస్థత కలిగింది. మైనింగ్ సమయంలో ఎదురైన ప్రమాదం నుండి సెమన్ మచువా అద్భుతంగా రక్షించబడ్డాడు.

తుయివానా, సోనాపోజి, సాయిబాసా గ్రామాలలో ఆరాధన బృందాలు ప్రారంభించబడాలి. మనోజ్ బుర్తీ, సంగీతా బుర్తీ, కురే బుర్తీ, దురోపది కలిన్ రక్షణ కొరకు. బుగ్రిబి గురుశేఖర విశ్వాసులు విశ్వాసంలో ఎదగడానికి. మాబ్రు గ్రామంలో విశ్వాసులను బెదిరిస్తున్న వారి కొరకు. చర్చి పెద్ద చరంబరి గనులలో ఉద్యోగం సంపాదించడానికి. ఒక స్థానిక సువార్తికుని అవసరత కొరకు.రక్త వాంతుల నుండి సలోమ్, పక్షవాతం నుండి పార్వతి, కంటి సమస్యల నుండి సుసన్నను దేవుడు స్వస్థపరచునట్లు.




**పుట్టిన రోజు**

శ్రీమతి ప్రేమలత డానియేల్ థామస్, శాంతి ముర్ము

# గుజరాత్

## ఝులోద్

### కుమార్ పాల్ & అమృత ఎం

23 మంది వ్యక్తులు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. లఖన్‌పూర్‌లో జరిగిన యువజన సమ్మేళనంలో 250 మంది యువకులు పాల్గొన్నారు. కెడియా మరియు వకోలాలో నిర్వహించిన ఆధ్యాత్మిక పునరుజ్జీవన సమావేశంలో దాదాపు 150 మంది వ్యక్తులు పాల్గొని ఆత్మీయంగా బలపరచబడ్డారు. లకన్‌పూర్‌లో నిర్వహించిన బాలల సమావేశంలో దాదాపు 45 మంది చిన్నారులు పాల్గొని దేవుని వాక్యాన్ని విన్నారు. ప్రభువు దయతో కంది గ్రామంలో నూతన ఆరాధన బృందం ఏర్పాటు చేయబడింది.

చాలా కాలంగా మోకాళ్లలో గాయంతో బాధపడుతున్న రాంపూర్ గ్రామానికి చెందిన రెంకూబెన్ కోసం. పాయల్, సరళ, మార్త, అరవింద్ కుటుంబాలకు ప్రభువు బిడ్డలను అనుగ్రహించునట్లు. కెడియా చర్చికి త్వరగా విద్యుత్ కనెక్షన్‌ని పొందడానికి. కాలుకు ఎముక వంగడంతో బాధపడుతున్న జలంపూర్‌కు చెందిన సోమోబాయి వైద్యం పొందేందుకు. ప్రణాళికాబద్ధంగా జరగబోయే చర్చి పెద్దల శిక్షణా సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించడం కోసం.

## ఆహ్వా

### విఘ్నేశ్వరన్ &ఏంజెలిన్ ఎం

128 మంది వ్యక్తులు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. ఒక ప్రమాదంలో తన స్వరాన్ని కోల్పోయిన ఇమాల్‌బెన్ ప్రార్థనల ద్వారా అతని స్వరం పునరుద్ధరించబడింది. తన వైవాహిక జీవితంలో 7 సంవత్సరాల తర్వాత ఒక బిడ్డతో ఆశీర్వదించబడిన నిరుబెన్. దీర్ఘకాలంగా ఛాతీ నొప్పితో బాధపడుతున్న విజయ్ ప్రార్థనలకు ప్రతిస్పందనగా ప్రభువు అతనిని స్వస్థపరిచాడు. పులి దాడి నుండి అద్భుతంగా తప్పించుకున్న అంసర్వలన్ గ్రామానికి చెందిన అశ్విన్.

చర్చి పెద్ద రాంచంద్ భార్య మరణించడంతో మోక్రా గ్రామంలో చర్చి నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ప్రస్తుతం రాంచంద్ పక్షవాతంతో బాధపడుతున్నారు. రాంచంద్ కోలుకోవాలని ప్రార్థించండి. దుంగర్డ గ్రామ నిర్మాణ పనులు పూర్తి చేసి చర్చిని దేవుని మహిమ కోసం ప్రతిష్ఠ చేయునట్లు. అంసర్పాడు గ్రామంలో విశ్వాసులను వ్యతిరేకించే కిరణ్‌బాయి కోసం. క్రీస్తును తమ జీవితాల్లో అంగీకరించిన 128 మంది వ్యక్తులు తమ విశ్వాసంలో స్థిరంగా ఉండేందుకు.




ఉపవాస ప్రార్థన దినం

## విజయనగర్

### విజయ్ కుమార్ & సుశీల ఎ

12 మంది వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. నిరంతర ప్రార్థనలకు ప్రతిస్పందనగా మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న టె కిహా బెన్ స్వస్థతను పొందుకుంది. కొత్త విశ్వాసి గీతా బెన్ ఆరోగ్యం ఒక్కసారిగా క్షీణించింది. ఆమె పశువులు ఒకదాని తర్వాత ఒకటి అనారోగ్యంతో చనిపోవడం ప్రారంభించాయి. తనపై సాతాను దాడిని గుర్తించి, గీతా బెన్ ఉపవాసం ఉండి, తీవ్రంగా ప్రార్థించి ఆ పరిస్థితుల నుండి విడుదల పొందింది.. బీనాకుమారి తన కడుపు నొప్పి నుండి స్వస్థత పొందుకుంది.

హేమాటేమిసిస్‌తో బాధపడుతున్న వినహ్సా మరియు హెరాలాల్ యొక్క స్వస్థత కోసం. కామ్ని చర్చికి వచ్చిన ప్రతిసారీ ఆమెకు అనారోగ్యం కలిగించే సాతాను దాడుల నుండి విముక్తి కోసం. శరీరం నిండా పుండ్లుతో బాధపడుతున్న ప్రభువల్ భార్య వైద్యం కోసం. నీరు తోడే మోటారు తరుచుగా చెడిపోవడంతో నీటి కొరతతో బాధపడుతున్న శాంతిలాల్‌కు తన సమస్యకు పరిష్కారం దొరుకునట్లు.

## సూరత్

### మాధవరాయ్ (రిటైర్డ్) & జెబతంగం

యేసుపై విశ్వాసం ఉన్నందున తన పాత ఇంటి పొరుగువారి నుండి వ్యతిరేకతను ఎదుర్కొన్న నైనాబెన్ కోసం ప్రభువు కొత్త ఇంటిని ఏర్పాటు చేసినందుకు. సెలవుల్లో తన గ్రామానికి వచ్చినప్పుడు, సువార్తను పంచుకున్న రాజకుమారి కోసం మరియు ఆమె స్వగ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు యేసుపై విశ్వాసం ఉంచారు.

సూరత్ నగర్‌లోని చర్చిని మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. ఆరాధన కోసం తీసుకున్న అద్దె హాలు కూడా ధ్వంసమైంది. ఆరాధన నిర్వహించేందుకు అనువైన స్థలాన్ని ప్రభువు దయచేయునట్లు. కవితా బెన్ కొడుకు నితిన్ తల్లిదండ్రులకు విధేయతగా ఉంటూ చెడ్డ స్నేహాలను వదులుకోవడానికి. సునీత బెన్ తన నిరంతర తలనొప్పి నుండి వైద్యం పొందడం కోసం. సూరత్ ఫీల్డ్‌లో స్థానిక సువార్తికులుగా సేవచేయడానికి నిబద్ధత గల యువకులను ప్రభువు లేపునట్లు.




**పుట్టిన రోజు**

కె. మాధ్యూ, వి. కుమార్

## బోడేలి, దభోయ్

### యేసు బాబు & ఉషా ఎస్

23 మంది వ్యక్తులు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. తువాయి గ్రామంలో కొత్తగా ప్రారంభించిన రాత్రి మీట్‌లో 20 మంది పాల్గొన్నారు. కుందన్‌పూర్, కాక్‌నెట్ గ్రామాల్లో నిర్వహించిన విబిఎస్‌లో అనేక మంది పిల్లలు పాల్గొన్నారు. పొక్కడిలో 3 రోజులపాటు నిర్వహించిన యువజన శిబిరంలో దాదాపు 380 మంది పాల్గొన్నారు.

విషపూరితమైన కీటకం కాటు వల్ల వాపులతో బాధపడుతున్న కజ్రీ బెన్ స్వస్థత కోసం. రెండేళ్ల పాపను కోల్పోయిన సైలేష్ బాయి కుటుంబానికి ఓదార్పు కోసం. గత రెండు నెలలుగా పాము కాటుతో నడవలేని స్థితిలో ఉన్న విద్యార్థి హరీష్ త్వరగా కోలుకునేట్లు. కొత్త విశ్వాసియైన మంజుల తన కుటుంబ సభ్యుల నుండి వేధింపుల మధ్య తన విశ్వాసంలో స్థిరంగా ఉండటానికి. రాబోయే చర్చి పెద్దల శిక్షణా కార్యక్రమం మరియు బైబిల్ అధ్యయన సమూహాలు క్రమంగా జరుగునట్లు.

## మోస్దా

### పాల్‌రాజ్ కోయిల్ & పుష్పం ఎల్

10 మంది వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. వాసవ సభకు చెందిన విశ్వాసులు స్వయంగా 2 లక్షల రూపాయలు సేకరించి ఆధ్యాత్మిక వాసవ మేళాను నిర్వహించారు. దాదాపు 380 మంది యువకులు యువజన శిబిరంలో పాల్గొని ప్రభువు కోసం నమ్మకంగా జీవించడానికి తమ జీవితాలను అంకితం చేశారు. వాహనం ప్రమాదంలో స్పృహ కోల్పోయిన రథిలాల్ కోసం, అతని కుటుంబం యొక్క విశ్వాసంతో నాలుగు రోజుల ప్రార్థనల తర్వాత అతని జ్ఞాపకశక్తిని తిరిగి పొందగా పూర్తి స్వస్థత కొరకు. మోస్దా చర్చి పెద్ద కుమారుడు ప్రిన్స్ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన డ్రాయింగ్ పోటీలో రెండవ స్థానంలో నిలిచాడు.

కుమినా గ్రామానికి చెందిన కొత్త విశ్వాసి జయంతి బాయి కుడి చేయి కదలలేని పరిస్థితి నుండి స్వస్థత కోసం. విశ్వాసి మగేష్ పోగొట్టుకున్న 12 వ తరగతి సర్టిఫికెట్ దొరికింది. సికిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్న లతాబెన్ మరియు సొంబ ఖాకీల వైద్యం కోసం, థానవాడి గ్రామంలో తమ విశ్వాసం నుండి వెనక్కి తగ్గిన వారి కొరకు.




**పుట్టిన రోజు**
శ్రీమతి నియాంగ్ జంగ్రై త్వాంగ్ ఖాన్ కప్

## కావంత్

### అఖిలేష్ కుమార్ & కిరణ్ దేవి

5 గురు వ్యక్తులు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. ప్రాంతీయ యువజన శిబిరంలో పాల్గొన్న 4 యువకులు పూర్తి సమయం పరిచర్య కోసం తమ జీవితాలను సమర్పించారు. తమ ఫీల్డ్ పర్యటనలో వ్యతిరేకతను ఎదుర్కొన్న తమిళనాడుకు చెందిన ప్రార్థనా బృందానికి ప్రభువు రక్షణ కల్పించాడు. పాము కాటుకు గురై ఆరోగ్యం క్షీణించిన మోర్బియా గ్రామానికి చెందిన కటారి యా బాయి స్థానిక మాంత్రికుడితో నెల రోజుల పాటు చికిత్స తీసుకున్నప్పటికీ ఫలితంగా లేక, ప్రార్థనల కోసం చర్చికి వచ్చినప్పుడు విశ్వాసులు ప్రార్థించగా ప్రభువు అతనిని స్వస్థపరిచాడు. గొంతులో కణితితో బాధపడుతున్న కట్టమడి గ్రామానికి చెందిన సెల్వీ బెన్ కొరకు.

అరవింద్ బాయి కిడ్నీ వ్యాధి నుండి స్వస్థత కోసం. మధువాని గ్రామంలో చర్చి నిర్మాణానికి అనువైన స్థలాన్ని సేకరించాలి. గత 7 సంవత్సరాలుగా శరీర నొప్పితో బాధపడుతున్న మోటాబియా గ్రామానికి చెందిన లాలా బాయి వైద్యం కోసం, ఇప్పుడు చర్చికి రావడం ప్రారంభించింది. కరంజ్‌పాని గ్రామంలో నూతన ఆరాధన కేంద్రం ఏర్పాటుకు చేపట్టిన కృషి ఫలించడం కోసం.

## సెలంబ

### యువనేష్ & ఝాన్సీ రాణి

వానవ వేళాలో 1500 మంది పాల్గొని ఆశీర్వదించబడ్డారు. మహిళల ప్రత్యేక సమావేశం విజయవంతంగా జరిగింది. నాడీ రుగ్మతతో బాధపడుతున్న పాదూ బాయి, అతని నిరంతర ప్రార్థనల కారణంగా వైద్యం పొందింది. ప్రభువుపై విశ్వాసంలో తిరిగి పునరుద్ధరించబడిన ఖోర్దా గ్రామంలోని వెనుకబడిన విశ్వాసులను బట్టి. ప్రభువు రాజేంద్రన్ మరియు రమణబాయి కుటుంబాలకు బిడ్డలను దయచేయునట్లు.

తరచుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఈశ్వర్ బాయి స్వస్థత కొరకు. ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉన్న సికిల్ సెల్ వ్యాధి తగ్గునట్లు. పూర్తికాల సేవకు రావడానికి సిద్ధపడుతున్న ఆశిష్ మరియు ఫిలిప్ వారి కళాశాల విద్యను విజయవంతంగా కొనసాగించడానికి. ఒలిగామ్, సిక్లి మరియు కల్లికాడలో చర్చి నిర్మాణానికి తగిన భూమి సేకరణ కోసం.




**పుట్టిన రోజు**

శ్రీమతి అస్నద్ దేవదాస్, శ్రీమతి జయరూబి సాలోమోన్, శ్రీమతి మార్గరెట్ ముత్తయ్య శామ్యుల్, శ్రీమతి కిరుబాకసనం స్టెల్లా ఆండ్రూస్

## ఉమర్గావ్

### అసిర్ మోసెస్ & అమృత గోల్డా

ఆంగ్లాల్ సమాజం యొక్క చర్చి వార్షికోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు. 10 మంది వ్యక్తులు క్రీస్తులో కొత్త జీవితాన్ని స్వీకరించారు మరియు ఆయనను తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. కండ్వి, మణికూర్ మరియు ఇరోలి గ్రామాల్లో ఒకరోజు ఉపవాస ప్రార్థనలు నిర్వహించగా చాలా మంది విశ్వాసులు పాల్గొని హృదయపూర్వకంగా ప్రార్థించారు. దయతో కుందర్ మరియు వాబి ప్రాంతాలలో సువార్తను ప్రకటించడానికి దేవుడు మాకు సహాయం చేసాడు.

థమ్ సంఘంలో చర్చి పెద్దల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం కోసం. సామూహిక కార్యక్రమాల నిర్వహణ కోసం స్థానిక అధికారుల నుండి అవసరమైన అనుమతి పొందడం కోసం. మొత్తం 40 మంది చర్చి పెద్దలు తమ సంఘ విశ్వాసులను ఆధ్యాత్మిక పరిపక్వత మరియు దృఢమైన విశ్వాసం వైపు నడిపించడంలో ఉత్సాహంగా ఉండాలి. స్థానిక సువార్తికులు తమ తమ ప్రాంతాలలో నమ్మకంగా పరిచర్య చేయడానికి.

## దాద్రా నగర్ హవేలి

## ఖాన్వేల్

### అరుల్ అసీర్ డి & సుగుణ ఎల్

జరిగిన యువజన సభలో సుమారు 400 మంది యువకులు పాల్గొన్నారు. డోలారా గ్రామానికి చెందిన అనితా బెన్ దురాత్మబారి నుంచి విడుదల పొందింది. యేసును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించిన 10 కుటుంబాలు.

రెండేళ్లుగా అలర్జీతో బాధపడుతున్న వానా గ్రామానికి చెందిన తమన్నా స్వస్థత మరియు ఆమె కుటుంబ రక్షణ కొరకు. 15 ఏళ్ల పాండు భాయ్ మానసిక అనారోగ్యంతో ఉన్నాడు మరియు అతనిని చూసుకోవడానికి ఎవరూ లేని పరిస్థితుల్లో ప్రభువు అతనిని స్వస్థపరచునట్లు. విశ్వాసంలో వెనుకబడిన దవిలే భాయ్, రీతా బెన్, రమేశ్ భాయ్, కిరణ్ మరియు శాంతిలాల్‌లు తిరిగి క్రీస్తులో విశ్వాసాన్ని కొనసాగించడానికి. శరీరంలో మంట మరియు జీర్ణ సమస్యతో బాధపడుతున్న రమణి బెన్ వైద్యం కోసం.

## రాంధా హోం

### మార్కస్ మాల్టో & సారా మాల్టో, చంద్రికా బెన్, మనీషా లక్రా

పిల్లలందరూ తమ పరీక్షలు బాగా రాయగలిగారు. సంగీతం శిక్షణ పొందుతున్న 40 మంది పిల్లలు. మా హాస్టల్‌కు అవసరమైన లేబర్ ట్యాక్స్ సర్టిఫికేట్ (లేబర్ సెస్ సర్టిఫికేట్) పొందడానికి దేవుడు మాకు సహాయం చేశాడు.

10 వ తరగతి పిల్లలకు అధిక మార్కులు సాధించేందుకు నిర్వహించే ప్రత్యేక తరగతులకు క్రమంగా హాజరగునట్లు. కఠినమైన శీతాకాలంలో పిల్లలకు రక్షణ కొరకు. హాస్టళ్ల నుంచి బయటకు వచ్చిన కళాశాల విద్యార్థులు పవిత్ర జీవితం గడపాలని ప్రార్థిద్దాం.




### పుట్టిన రోజు

జాన్ దినేష్. జి.ఎం.

# మహారాష్ట్ర

## చోప్డా

### వసావ భంగ్‌సింగ్ & మహాలే యెమన్‌బెన్

10 మంది వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. సాంగ్లీ చిల్డ్రన్స్ హోంకి ప్రభువు మంచి నిబద్ధత గల వార్డెన్‌ని అందించాడు. నిర్వహించిన యువజన శిబిరానికి అనేక మంది యువకులు హాజరై క్రీస్తుకు సాక్షులుగా ఉండటానికి సిద్ధపడ్డారు. విద్యార్థులు తమ పరీక్షలు బాగా రాయగలిగేలా ప్రభువు సహాయం చేశారు. వడోలా గ్రామంలో క్రైస్తవ విశ్వాసానికి వ్యతిరేకంగా ఉన్న వ్యతిరేకత చివరకు నిలిచిపోయింది మరియు ఇక్కడ కొత్తగా రాత్రి సమావేశాన్ని ప్రారంభించేందుకు ప్రభువు మాకు సహాయం చేశాడు.

గ్రామ ప్రజల నుండి నిరంతర వ్యతిరేకత కారణంగా తరచుగా ఆగిపోయే మహదేవ్ గ్రామంలో ఆరాధన ఈ అడ్డంకులన్నింటినీ అధిగమించి క్రమంగా నిర్వహించునట్లు. మన విశ్వాసుల భూమిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నించే వారి పశ్చాత్తాపం కోసం. చదువులో వెనుకబడిన ప్రకాష్, సందీప్, ఆకాష్, అరుణ్ లకు చదువులో మెరుగవునట్లు

## మషావద్

### భరణిధరన్ & సెల్వరాణి వి; ఎబినేజర్ శామ్యూల్ & జోష్నా

మంచి సాగు కోసం పూజలు నిర్వహించాలని ఇరుగుపొరుగు భూ యజమానులు చేసిన ఒత్తిళ్లకు లొంగని శాంతి విశ్వాసంతో మనస్ఫూర్తిగా ప్రార్థించి, సమృద్ధిగా పంటను పొందింది. పిరింకల్, రాంపూర్, లింపాడి మరియు కన్సాయి గ్రామాల్లో సువార్త ప్రకటన నిర్వహించారు. మూడు చోట్ల మహిళా సభలు విజయవంతంగా జరిగాయి. దేవుడి దయతో 9 గ్రామాల్లో ఫాలోఅప్ పరిచర్య జరిగింది.

మూడుసార్లు శస్త్రచికిత్స చేసినా ఫలితం లేని బహా బాయికి చూపు తిరిగి రావడానికి. కొడుంపంకని గ్రామంలోని విశ్వాసులు హింసల మధ్య తమ విశ్వాసంలో స్థిరంగా ఉండేందుకు. 12 సంవత్సరాల వైవాహిక జీవితం తర్వాత కూడా సంతానం లేని గీత కుటుంబానికి ప్రభువు బిడ్డను అనుగ్రహించునట్లు. పుట్టుకతోనే పక్షవాతం కారణంగా నడవలేని స్థితిలో ఉన్న జగదీష్ కొడుకు కోసం.




**పుట్టిన రోజు**

శ్రీమతి బితికా బిభాబా పాణి

## మోల్గి

### రూబెన్ టుడు & రుక్మణి హెంబ్రోమ్

యేసును తమ వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించిన ఒక వ్యక్తి. రెండు గ్రామాలలో 820 మంది ప్రజలు సువార్త విన్నారు. ఆర్తి గ్రామానికి చెందిన బికా టాటాదురాత్మబారి నుంచి బయటపడింది. పడిపోవడంతో తలకు గాయమై ప్రార్థనతో కోల ుకున్న గినియాపరి గ్రామానికి చెందిన కర్డియా టాటా. స్ట్రోక్ నుండి బుట్టా టాటాను నయం చేసినందుకు.

మెడిసిన్ చదువుతున్న స్థానిక సువార్తికుడు కలుసింగ్ టాటా కుమార్తె లతా భాయ్ తన చదువును విజయవంతంగా పూర్తి చేసి మంచి ఉద్యోగం సంపాదించాలని. గర్భవతిగా ఉన్న మన మిషనరీ భార్యకు సురక్షితమైన ప్రసవం జరగాలని ప్రార్థిద్దాం.

## నెర్

### మూర్తి టి & భారతి

చౌఫున్ గ్రామాలలో కొత్తగా ప్రారంభించిన ఆరాధన బృందాలు. మహోసాది మరియు వసమర్ గ్రామాలకు చెందిన రెండు విశ్వాసుల కుటుంబాలు యేసు ప్రేమను మళ్లీ రుచి చూచునట్లు. నాంపూర్, కుసుంబ మరియు చత్తర గ్రామాలలో ఔట్ రీచ్ పరిచర్య ఫలవంతంగా జరిగింది. 5 గ్రామాలలో ఫిల్మ్ పరిచర్య జరిగింది.

బుర్సత్ మరియు లాంగ్‌చెడి గ్రామాలలోని గ్రామస్తులు యేసును అంగీకరించునట్లు. పని కోసం వలస వెళ్లిన విశ్వాసులు తమ విశ్వాసంలో దృఢంగా ఉండేందుకు. సువార్తను అంగీకరించిన పిల్లల ద్వారా తల్లిదండ్రులు యేసును తెలుసుకొని అంగీకరించునట్లు.

## బోరాడి

### ఓంప్రకాష్ & సప్న

ముగ్గురు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. భజన సమావేశాల ద్వారా 340 మంది సువార్త విన్నారు. విశ్వాసుల కోసం నిర్వహించిన శిబిరానికి హాజరైన 150 మంది ఆత్మీయంగా మేలు పొందారు. అనేకమంది ప్రజలను ఫాలోఅప్ పరిచర్య ద్వారా కలుసుకున్నాము.

మద్యపానం మరియు మాదకద్రవ్య వ్యసనాలకు బానిసలైన జీవన్ భాయ్ మరియు డెంటియా భాయ్ విముక్తి కొరకు. బోరాడి గ్రామానికి చెందిన సుమీ మరియు జునాపాని గ్రామానికి చెందిన జెపా భాయ్ మానసిక స్థితి మెరుగుపడునట్లు. బోర్ఫవేసి గ్రామానికి చెందిన కల్పన, కోడిడ గ్రామానికి చెందిన రోషిణిలకు క్యాన్సర్ నుంచి స్వస్థత కొరకు. కిడ్నీ స్టోన్ సమస్యతో బాధపడుతున్న సోఖాలీ భాయ్ మరియు దిలీప్ భాయ్ కోలుకునేటట్లు.




**పుట్టిన రోజు**

జంఖోలున్ తౌతంగ్, శ్రీమతి స్టెఫ్ఫీ బిజులాల్,
భరుడే ప్రతాప్ మంగ్యా

## చాలీస్‌గావ్

### యేసు ప్రకాష్ & సునంద బెల్లి

మూడు గ్రామాలలో 320 మంది ప్రజలు సువార్తను విన్నారు. 5 గురు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. ఫాలోఅప్ తరువాత, బైబిల్ తరగతులు మరియు చిన్న ప్రార్థన సమూహాలు జరిగాయి. పటోండా గ్రామానికి చెందిన అదార్ సింబే, సామ్ పవార్ మరియు జ్యోతి భాయ్ ప్రార్థన ద్వారా స్ట్రోక్ నుండి కోలుకున్నారు. అలెర్జీ నుండి కోలుకున్న జ్యోతి సింధు మరియు సాయి దేవన్‌లు. యార్లకాండే దురాత్మబారి నుండి విముక్తి పొందింది. మానసికంగా కృంగిపోయిన మంగళ్ భాయ్ మరియు మహిమలకు స్వస్థత కొరకు. వుక్కా బాయి ఆస్తమా నుండి కోలుకునేటట్లు

## పింపల్నేర్

### బాలాజీ నేతలం & జగదీశ్వరి

మల్పడా చర్చి మాకు మళ్లీ అందుబాటులోకి వచ్చినందుకు. నాలుగు గ్రామాలలో 2500 మందికి సువార్త ప్రకటించాము. గతంలో విజయపూర్ గ్రామంలో నెలకోసారి నిర్వహించే ప్రార్థన పునఃప్రారంభం కోసం. రోడ్ గ్రామంలో ఆరాధనకు వచ్చే కొత్తగా వచ్చిన నాలుగు కుటుంబాల కొరకు. దురాత్మబారి నుండి తైబెన్ విడుదల కొరకు.

బోర్గెడ మరియు కలాంబిర్ గ్రామాల్లో వారపు ప్రార్థనలు ప్రారంభం కొరకు. విజయపూర్ ఆరాధన బృందంలో యువజన సమ్మేళనం కొరకు. లుకేమియాతో బాధపడుతునన లకన్ కోల ుకోవాలని. 12 ఏళ్ల సుమిత్ జువెనైల్ డయాబెటిస్ నుండి కోలుకోవాలని. నాలుగేళ్లుగా మాట్లాడలేని గౌతమ్ కొరకు. విజయపూర్ గ్రామంలోని పకారం అఖర్ కుటుంబం, పుట్ట, జయవంతి బెన్, మరియు కేసర్ బెన్ కుటుంబాన్ని ప్రభువు రక్షించునట్లు. మాల్జిపడ, కులేపాడ, అష్టనే, పక్కురాన్ మరియు వాకీ గ్రామంలో సువార్త ప్రకటన కొరకు.

## ఎటపల్లి

### బాబూజీ ముర్ము & వైలెట్ హన్నా

6 గురు వ్యక్తులు క్రీస్తుయేసును రక్షకునిగా అంగీకరించారు. మూడు చోట్ల నిర్వహించిన సీకర్స్ క్యాంపు ఆశీర్వాదకరంగా జరిగింది. పుష్కే గ్రామానికి చెందిన తాల్సులకమిని విషసర్పం నుంచి రక్షించబడింది. కడుపులో కణితి నుండి అశ్విని స్వస్థత పొందింది.

సంతోష్ మద్య వ్యసనం నుండి విముక్తి పొందాలి. మద్యానికి బానిసలై చర్చికి రాని దీపక్ అలమి, యేసుదాస్ గౌడ్, సూరజ్ మట్టామి , ప్రేమ్ ఖట్టా , రవి ఖట్టా మరియు రోహిత్ మట్టామి పశ్చాత్తాపపడి యేసు వద్దకు తిరిగి వచ్చునట్లు. రెండు చేతులు వాపుతో బాధపడుతున్న తుల సాకోట తండ్రికి స్వస్థత చేకూరాలని ప్రార్థిద్దాం.




ఉపవాస
ప్రార్థన దినం

# కర్ణాటక

## ముందరగి

### శామ్యూల్ బెబర్తా

140 మందికి సువార్త ప్రకటించబడింది. 20 ఏళ్ల అప్పుల బాధ నుండి హరదల్లి ఆరాధన బృందానికి చెందిన దుర్గేష్ విడిపించబడ్డాడు. ఆరాధనకు చర్చికి హాజరైన కొత్త పరిచర్య పరిచయాలను బట్టి స్తుతించండి.

కోరహళ్లి మరియు పెనహళ్లి గ్రామస్తుల రక్షణ కొరకు. తెలుగు మాట్లాడే కుంచిగిరి ప్రజలు యేసును అంగీకరించాలి. మార్కమ్మ, మేరి యమ్మ, రామలక్ష్మిమ్మ, సుంగళతమ్మ, జయమ్మ, మయిల్ అమ్మ, దేవి అమ్మ, ప్రేమలతమ్మ అప్పుల బాధతో చర్చికి రాలేకపోతున్నారు. ఎనిమిదేళ్లుగా కిడ్నీలో రాళ్లతో బాధపడుతున్న దుర్గేష్ కొరకు. రతన నవీన్‌కి వైద్య రంగంలో ఉద్యోగం కొరకు. చర్చిలోని యువత చదువుకోవడానికి స్కాల ర్‌షిప్‌లు కొరకు మరియు మంచి ఉద్యోగాలు పొందడానికి.

## షిగ్గావ్

### నరేంద్ర కుమార్

ప్రశురామ్ తన ప్రార్థనలకు ప్రతిస్పందనగా తన స్వంత ఇంటిని నిర్మించుకునేలా ప్రభువు సహాయం చేశారు. జీప్ బృంద పరిచర్య ద్వారా దాదాపు 380 మంది వ్యక్తులు సువార్తను విన్నారు. 3 రోజుల పాటు ఉపవాస ప్రార్థనలు నిర్వహించగా చాలా మంది విశ్వాసులు పాల్గొని హృదయపూర్వకంగా ప్రార్థించారు. చాలా నెలలుగా ఇంటి నుంచి వెళ్లిన శివప్ప ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబసభ్యుల ప్రార్థనల మేరకు క్షేమంగా ఇంటికి చేరుకున్నాడు. రోడ్డు ప్రమాదం నుండి నసబెల్లా అద్భుతంగా తప్పించబడింది.

ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే ఆశతో ఉన్న రాకేష్ కోసం మరియు అతని ప్రయత్నాలు ఫలించునట్లు. సంతోష్ ఎదుర్కొంటున్న కోర్టు కేసులో అనుకూల తీర్పు రావడానికి. ప్రస్తుతం నివాస స్థలం దొరక్క కష్టపడుతున్న కవిత కొరకు. నిగమ్మ ఆరోగ్యం బాగుపడునట్లు మరియు తన కొడుకులిద్దరూ మంచి ఉద్యోగం సంపాదించి జీవితంలో స్థిరపడునట్లు




# ఆంధ్రప్రదేశ్

## రొడ్డం

### దేబదత్తా లిమా & సోనియా రాణి

చిన్న ప్రార్థనా కూటాలకు నాయకత్వం వహించే వారికి శిక్షణ నిర్వహించారు. రెండు గ్రామాల్లో ఫిల్మ్ పరిచర్య జరిగింది. విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలు కార్యక్రమంలో 8 మంది వ్యక్తులు తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. కృష్ణాపురం గ్రామంలో తొలిసారిగా నిర్వహించిన సీకర్స్ క్యాంపులో పలువురు పాల్గొని సువార్త విన్నారు. దేవరమ్మ కాలికి గుచ్చుకున్న ఇనుప కడ్డీని శస్త్రచికిత్స చేసి విజయవంతంగా తొలగించారు.

చాలా కాలంగా ఆసుపత్రిలో ఉన్న రాజమ్మ పూర్తిగా కోలుకుని ఇంటికి తిరిగి రావాలని. భర్తను పోగొట్టుకుని దుఃఖిస్తున్న బ్యాక్యామ్ ఓదార్పు కోసం. సూర్య, సుప్రియ నాయుడు, గంగమ్మ, హగమణి, నరోమియమా, రత్నం తిరిగి ఆరాధనకు చర్చికి వచ్చునట్లు.

## కుప్పం

### వెంకటేశన్ సి శశికళ

ముగ్గురు వ్యక్తులు యేసుక్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. 1110 మంది మొదటిసారిగా సువార్తను విన్నారు. రెండు కొత్త గ్రామాలకు సువార్త ప్రకటించడానికి దేవుడు పరిస్థితులను అనుకూలపరిచాడు. కె.డి. స్కూల్లో మరియు చంద్రాపురం చర్చిలో క్రిస్మస్ ప్రోగ్రాం జరిగింది. ఎఫ్‌సి సమావేశానికి హాజరయ్యేందుకు దేవుడు పద్దెనిమిది మంది పెద్దలకు సహాయం చేశాడు. క్రిస్మస్ మరియు న్యూ ఇయర్ 2025 ఆరాధన కూడికలు నిర్వహించడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

వ్యతిరేకతల నుండి ప్రభువు మన విశ్వాసులను రక్షించుట్లు. ఆరాధన, కూడికలు, బైబిల్ స్టడీస్ నిర్వహించకుండా అడ్డుకుంటున్న వారి కొరకు. సాదిపురం మండలం సి బండపల్లి గ్రామంలో ఒక రాజకీయ నాయకుడు ఒక నిర్దిష్ట కుల ఆధారిత పార్టీకి డైరెక్టర్‌గా నియమితుడయ్యాడు మరియు అతను తన కులస్థులను చర్చి ఆరాధనలో పాల్గొనకుండా నిషేధిస్తున్నాడు. దేవుడు ఈ రాజకీయ నాయకుడి హృదయంలో పనిచేయడానికి, అతను పశ్చాత్తాపపడునట్లు.




## పుట్టిన రోజు

శ్రీమతి శ్రీలత స్టీఫెన్ జయశీలన్, ప్రతాప్ రహంగ్

# అనువాదం

## వర్లి అనువాదం

### అబ్రహం జి & హేమలత

ప్రభువు దయతో, వర్లీ నిహారీ భాషలో రోమా పత్రిక నుండి గలతీ పత్రిక వరకు ఎడిటింగ్ పనిని పూర్తి చేయగలిగినట్లు. 102 వర్లీ పాటలను సవరించడానికి మరియు సవరించిన రికార్డును సిద్ధం చేయగలిగాము. సమూయేలు యొక్క రెండు గ్రంథలు పూర్తి ఎడిటింగ్ జరిగింది.

డోగ్రీ నిహారీ భాషలో కీర్తనలు మరియు సామెతలతో కూడిన కొత్త నిబంధనను ముద్రించి ప్రచురించాలి. వర్లీ భాషలోని మిగిలిన 428 పాటలను సవరించి, పాటల పుస్తకం యొక్క సవరించిన సంస్కరణను సిద్ధం చేసి పునముద్రించాలి. భాషా సహాయకుల అవసరాలు తీరాలని, వారికి ప్రభువు మంచి ఆరోగ్యం అనుగ్రహించునట్లు.

## ప్రభువు ప్రేమ కఠినమైన హృదయాన్ని కూడా కరిగిస్తుంది

నోడి గ్రామం జార్ఖండ్‌లోని అమలగాచి పర్వత శ్రేణుల దిగువన ఉంది. ఆ ప్రాంతంలో పరిచర్యను తీవ్రంగా వ్యతిరేకించి, మంత్రగాళ్ల ద్వారా గ్రామస్తులను నియంత్రించిన కుర్కీ దంపతులు మిషనరీలను తమ ఇంటికి ఆహ్వానించారు. వారి ఇల్లు కొండపైన మరియు గ్రామానికి దూరంగా ఉన్నందున విశ్వాసులు వారిని అక్కడికి వెళ్లకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయితే, మిషనరీలు ఇతరులతో కలిసి వారి ఇంటికి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. వారు వచ్చేసరికి పూజ సామాగ్రి ఇతర వస్తువులు అన్నీ ఇంటి బయట కుప్పలుగా పడి ఉన్నాయి. వారిని ఆశ్చర్యపరిచే విధంగా, మంత్రగాడు మిషనరీలను ప్రార్థన చేయమని మరియు ఆ వస్తువులను కాల్చమని కోరాడు, అతను క్రీస్తును అంగీకరించినట్లు చెప్పాడు. మిషనరీలు సంతోషంతో అంగీకరించి ప్రార్థనలు చేసి, అతని అభ్యర్థనను నెరవేర్చారు. నేడు కుర్కీ కుటుంబం విశ్వాసులుగా మారి ప్రభువును కీర్తిస్తున్నారు. హల్లెలూయా!

# Great men of God


***Have you bought these books?***



# NOW FOR SALE!

**Friends missionary prayer band publication**

To know and to analyse the challenges faced by the Churches today, buy this new publication and be blessed.




**VOLUME 1**

It is the compilation of biographies of 50 Foreign missionaries who went around the world spreading the Gospel.

**VOLUME 2**


It is the compilation of the biographies of 79 of our senior missionaries who had successfully completed their race in the ministry of FMPB and their race on this earth.

To know **the milestones of FMPB** our edition called Harvest is plentiful is available with us.



# PLENTIFUL HARVEST

## 50 years of FMPB history in nutshell




- A good hand book, highlighting the mile stones events of God's faithfulness in the History of Missions in India through FMPB in the 21st century.
- It's about the origin of FMPB, its founding leaders and members, Church growth in India and so on.
- It's a rare compilation consisting of 160 pages, to be proudly owned by all the mission minded Christians as a treasure.
- Glorify God and be blessed by reading this book about the mighty deeds of God in the History of Missions in India.
- Donation Rs. 30/- only [Only limited copies are available].

# A Prayer for the New Year

***Lord, please bless the coming year. Help me to use my time wisely and strengthen my resolve to consistently do all of the following:***

## Never stop praying (1 Thessalonians 5:17)

Lord, teach me to pray without ceasing. Remind me to make prayer my first response rather than a last resort. Conform me to the image of Christ, that I might with Him pray, "Not my will, but Thine be done."

## Encourage one another (1 Thessalonians 5:11)

Lord, open my eyes to the needs of those around me. Help me to love my neighbors as I love myself and to put their interests ahead of my own. May every word I speak edify and uplift and point others to You.

## Work without complaining (Philippians 2:14)

Place a guard on my mouth. God, that I might not grumble about the tasks I've been given to do. Help me to serve others with gladness and do my work heartily and cheerfully, as a sacrifice of praise unto You.

## Yearn for Christ's return (Mark 13:32-33)

Lord, keep me mindful of the fact that my hope is not rooted in social movements or political reform, but in Christ alone. Speed the day of His return and let me be found faithfully doing His work when He appears.

## Evangelize the lost (Mark 16:15)

Give me a heart for those who don't know You, God. May I boldly and urgently proclaim the gospel of grace and forgiveness of sins that is freely available to all who confess Jesus is Lord and believe You raised Him from the dead.

## Acknowledge Him (Proverbs 3:5-6)

Don't let me outlive my love & devotion to You, Lord. Let my life serve as an example of what it means to trust You fully. May all I do and say and hope and think bring glory and honor to Your precious, holy name.

## Redeem the time (Ephesians 5:15-16)

"Lord, teach us to number our days, that we might apply our hearts to wisdom." Don't let me squander my time on earth. Show me how to invest it wisely in activities and pursuits that will bear fruit for all of eternity.

***Published by:*** S. John Berlin on behalf of Friends Missionary Prayer Band from 29, High School Road, Ambattur, Chennai 600 053. Tel. 044-2657 0404 E-mail: info@fmpb.org ***Printed by:*** Rasi Graphics (P) Ltd. No. 40, Peters Road, Royapettah, Chennai - 600014. ***Editor: S. John Berlin***